

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

గురువారం 29-01-2026 పేజీలు : 23




# నాల్గో టీ20లో కివీస్ విజయం

2వ పేజీలో

- భారత్ ఘోర పరాజయం విజయం...
- ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచిన కివీస్
- చేతులెత్తేసిన భారత బ్యాట్స్మెన్
- అర్ధ సంచరితో ఆకట్టుకున్న భారత్ బ్యాట్స్మెన్ శివం దూబె
- బౌలింగ్ మార్పులతో న్యూజిలాండ్ వ్యూహ విజయం
- భారత్ 165 అల్ ఔట్

# కయాకింగ్ పోటీలను ప్రారంభించిన గంటా

(వార్త 3వ పేజీలో)

# స్థాయి సంఘంలో 160 అంశాలకు ఆమోదం





విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో 160 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు బుధవారం మేయర్ అధ్యక్షతన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులు

(తరువాయి 2వ పేజీలో)

# దేవుడా...

## మా కొండలను కాపాడే దిక్కే లేదా?

- అభివృద్ధి పేరుతో ప్రకృతి నాశనం
- అచ్చుతాపురంలో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా



2 లో




# దేవుడా... మా కొండలను కాపాడే దిక్కే లేదా?

**అచ్చుతాపురం, జనవరి 27, మేజర్‌న్యూస్:** ఒకవైపు అభివృద్ధి అంటూనే, మరోవైపు కొండలను పిండిచేస్తూ ప్రకృతిని నాశనం చేస్తున్న గ్రావెల్ మాఫియా అచ్చుతాపురం మండలంలో విజృంభిస్తోంది. కొండకర్ల – అందలాపల్లి – చీమలాపల్లి కొండలను  రాత్రి వేళల్లో యంత్రాలతో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### రాత్రివేళల్లో అక్రమ తవ్వకాలు

యలమంచిలి నియోజకవర్గ పరిధిలోని సెజ్ ప్రాంతాల్లో నూతన కంపెనీలు, రోడ్డు విస్తరణ పనుల పేరుతో గ్రావెల్ డిమాండ్ పెరగడంతో మాఫియా రెచ్చిపోతోంది. రెండు పొక్లెయినర్లు, పదికి పైగా భారీ వాహనాలతో కొండలను తవ్వి గ్రావెల్ తరలిస్తున్నా మైనింగ్, రెవెన్యూ శాఖలు చూస్తూ ఊరుకుంటున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### చిన్నవారికి కేసులు – పెద్దవారికి మినహాయింపు?

ఒక ట్రాక్టర్ గ్రావెల్ తీసుకెళ్తే కేసులు పెట్టే అధికారులు, కూటమి పెద్దల ఆధ్వర్యంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను మాత్రం అడ్డుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రజలు అడ్డుకుంటే, వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### ఎకో టూరిజం ప్రాంతంలో ప్రకృతి వినాశనం

కొండకర్ల ఆవను ప్రభుత్వం ఎకో టూరిజం ప్రాంతంగా ప్రకటించింది. సుమారు 2,000 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాంతం విదేశీ పక్షులు, నెమళు సహా అరుదైన జీవజాతులకు నిలయంగా ఉంది. పక్షులు రాత్రివేళ కొండల పొదల్లో విశ్రాంతి తీసుకుంటాయి. అలాంటి అండలాపల్లి కొండను తవ్వడం వల్ల పక్షులు వలస వెళ్లిపోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

### గ్రామసభ అనుమతి లేకుండానే లీజులు?

అందలాపల్లి – చీములపల్లి కొండపై గ్రావెల్ తవ్వకాలకు గ్రామసభ ఆమోదం లేకుండానే అనుమతులు ఇచ్చినట్టు సమాచారం. “బజాజ్ సాయిల్ మాత్రమే తవ్వుకునే బీజు” పేరుతో యంత్రాలతో భారీ స్థాయిలో తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. కొండ పక్కనే ఉన్న త్రాగునీటి ట్యాంక్ ప్రాంతం బుగ్గిమయమైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోర్టునుఆశ్రయించనున్నగ్రామస్తులుప్రకృతి నాశనం, నీటి వనరుల ప్రమాదం, పర్యాటక ప్రాంతం ధ్వంసం నేపథ్యంలో కోర్టును ఆశ్రయించేందుకు గ్రామస్తులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే అనేక వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో మిగిలిన కొండను కూడా చీల్చి వేయడంపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎలమంచిలి నియోజకవర్గంలో చెట్టు గాలికి ఉగాలి అంటే డీ.ఎల్ పేరు చెప్పాలి  అనాధికారంగా అందలాపల్లి కొండకర్ల చీమలాపల్లి సంబంధించిన కొండను సుమారుగా రెండు నెలల నుంచి రాత్రులు పగలు తేడా లేకుండా సుమారుగా 20 తిప్పర్లతో నాలుగు మిషనులతో గ్రావెల్ తోలకాలు రెండు నెలల నుండి జరుగుతున్నాయి ఇప్పుడు వరకు ప్రజా సొమ్మును సుమారుగా 20 కోట్లు పైనే గ్రావెల్ అమ్మకాలు చేసి ఉంటారని గ్రామాల్లో బడనాయకులకు ముడుపులు కట్టి ప్రకృతిని నాశనం చేస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఎలమంచిలి లో ఏ పని చేయాలన్నా అధికారులు సంతకాలు పెట్టాలన్న కంపెనీలు ఎవరికైనా జాయిన్ అవ్వాలి అన్న అన్ని దాసరి లక్ష్మీనారాయణ అనే వ్యక్తి  కనుసన్నల్లో జరగాల్సిందేనని పలువురు అంటున్నారు. దీనిపై కూటమి నాయకులు అధిష్టానం కూడా ఫిర్యాదు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అనకాపల్లి జాతర పేరుతో కొండకర్ల ఆవ దగ్గర ఏర్పాటు చేస్తున్నా సంబరాలు కు భారీ స్కెచ్ ప్రభుత్వ సొమ్మును తినడానికే  డీ.ఎల్ అధికారులతో కుమ్మక్కయ్యారని సంప్రదాయాల పేరుతో భారీ స్థాయిలో ఖర్చు చూపించి ప్రభుత్వ డబ్బును కాజేయాలని ఆలోచనలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అచ్యుతపురంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## స్థాయి సంఘంలో 160 అంశాలకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి





సేనాపతి వసంత, మొల్లి హేమలత, మొల్లి ముత్యాలు, గంకల కవిత, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు, దాడి వెంకటేశ్వరరావు, గేదెల లావణ్య, మాదంశెట్టి చిన్న తల్లి, కొణతాల  నీలిమ, సాడి పద్మా రెడ్డి లతో కలసి స్థాయి సంఘశీ సమావేశం నిర్వహించారు. ముందుగా నగర్ మేయర్ అధ్యక్షతన ఇటీవల అకాల మరణం చెందిన జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు జి.గోవిందరావు కు, భీమిలి జోన్ రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి భర్త గాడు అప్పలనాయుడు కు స్థాయి సంఘం స మౌనం పాటించి సంతాపం అర్పించింది. తదుపరి అకాల మరణం చెందిన జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావు సేవలను కొనియాడుతూ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎటువంటి ఒత్తిడులకు గురి కాకూడదని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఒక మంచి అధికారిని కోల్పోయామని స్థాయి సంఘం చైర్ పర్సన్ తో పాటు  సభ్యులు, జీవీఎంసీ అధికారులు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో ప్రధాన అజెండా లో 159 అంశాలు, 13 టేబుల్ అజెండా అంశాలతో పాటు మొత్తం 172 అంశాలు పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు క్షుణ్ణంగా చర్చించి వివిధ కారణాలు వలన 12 అంశాలు వాయిదా వేశారని, మిగిలిన మొత్తం 160 అంశాలకు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.  ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, జోనల్ కమిషనర్లు ఎం. మల్లయ్య నాయుడు, కె. శివప్రసాద్ , టి.నాగేంద్ర కుమార్ , పర్యవేక్షక ఇంజనీర్లు రాయల్ బాబు, సంపత్ కుమార్, శాంతిరాజు, శ్రీనివాస్ ఇతర ఇంజనీరింగ్ అధికారులు, డీసీపీ రామ్మోహన్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం వి డి ప్రసాద్, సిటీ వెటర్నరీ ఆఫీసర్, బయాలజిస్ట్, ఎ.ఎమ్.ఒ.హెచ్ లు, యు సి డి డిపిఓ లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాల్గో టీ20 లో కివీస్ విజయం..

### అభిమానులను నిరాశపరిచిన భారత ప్రదర్శన

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

వైజాగ్ వేదికగా జరుగుతున్న నాలుగో టీ20లో మ్యాచ్ లో టీమిండియా పై న్యూజిలాండ్ విజయం సాధించింది. టాస్ ఓడిపోయి బ్యాటింగ్ కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన భారత్ 18.4 ఓవర్లలో 165 పరుగులు చేసి ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో భారత్ పై ఘనవిజయం సాధించింది.  టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకోవడంతో న్యూజిలాండ్ బ్యాటింగ్ కి దిగింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన న్యూజిలాండ్ కు అదిరిపోయే ఆరంభం దక్కింది. అర్ష్‌దీప్ సింగ్ వేసిన తొలి ఓవర్ మూడో బంతికి టీమ్ సీఫెర్ట్ ఇచ్చిన కష్టతరమైన షార్ట్ థర్డ్‌లో బుమ్రా నేలపాలు చేశాడు.ఈ అవకాశంతో టీమ్ సీఫెర్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు.  5 బంతుల్లోనే అతను హాఫ్ సెంచరీ సాధించడంతో పవర్ ప్లేలో న్యూజిలాండ్ వికెట్ నష్టపోకుండా 71 పరుగులు చేసింది. హాఫ్ సెంచరీకి చేరువైన కాన్వేను కుల్దీప్ యాదవ్ ఔట్ చేసి తొలి వికెట్ కు నమోదైన 100 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు.  రచిన్ రవీంద్ర(2)ను బుమ్రా, టీమ్ సీఫెర్ట్(62)ను అర్ష్‌దీప్ సింగ్, గ్లేన్ ఫిలిప్స్(24)ను కుల్దీప్ యాదవ్, మార్క్ చాప్?మన్(9)ను రవి బిష్ణోయ్, మిచెల్ సాంట్నర్ హార్దిక్ రనౌట్ చేయడంతో న్యూజిలాండ్ పరుగుల వేగం తగ్గింది. జాక్ ఫోక్స్(13), మ్యాట్ హెన్రీ(6 నాటౌట్) సాయంతో డారిల్ మిచెల్(39 నాటౌట్) జట్టుకు 215 పరుగుల భారీ స్కోర్ అందించాడు.




భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు తీయగా, రవి బిష్ణోయ్, జస్?ప్రీత్ బుమ్రా చెరో వికెట్ తీసారు. హర్షిత్ రాణా ఒక్క వికెట్ తీయకపోగా 54 పరుగులు సమర్పించుకున్నాడు. తర్వాత బ్యాటింగ్ కి దిగిన టీమిండియా ఆదిలోనే ఓపెనర్లను కోల్పోయింది. న్యూజిలాండ్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ చేస్తూ భారత్ పరుగుల వేగానికి అడ్డుకట్ట వేశారు.ఈ క్రమంలో ఆది నుంచి వరుసగా వికెట్లు కోల్పోతూ కష్టాల్లో పడిన టీమిండియాకు శివం దూబే కాస్త ఊరటనిచ్చాడు.ఈ క్రమలో కేవలం15 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సులతో హాఫ్ సెంచరీ చేశాడు.13వ ఓవర్లో శివం దూబే తన అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. జాకబ్ డఫీ ఓవర్ ఐదవ బంతికి సిక్స్ కొట్టి అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. 15 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్న అతను, వేగంగా అర్ధశతకం పూర్తి చేసుకున్న భారత బ్యాట్స్?మెన్ జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు.63 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే.. ఎదుర్కొన్న తొలి బంతినే భారీ సిక్సర్‌తో స్టేడియం బయటకు పంపించాడు.అతని ధాటికి బంతి 101 మీటర్ల దూరంలో పడింది. ఈ సిక్స్?కు న్యూజిలాండ్ బౌలర్ కమ్ కెప్టెన్ అయిన మిచెల్ సాంట్నెర్ నోరెళ్ల బెట్టాడు. ప్రస్తుతం ఈ షాట్?కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్?గా మారింది. క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చి ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్ తరలించిన దూబేపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ మ్యాచ్లో దూబే తప్ప మరవరు రాణించకపోవడంతో స్కోర్ బోర్డ్ చతికల పడింది. విజయాన్ని న్యూజిలాండ్ కు అప్పగించడం జరిగింది.



# భారత్-న్యూజిలాండ్ టీ 20 మ్యాచ్ వీక్షించిన ఏసీఏ అధ్యక్షుడు,సెక్రటరీ

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

విశాఖ మధురవాడ వేదికగా ఏసీఏ--వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ టి-ట్వంటీసిరీస్ లో భాగంగా భారత్-న్యూజిలాండ్ మధ్య బుధవారం జరిగిన నాల్గో వ టీ-ట్వంటీ మ్యాచ్ ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ లతో కలిసి ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ వీక్షించారు.వీరందరికీ ఏసీఏ అపెక్స్ సభ్యులు సాదర స్వాగతం పలికారు.మ్యాచ్ ప్రారంభానికి ముందు ఏసీఏ అపెక్స్ సభ్యులతో కలిసి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు స్టేడియం లోపల, వెలుపల ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రేక్షకులకు అవసరమైన తాగునీరు, శౌచాలయాలు, వైద్య సౌకర్యాలతోపాటు అగ్నిమాపక భద్రత వంటి కనీస వసతులు సరిగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఏర్పాట్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రక్షుకులు కు క్రికెట్ వీక్షఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# బ్లాక్ టికెట్ల దందాపై టాస్క్ ఫోర్స్ పంజా...!

- టాస్క్ ఫోర్స్ నిఘా...
- అంతర్జాతీయ మ్యాచ్‌ను దోచుకునే ప్రయత్నానికి చెక్
- మధురవాడ స్టేడియం చుట్టూ బ్లాక్ టికెట్ల హడావుడి
- టాస్క్ ఫోర్స్ అకస్మాత్తు దాడుల్లో బ్లాక్ టికెట్లతో పట్టుబడ్డ వ్యక్తులు
- అధిక ధరలకు టికెట్ల విక్రయానికి యత్నం
- స్వాధీనం చేసిన టికెట్లతో పీఎంపాలెం పోలీసులకు అప్పగింత
- మ్యాచ్ ముగిసే వరకు కఠిన పోలీస్ నిఘా

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ మధురవాడ లోని ప్రతిష్ఠాత్మక ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న భారత్-న్యూజిలాండ్ నాల్గో టీ--20 మ్యాచ్ సందర్భంగా బ్లాక్ టికెట్ల దందా కొనసాగింది. దేశ ప్రతిష్ఠను చాటే అంతర్జాతీయ మ్యాచ్?ను అవకాశంగా మలుచుకున్న బ్లాక్ టికెట్ల మాఫియా, క్రికెట్ అభిమానులపై దోపిడీకి తెగబడింది. స్టేడియం పరిసర ప్రాంతాల్లో అధికారిక ధరల కంటే మూడు నుంచి నాలుగు రెట్లు అధికంగా టికెట్లు విక్రయిస్తున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్రమత్తమయ్యారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల మఫ్టీలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి, పక్కా వ్యూహంతో నిఘా చేపట్టారు. బ్లాక్ టికెట్లు అమ్మే వ్యక్తుల గుట్టు రట్టు చేశారు. స్టేడియం ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, పరిసర రోడ్లలో అనుమానాస్పదంగా తిరుగుతూ ప్రేక్షకులను ఆశ్రయిస్తున్న వ్యక్తులపై పోలీసులు నిఘా పెట్టారు. తక్కువ సమయంలోనే అక్రమంగా టికెట్లు విక్రయిస్తున్న పలువురు వ్యక్తులను గుర్తించి, అకస్మాత్తుగా దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన పెద్ద సంఖ్యలో మ్యాచ్ టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ టికెట్లను అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకునే ప్రయత్నం సాగుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.బ్లాక్ టికెట్ల ను విక్రయిస్తున్న వ్యక్తులు,వీరి నుండి స్వాధీనం చేసిన టికెట్లతో సహా పీఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, బ్లాక్ టికెట్ల వెనుక ఉన్న మాఫియా నెట్‌వర్క్, మధ్యవర్తులు, సరఫరా



మూలాలను గుర్తించే దిశగా లోతైన విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ప్రేక్షకుల దోపిడీకి తావు లేదు అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా శాంతిభద్రతలు భంగం చెందకుండా, నిజమైన క్రికెట్ అభిమానులు మోసపోకుండా ఇలాంటి అక్రమాలకు నగర పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని పోలీసు కమిషనర్ శంఖబ్రతబగ్చి స్పష్టం చేశారు. మ్యాచ్ ముగిసే వరకు స్టేడియం చుట్టుపక్కల ప్రాంతాల్లో మరింత కఠిన నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. అధికారిక టికెట్లకే ప్రాధాన్యం ప్రేక్షకులు తప్పనిసరిగా అధికారిక ఆన్?లైన్ ప్లాట్?ఫాంల ద్వారానే టికెట్లు కొనుగోలు చేయాలని, బ్లాక్ టికెట్ల విక్రయం లేదా కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు

# భవిష్యత్తు అంతా డిజిటల్ మీడియాదే..

## • ప్రొఫెసర్ బాబీ వర్ధన్

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

ఇప్పుడు ప్రపంచమంతా డిజిటల్ మీడియా చుట్టూ తిరుగుతోందని ప్రపంచ భవిష్యత్తు డిజిటల్ మీడియా పై ఆధారపడి ఉందని ఆంధ్ర యూనివర్సిటీ జర్నలిజ విభాగం పూర్వ విభాగాధిపతి ప్రొఫెసర్ బాబి వర్ధన్ అన్నారు విశాఖలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు సుదీర్ఘకాలం జర్నలిస్టులుగా ఉత్తరాంధ్ర జర్నలిస్టులు పనిచేశారని అందులో మానకొండ చలపతిరావు ఒకరని గుర్తు చేశారు. హెరాల్డ్ పత్రిక ఎడిటర్ గా నిజాయితీగా పనిచేసే ఆదర్శంగా నిలిచారని అన్నారు. విశాఖ స్థానికత అంటే ఈ ప్రాంతానికి మేలు చేసిన వ్యక్తులే స్థానికులు అని పేర్కొన్నారు ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత శ్రమ పడాల్సిన అవసరం ఉందని అన్నారు కేవలం విశాఖ నగర అభివృద్ధిని ఉత్తరాంధ్ర అభివృద్ధి అని చెప్పడం సరికాదని పేర్కొన్నారు .ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎంఆర్ఎన్ వర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర స్థితిగతులపై జర్నలిస్టుల అధ్యయనం మరింత అవసరమని పేర్కొన్నారు. యూజె ఎఫ్ తరఫున ఉత్తరాంధ్ర అంతటా పర్యటించి సమస్యలను ప్రగతిని విశిష్టతను బయట ప్రపంచానికి తీసుకువెళ్లే ప్రయత్నం చేశామని పూర్తి చేశారు .ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే రాము మాట్లాడుతూ అక్రిడిటేషన్ ప్రామాణికంగా జర్నలిస్టులను గుర్తించడం సరికాదని అన్నారు ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలతో అవసరమైతే పోరాటానికి కూడా జర్నలిస్ట్ సంఘాలు సిద్ధంగా ఉన్నాయని గుర్తు చేశారు అర్హులైన ప్రతి వ్యక్తికి



అక్రిడిడేషన్ అందేలా ఏపీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులవలస రామచంద్రరావు మాట్లాడుతూ జర్నలిస్టుల నీతి నిజాయితీలు వల్లే ఇప్పుడు సమాజం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని అన్నారు అయితే దురదృష్టవశాత్తు కొందరు జర్నలిస్టులపై అవినీతి ముద్ర వేసి దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు ముఖ్యంగా స్థానిక మీడియా ద్వారానే ఉత్తరాంధ్రకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే చంద్రమోహన్ కౌన్సిల్ సభ్యులు డి హరినాథ్ కలం వాసు వైజాగ్ ఎక్స్ప్రెస్ నారాయణరావు... ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పరశురాం... సీనియర్ జర్నలిస్ట్ జె వి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కయాకింగ్ పోటీలను ప్రారంభించిన గంటా





**సాగర్ నగర్, జనవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్సవ్ లో భాగంగా రుషికొండ బీచ్ లో కయాకింగ్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. మొత్తం 50 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. సింగిల్ కయాకింగ్ లో 25 మంది.. డబుల్ కయాకింగ్ లో మరో 25 మంది పోటీ పడుతున్నారు. విజేతలకు రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున ప్రైజ్ మనీ అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని అధికారులు గంటాకు పరిచయం చేశారు. దేశంలో జరుగుతున్న అతిపెద్ద బీచ్ ఫెస్టివల్ విశాఖ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పిలునిచ్చారు. 9 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవ్ లో భాగం కావడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, జిల్లా క్రీడల అధికారి జూన్ గాలియట్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ డైరీ , క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి నారాయణ , డైరెక్టర్ విద్యుల్లత...









**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ (ఏపీ ఎం టి పి టి ఓ ఏ) 2026 డైరీ , టేబుల్ క్యాలెండర్ ను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి నారాయణ బుధవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ విద్యుల్లత, డైరెక్టర్ (జి ఈ ఓ )బి శ్రీనివాసులు , అడిషనల్ డైరెక్టర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ మహాలక్ష్మి దొర , అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్ , డైరీ కమిటీ చైర్మన్ పి నాయుడు , ట్రెజరర్ కృష్ణ , జోన్ 1 అధ్యక్షులు ఐ వీ రమణమూర్తి , టి పిఓ తేజ , హెచ్ సత్యనారాయణ తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# అనకాపల్లి జిల్లా

## భౌ...బోంయ్ బెంబేలెత్తిస్తున్న వీధి కుక్కలు

**- ప్రజలపై విచ్చలవిడిగా దాడులు - ఆరు నెలల్లో 669 మందికి గాయాలు**

**- గ్రామాల్లో స్వైర విహారం చేస్తున్న గ్రామ సింహాలు - పట్టించుకోని అధికారులు**





**దేవరాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలో వీధి కుక్కల బెడద నానాటికీ తీవ్రతరం అవుతోంది. గ్రామ సింహాలు వీధుల్లో విచ్చలవిడిగా సంచరిస్తూ, కనిపించిన వారిపై దాడి చేసి కరుస్తున్నాయి. దీంతో ఇంటి నుంచి బయటకు రావాలంటే ప్రజలు తీవ్ర భయాందోళనల చెందుతున్నారు. గ్రామాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడం తో కర్ర ఉంటేగాని ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. వాహనదారుల వెంటపడుతుండడంతో వీటి నుంచి తప్పించుకునే క్రమంలో ద్విచక్ర వాహనదారులు రోడ్లపై పడి తీవ్ర గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఇటీవల ఓ యువకుడిపై పిచ్చి కుక్క దాడి చేసి, తీవ్రంగా గాయపరిచింది. దేవరాపల్లి మండలంలో 2,500కు పైబడి వీధి కుక్కలు ఉన్నాయని పశువైద్యులు చెబుతున్నారు. ఈ ఆరు నెలల వ్యవధిలో మండలంలో 669 మంది వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయ పడ్డారని ప్రభుత్వ ఆస్పత్రి రికార్డుల ద్వారా తెలుస్తోంది. ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించిన వారు కూడా మరికొంతమంది ఉన్నారు. వారం రోజుల వ్యవధిలోనే వీధి కుక్కల దాడుల్లో 25 మంది తీవ్రంగా గాయపడడం చూస్తే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. ప్రధానంగా మండల కేంద్రం దేవరాపల్లిలో వీధి కుక్కల బెడద మరీ అధికంగా ఉంది. దేవరాపల్లి పీ హెచ్ సీలో కుక్క కాటు కేసు లేని రోజు లేదని వైద్య సిబ్బంది చెబుతుండటం శోచనీయం. ఆరు నెలల క్రితం కాశీపురం పంచాయతీ శివారు చంద్రయ్యపేటలో ఏడేళ్ల చిన్నారిపై దాడి చేసి ముక్కును కొరికేసిన సంఘటన అందరికీ తెలిసిందే. ఇంత జరుగుతున్నా ఇటు అధికార్లు, అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. రోడ్డుపై తిరగలంటే భయమేస్తోంది నెల రోజుల వ్యవధిలో రెండు సార్లు వీధి కుక్కలు కరిచాయి. ఉదయం ఇంటి నుంచి పొలంలోకి వెళ్లేందుకు బయలుదేరగా వెనుక నుంచి కుక్క వచ్చి కాలుపై కరిచింది. వెంటనే దేవరాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి పరుగులు తీశాను. రోడ్డుపైకి రావాలంటే భయమేస్తోంది. వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలి. నౌడు పోతురాజు రైతు, దేవరాపల్లి వీధి కుక్కల నివారణకు చర్యలు వీధి కుక్కల నివారణ చర్యలపై ఇటీవల కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జీవో సైతం జారీ చేశారు. శునకాలకు యాంటీ రాబీస్ టీకాలు, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేసేందుకు ప్రత్యేక బృందాలు నియమించారు.ఈ బృందం త్వరలోనే దేవరాపల్లికి వస్తుంది. అనారోగ్యానికి గురైన వీధి కుక్కలకు వైద్య సేవలందిస్తాం.

## సేవకు జిల్లా పురస్కారం

**- ఐసిడిఎస్ గ్రేడ్ 1ఎక్సటెన్షన్ ఆఫీసర్.. కె .లలితకు సత్కారం**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 28, మేజర్‌న్యూస్:** మహిళా శిశు సంక్షేమ0 సామాజికసంక్షేమం - మహిళా సాధికారత లక్ష్యంగా విధులలో చేరిన నాటి నుంచి గత 31 వత్సరాలుగా స్త్రీ - శిశు సంక్షేమ శాఖలోగ్రేడ్ 1ఎక్సటెన్షన్ ఆఫీసర్ గా గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కె. లలిత కు మరోమారు జిల్లా స్థాయి గుర్తింపు లభించింది. విద్య... మహిళలు హక్కుల చట్టాలు పట్ల అవగాహన ఉంటే సమాజ అభివృద్ధికి పునాది వేస్తుందని మనసారా నమ్మకం ఉన్న ఆమె గతంలో ఏజెన్సీ లో విధులు నిర్వహించినా గిరి సీమలలో వాగులు వంకలు దాటుకుంటూ, గిరిజనాన్ని తనదైన శైలిలో ఆకర్షించి, వారిలో మమేకమైతే విధి నిర్వహణ ఎంతో ఆత్మ సంతృప్తి ఇస్తుందోనని ఆదర్శంగా నిలిచారు లలిత. నిజంగా అందరికీ ఆదర్శ ప్రాయురాలే అనటంలో సందేహం అవసరం లేదు. తనపోస్టుగ్రాడ్యుయేషన్ చదువు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగ లో ఎంపికై, విమన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలో గ్రేడ్ 1ఎక్సటెన్షన్ ఆఫీసర్‌గా. గా విధులలో చేరిననాటి నుంచి ఏ ప్రాంతం బదిలీ అయినా అక్కడ అన్ని శాఖలు వారిని కలుపుకొని సమాజం లో బాల్య వివాహాలను నియంత్రించేలా చర్యలు తీసుకుంటూ, బాలికలను అవగాహనా కల్పిస్తూ చిన్నారులను పాఠశాలలో తిరిగి చేర్పిస్తూ మార్గదర్శక . విద్యార్థుల నమోదును పెంచడం - పాఠశాలల్లో హాజరును నిలుపుకోవడం మరియు అదే సమయంలో పిల్లలలో పోషక స్థాయిలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారామె. ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలను అందేలా పర్యవేక్షిస్తూ వేనోళ్ల ప్రశంసలందుకున్నారు లలిత. గత 31 ఏళ్లుగా శాఖా పరంగానూ విధి నిర్వహణలో రాజీ పడకుండా ఉన్నతాధికారుల తలలో నాలుకగా మారి, వారు ఏ బాధ్యతలిచ్చినా తన మార్కు చూపిస్తూ ప్రత్యేకత సంతరించుకున్న లలిత కు గతంలో ఉమ్మడి రాష్ట్రం లోనూ, విభజిత ఆంధ్ర ప్రదేశ్‌లోనూ, తను పనిచేస్తున్న ప్రతి జిల్లాలోనూ అనేక ప్రశంసాపత్రాలు, అవార్డులు రివార్డులు అందుకోవటం ఆమె బాధ్యతల నిర్వహణ ఏవిధంగా ఉంటుందనేందుకు మచ్చుతునకలే. తాజాగా జరిగిన గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆమె ఉత్తమ సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం. మెరిటోరియస్ అవార్డుకుఎంపిక చేసింది. అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ వేడుకలో ఆమెకు జిల్లా కలెక్టర్ సత్కరించి అవార్డు అందజేసారు. ప్రస్తుతం నక్కపల్లి ఐ. సి. డి. స్ ప్రాజెక్ట్ పాయకరావు పేట మండలం లో గ్రేడ్ 1ఎక్సటెన్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న లలిత తనకు గణతంత్ర దినోత్సవాన ఇచ్చిన ఈ అవార్డు తన బాధ్యతలను మరింత పెంచిందని, అధికారులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పరంగా, శాఖా పరంగా వారికి అందాల్సిన సంక్షేమంతో పాటు సమాజం లో చైతన్యవంత కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఈ అవార్డు మరింత ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపిందని చెప్పారు.అవార్డు కి ఎంపిక చేసినందుకు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు. గణతంత్ర దినోత్సవ అవార్డు అందుకున్న శ్రీమతి కె.లలిత ను స్త్రీ - శిశుసంక్షేమ శాఖాధికారులు, సహచర ఉద్యోగులు ప్రశంసిస్తున్నారు.

## పట్టణంలోని నిర్మాణాలకు ప్లానింగ్ ఝలక్...

**- అనుమతులు మీరినా తగ్గేదేలే... - సుత్తులు, గునపాలతో అనుమతులు లేని మేడలు మఠాష్ - భవన యజమానులకు "బీపీఎస్" ఒక బంపర్ ఆఫర్ - మార్చి 11 వరకే గడువు - సద్వినియోగం చేసుకోండ - పట్టణ ప్రణాళికా విభాగం అధికారి వర ప్రసాద్**



**అనకాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ అనకాపల్లి జోన్-10 పరిధిలో కమిషనర్ ఆదేశాల మేరకు నిర్మాణ అనుమతులు లేని భవనాలు, అనుమతులు మీరిన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అనకాపల్లి జోన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారి(టీపీఓ) వర ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్సు రోడ్డులోని చిరునీడ బస్టాప్ పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా అదనపు అంతస్తు నిర్మించడంతో డీమోలీషన్ టీమ్ సహాయంతో శ్లాబును తొలగించామన్నారు. పట్టణ పరిధిలో ఎక్కడా అనుమతులు లేని నిర్మాణాలను ఉపేక్షించమని, ఇప్పటికైనా పట్టణ ప్రజలు తప్పకుండా అనుమతులు లేని భవనాలు, నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆయన కోరారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్(బీపీఎస్) - 2025 పథకాన్ని మార్చి 11 లోపుగా దరఖాస్తు చేసుకొని భవన నిర్మాణ అనుమతులతో పాటు ఆస్థి పన్నులు కూడా తగ్గించుకోవచ్చని అన్నారు. జీవీఎంసీ ప్రధాన కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్ధం జీవీఎంసీ అనకాపల్లి జోన్ -10 కార్యాలయం నందు బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలపై సందేహ నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఎర్పాటు చేశామని, అలాగే అక్రమ నిర్మాణాలపై వేగవంతమైన చర్యల కోసం డీమోలీషన్ స్క్వాడ్ టీమ్ ను కూడా ఒకటి ఎర్పాటు చేశామని అన్నారు. కావున పట్టణంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## అగ్ని ప్రమాదానికి గురైన వృద్ధురాలు మృతి



**అనకాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని రేబాక పంచాయతీ శివారు కాపుశెట్టివానిపాలెం గ్రామానికి చెందిన కాపుశెట్టి వరాలమ్మ (81) కేజీహెచ్లో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు అనకాపల్లి రూరల్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ నెల 23వ తేదీన ఇంటి బయట కట్టెల పొయ్యి వద్ద ప్రమాదవశాత్తు ఆమె కట్టుకున్న చీరకు అగ్గినిప్పు అంటుకోవడంతో మంటలు చెలరేగి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు మంటలను అదుపు చేసి చికిత్స నిమిత్తం అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. అలాగే వైద్యుల సూచనమేరకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్ లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. ఆమె కుమారుడు అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.




# ఆస్తి పన్ను వసూళ్లను ముమ్మరం చేయాలి

**– కమిషనర్ అప్పలరాజు**




**విజయనగరం కార్పొరేషన్, జనవరి 28: మేజర్ న్యూస్ :** నగరంలో ఆస్తి పన్ను వసూళ్లను ముమ్మరం చేసి, లక్ష్యాలను అధిగమించాలని నగర పాలక సంస్థ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయాల వారీగా ఇప్పటివరకు వసూలు చేసిన మొత్తాలను, లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువగా పన్ను వసూలు చేసిన కార్యదర్శులను మందలించారు. పనితీరులో మార్పు తెచ్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపులోపు ఆస్తిపన్నులు,ఖాళీ స్థలాల పన్నులు, నీటి ఛార్జీలను శత శాతం వసూలయ్యే విధంగా చూడాలన్నారు. ఇందుకోసం టీంలు వారీగా ఏర్పడి పన్ను వసూళ్ళను వేగవంతం చేయాలన్నారు. సకాలంలో పన్నులు చెల్లించే విధంగా ప్రజలలో మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. దీర్ఘకాల నీటి చార్జి బకాయిలు ఉన్నట్లయితే అట్టివారి కొళాయి కనెక్షన్లను తొలగించి వేయాలన్నారు. ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ డీఈ నరసింహారెడ్డి రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్ స్పెక్టర్లు అప్పలరాజు, సాయిప్రసాద్, వినోద్ కుమార్, చిన్నం నాయుడు పాల్గొన్నారు.



# ఖాదర్ బాబా ఉరుసు ఉత్సవాలకు..

# పటిష్ట నిఘాతో బందోబస్తు..!

**వంద మంది సిబ్బంది.. షాడో టీమ్స్.. డ్రోన్స్.. సీసీ కెమెరాలు, విజిబుల్ పోలీసింగ్‌తో పర్యవేక్షణ : టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు**



**విజయనగరం జనవరి 28 (మేజర్ న్యూస్) :** పట్టణంలోని బాబామెట్టలో గల ప్రముఖ ఆధ్యాత్మిక సూఫీ క్షేత్రం హాజరత్ ఖాదర్ బాబా 67 వ ఉరుసు మహోత్సవాలు సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పటిష్ట నిఘా వ్యవస్థతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం రాత్రి ఖాదర్ బాబా దర్బార్ లో ఉరుసు నిర్వాహకులైన దర్గా దర్బార్ ధర్మకర్త డా. ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజా ఖాదరీ (ఖలీల్ బాబు), చీమల పాడు సూఫీ పీఠాధిపతి సజ్జదా నషీన్ ఖ్వాజా మొహియుద్దీన్ తో కలిసి సీఐ శ్రీనివాసరావు ప్రెస్ మీట్లో మాట్లాడారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే ఈ ఉరుసు మహోత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షకు పైగా భక్తులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారని పేర్కొన్నారు. ప్రతీ ఏటా ప్రశాంత వాతావరణంలో మత సామరస్యతను చాటుతూ ఘనంగా జరిగే ఈ ఉత్సవాలకు ఈసారి కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్న అంచనాతో వంద మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో తమ స్టేషన్ పరిధిలో జరిగిన కొన్ని ఘటనలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచనలు, ఆదేశాల మేరకు ఉత్సవాలపై పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ ఉత్సవాల్లో తొలి రోజు దర్గాపై ప్రత్యేక శుద్ధి కార్యక్రమాలతో పాటు కింద దర్బార్ లో లక్ష మందికి పైగా భారీ అన్న సమారాధన, ఉరుసు రెండో రోజు ప్రధాన ఘట్టమైన బాబా సందల్ (ఊరేగింపు) కార్యక్రమాలు కీలక ఘట్టాలుగా ఉంటాయని నిర్వాహకులు తెలిపిన మేరకు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ వర్గాలకు చెందిన భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా షాడో టీంలతో అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్టు తెలిపారు. అవసరం మేరకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి వివరాలు సేకరిస్తామని, వారి రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ విషయంలో భక్తులు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని సీఐ శ్రీనివాసరావు కోరారు. బందోబస్తులో భాగంగా సాంకేతికతను జోడించి, ఇప్పటికే ఏర్పాటు చేసి ఉన్న సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఇతరులు ఎవరూ డ్రోన్స్ వినియోగించరాదని సూచిస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్, జన రద్దీ తదితర అంశాలపై సమీక్షించుకుని టీంను సిద్ధం చేసుకున్నామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా విద్వేషపూరితంగా మత సామరస్యతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ ఉత్సవాలకు అన్ని మతాల వారు, అన్ని ప్రాంతాల వారు విచ్చేసి భగవంతుని ఆశీస్సులు పొందుతూ మత సామరస్యతను కాపాడుతూ, జాతీయ సమైక్యతను చాటి చెప్పడం అనాదిగా వస్తోందని గుర్తు చేశారు. ఐతే ఇన్నేళ్లలో ఇప్పటి వరకు ఎన్నడూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈసారి కూడా అదేవిధమైన భక్తి భావనతో విచ్చేసే భక్తులు ఉత్సవాల్లో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందికి సహకరించాలని టూ టౌన్ పోలీస్ శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సై క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులను గందరగోళానికి గురి చేస్తున్న రైల్వే అనౌన్స్ మెంట్

**వేర్ హీజ్ మై ట్రైన్‌కి అనౌన్స్ మెంట్‌కి మధ్య ప్లాట్ ఫామ్ నెంబరు మధ్య తేడా**



**బొబ్బిలి, జనవరి 28: మేజర్ న్యూస్ :** రాయగడ- గుంటూరు వెళ్లే రైలు బండి,వేర్ ఇస్ మై ట్రైన్,లో 2,3 నెంబర్ ఫ్లాట్ఫారం చూపిస్తుంది. స్టేషన్ బుకింగ్ కౌంటర్ నుండి టికెట్ తీసి అంత ఎత్తుగా ఉన్న బ్రిడ్జ్ మెట్లపై నడుచుకుంటూ వెళ్లి 2,3 ప్లాట్ఫారం నెంబర్ వద్ద ప్రయాణికులు వేచి ఉంటున్నారు. రైలు బండి సీతా నగరం దాటిన వెంటనే ఒకటో నెంబర్ ప్లాట్ఫారంపై వచ్చుచున్నది అని అనౌన్స్మెంట్ చేసిన వెంటనే ప్రయాణికులకు మెట్ల మార్గం ఎక్కలేక టైం చాలకననో వృద్ధులు మహిళలు చిన్నపిల్లలు వికలాంగులు పట్టాలు దాటుతూ ఒకటో నెంబర్ ప్లాట్ఫారం మీదకు పరుగులు తీశారు. ఇది ఇలా జరగడం నాకు తెలిసి మూడు రోజుల నుంచి ఇలా జరుగుతుంది? ఇది చూసిన తోటి ప్రయాణికులు జరగరానిది ప్రమాదం జరిగితే ఏంటి పరిస్థితి అని తోటి ప్రయాణికులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి ప్రయాణీకులు గందరగోళం నాకు గురి కాకుండా చూడాలని కోరుతున్నారు.

## కుమిలిలో శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకాలు



**పూసపాటిరేగ (మేజర్ న్యూస్) :** మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయంలో ఉన్న నవగ్రహాలకు ఈ నెల 31న తైలాభిషేకాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది అరుదుగా వచ్చే శని త్రయోదశి శనివారం కావడంతో భక్తులకు తైలాభిషేక పూజలు నిర్వహించనున్నారు. ఈ ఆలయం పురాతనమైనది కావడంతో పాటు నవగ్రహ పూజలకు ఆలియా విశిష్టతతో పాటు తైలాభిషేకాలను పూజ చేసుకున్న వారు ఆ పక్కనే ఉన్న ఉమా రామలింగేశ్వర ఆలయంలో అభిషేకాలను చేసుకోవడం అనాధగా వస్తున్న ఆచారం. ఈసారి కూడా భక్తులు అధికంగా వస్తారన్న ఉద్దేశంతో ఆలయ నిర్వాహకులు తైలాభిషేకాలకు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు.

**రావిపల్లి అప్పారావు మృతికి**

## ఎమ్మెల్యే బేబీ నాయన నివాళి



**బాడంగి, జనవరి 28, మేజర్ న్యూస్ :** ఆకులకట్ట గ్రామానికి చెందిన ప్రజాశక్తి విలేకరి తండ్రి రావిపల్లి అప్పారావు ఇటీవల మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రావిపల్లి అప్పారావు మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎస్సై జె. తారకేశ్వరవు, సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు రావిపల్లి సింహాచలం, అప్పలనాయుడు, మురళి పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ




**సాగర్ నగర్, జనవరి28, మేజర్‌న్యూస్:** స్థానిక కె1 కాలనీలో గల గురజాడనగర్లో పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు సినిమా ఆర్టిస్ట్ ఆదినారాయణ బుధవారం పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అవతార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలు అందజేత

### – వార్డు కార్పొరేటర్ కెల్లా

### – అధ్యక్షులు ఏడువాక



**ఆరిలోవ, జనవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 13వ వార్డు సచివాలయం 5 పరిధిలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో పద్మనాభం మండలం నరసాపురం గ్రామంలో సెంటు స్థలంలో గత ప్రభుత్వంలో ఇల్లు నిర్మాణం కొరకు లబ్ధిదారులను ఎంపిక చేసి హామీ పత్రాలు ఇవ్వగా, జె పి ఆర్ కనస్ట్రక్షన్ సంస్థతో గృహ నిర్మాణం కొరకు ఒప్పందం కుదుర్చుకొని నిర్మాణం పూర్తి చేశారు. లబ్ధిదారులకు గృహస్వాదీన పత్రాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది సమక్షంలో అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం కక్షపూరితంగా పాలన సాగించేదని, ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి, పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు . కూటమి ప్రభుత్వ పాలన అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని, వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వచ్చే ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జి కరణం సంజీవరావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కనకల శ్రీనివాసరావు, కుర్రి లక్ష్మి, షేక్ సైరాబాను, రామచంద్ర, శ్రీనివాస్, రెడ్డి సత్తిరాజు, మాధవ సాహు, యల్లమిల్లి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో ప్రభుత్వ భూమి కబ్జా

- గెడ్డలను కూడా వదలని భూ బకాసురులు
- పట్టించుకోని రెవిన్యూ అధికారులు





**పద్మనాభం, జనవరి 28, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ కురపల్లి జగనన్న కాలనీ ప్రధాన రహదారికి పక్కన అనుకొని ఉన్న ప్రధాన గెడ్డను అక్రమార్కులు కోట్లు విలువ చేసే గెడ్డను కబ్జా చేసినప్పటికీ అదే ప్రధాన రహదారి గుండా ప్రతిరోజు ప్రయాణిస్తున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు. వీఆర్వో ను దీని గురించి అడగగా సర్వే చేయించి అప్పుడు చెప్తామని అంటున్నారు. కానీ ఈలోగా అక్రమనదారులు పూర్వకాలం నుంచి ప్రవహించే గెడ్డ వాగును కబ్జా చేసి దాని పక్కనే చిన్న పిల్ల కాలువల తవ్వి వదిలివేశారు. గెడ్డ కాలువ సుమారు 200 మీటర్లు పొడవు అంచనాగా రెండు ఎకరాల పైన విస్తీర్ణం ఉన్న ఈ గెడ్డ వాగు వర్షాలు పడిన కొండలపై నుంచి వచ్చే నీరు ఎత్తు ప్రదేశాలనుంచి వచ్చే నీరు ఈ గెడ్డ గుండా ఉధృతిగా ప్రవహించి గోస్తని నదిలో కలుస్తుంది. అట్లాంటి ఈ గడ్డను కబ్జా చేసి, ప్రధాని రహదారికి అనుకుని ఉండటంవల్ల ఇక్కడ సుమారు ఎకరం రేటు నాలుగు కోట్ల రూపాయలు పైన విలువ ఉంటుంది. అక్రమన దారులకు ఇదే మంచి అవకాశం. రెవెన్యూ అధికారులు కు తెలిసిన పట్టన వైనం. కోట్ల విలువైన భూమి వర్షపు నీరు పారిన గెడ్డను ఆక్రమించడం స్థానిక విఆర్ఓ కు తెలిసిన పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారు. విషయం తెలిసినా పై అధికారులకు దీనిపై ఎటువంటి విచారణ జరపకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ భూమి మరియు నీటి ప్రాంతము అయిన ఇది ప్రధాని రహదారి కు ఆనుకొని ఉండటం కోట్లకు విలువ చేయడం కబ్జాదారులు కన్ను పడిందని అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని అందుకే ఇటువైపు అధికారులు కన్ను ఎత్తైన చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. అడిగే నాథుడే లేడు అనే విధంగా కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కళ్ళు తెరిచి సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ ఆస్తులను కాపాడి నీటి పరివాహ ప్రాంతాలను ఎప్పటిలాగే ఉంచుతారని స్థానికులు విన్నవించుకుంటున్నారు.

# నగర రవాణా వ్యవస్థపై ఉన్నత స్థాయి సమీక్షా

### – జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో రవాణా సౌలభ్యం మెరుగుపర్చడంతో పాటు పట్టణ రవాణా వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో మంగళవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఈ సమావేశానికి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీ భరత్ అధ్యక్షత వహించగా, జీవీఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సమన్వయం చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హాజరుకాగా, జీవీఎంసీ కమిషనర్ శ్రీ కేతన్ గార్గ్ తో పాటు అర్బన్ మాస్ ట్రాన్సిట్ కంపెనీ లిమిటెడ్ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ నగర జనాభా పెరుగుదల, ట్రాఫిక్ రద్దీ, అమలులో ఉన్న మరియు ప్రతిపాదిత మౌలిక వసతుల అభివృద్ధి పనులు, ప్రజా రవాణా అవసరాలు, భవిష్యత్ పట్టణ విస్తరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని బహుళ రవాణా మార్గాలతో కూడిన నగర రవాణా ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా తక్షణ, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక పరిష్కారాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని, డేటా ఆధారిత ప్రణాళికతోనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, అమలు చర్యలు నగర రవాణా ప్రణాళికలో ప్రధాన భాగాలుగా ఉండాలని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇప్పటికే మల్టీ-మోడల్ సిటీ మొబిలిటీ ప్లాన్ పై క్రియాశీలకంగా పని చేస్తోందని వెల్లడించి, ప్రతిపాదిత చర్యల అమలుకు మహా విశాఖ నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. యుఎంటీసీ అధికారులు ప్రస్తుత నగర రవాణా పరిస్థితులను వివరించి, రవాణా సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు సాధ్యమైన వ్యూహాలను తెలిపారు. సమావేశం ముగింపులో విశాఖపట్నాన్ని సురక్షితమైన, సౌకర్యవంతమైన, సమగ్ర రవాణా వ్యవస్థతో కూడిన భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు ,అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ ,స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వాడలో తహశీల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ



**పద్మనాభం, జనవరి 28, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కొవ్వాడ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ల్యాండ్ పూలింగ్ కు సంబంధించిన రైతులను పలుమార్లు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ తరుణంలో బుధవారం నాడు పద్మనాభం మండల తహశీల్దార్ కాకర ఆనందరావు గ్రామసభను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 237లో 350 ఎకరాలు విస్తీర్ణం గల భూమిని గుర్తించినట్లు తెలిపారు. అందులో 250 ఎకరాలు విస్తీర్ణం మాత్రమే ల్యాండ్ పూలింగ్ లో తీసుకోవడం జరిగిందని, అందులో కంటకాపల్లి గ్రామానికి చెందిన 8 ఎకరాలు బౌండరీ గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా 242 ఎకరాలు ఉండగా అందులో ఈ సర్వే నెంబర్లో గల రైతులను సుమారు 120 మంది రైతులను గుర్తించినట్లు అధికారులు తెలియజేసినారు. అలాగే 22మంది రైతులు పూర్వం తామ కూడా అనుభవంలో ఉన్నాం కాబట్టి మమ్మల్ని కూడా ఈ సర్వే నెంబర్ కు సంబంధించి రైతులుగా గుర్తించాలని అధికారులను కోరారు. అనంతరం ల్యాండ్ పూలింగ్ కు రైతులందరూ సహకరించాలని, అభివృద్ధికి తోడ్పడాలని స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, గ్రామ రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకూర్మ క్షేత్రానికి మహర్దశ

**- రూ.10 కోట్లతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక - తొలి విడతగా రూ.3 కోట్లు విడుదల చేసిన ఇండిగో సంస్థ - ఆర్కిటెక్ట్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకూర్మం (గార), జనవరి 28, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కూర్మనాథ స్వామి ఆలయ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో, ప్రముఖ విమానయాన సంస్థ 'ఇండిగో' తన సామాజిక బాధ్యత నిధులతో ఈ క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చింది. బుధవారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఇండిగో సంస్థ ప్రతినిధులు, ఆర్కిటెక్ట్?లతో కలిసి ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆలయ అభివృద్ధి కోసం మొత్తం రూ. 10 కోట్ల వ్యయంతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.3 కోట్లను ఇండిగో సంస్థ విడుదల చేసిందని, దశలవారీగా మిగిలిన నిధులు అందుతాయని ఆయన పేర్కొన్నారు. శ్వేత పుష్కరిణి అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, భక్తుల వసతులే లక్ష్యంగా ఈ పనులు సాగనున్నాయి. వచ్చే 30 ఏళ్ల భవిష్యత్తు అవసరాలను, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. శ్వేత పుష్కరిణి గట్టుపై ఉన్న ఆక్రమణలను తొలగించి, అక్కడ ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా అభివృద్ధి చేస్తారు. ఆలయ వైభవం ప్రతిబింబించేలా ప్రధాన ముఖద్వారాన్ని నిర్మించనున్నారు. పనుల నాణ్యత, డిజైన్లపై జలవనరుల శాఖ ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, స్థానిక సచివాలయ సిబ్బంది, జలవనరుల శాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులు స్వాహా

**- మూడు లక్షల ఏడు వేల379 రూపాయలు ఫీల్డ్ అసిస్టెంట్ భార్య ఖాతాలోకి - ఏపీవో నరసింహమూర్తి అవినీతి మరొకటి బట్టబయలు**





**సంతబొమ్మాళి, జనవరి 28, మేజర్‌న్యూస్:** తీగ లాగితే డొంక కదిలినట్లు ఉపాధి హామీ ఏపిఓ పంగ నరసింహమూర్తి అవినీతి ఒక్కొక్కటి బయటపడుతోంది . ఎన్టీఆర్ స్వగృహ, అర్టికల్చర్ , ఎన్ను ప్లాంటేషన్, మినీ గోకులం పెండింగ్ బిల్లులు లబ్ధిదారులకు చెల్లించకుండా తనకు నమ్మకమైన వాళ్ల అకౌంట్ కు నిధులను జమ చేసి స్వాహా చేసిన సంఘటనలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. మండలంలో కాపు గోదాయవలస ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంగ దనంజయ భార్య మాణిక్యం అకౌంట్ కు అధిక మొత్తంలో లబ్ధిదారుల బిల్లులను గత ఏడాది ఆగస్టు నెలలో ఏపీవో పంగ. నరసింహమూర్తి జమ చేయించారు. ఈ విషయం లబ్ధిదారులకు తెలియజేయకపోవడంతో సుమారు ఐదు నెలలు కావడంతో స్వాహా బయటపడింది. ఇటీవల ఈ విషయం బయటకు తెలియడంతో ఏపీవో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వివిధ పంచాయతీలకు చెందిన లబ్ధిదారుల బిల్లులను ఏపీఓ తనకు నమ్మకమైన ఫీల్డ్ అసిస్టెంట్ ఖాతాలకు మళ్లించడం ఎంతవరకు సబబు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాపు గోదాయవలస ఫీల్డ్ అసిస్టెంట్ అంగ ధనుంజయ భార్య మాణిక్యం అకౌంట్ కు 3 లక్షల 7 వేల 379 రూపాయలు జమ అయింది. ఇందులో 17 పంచాయతీలకు సంబంధించి చెట్లతాండ్ర, గోవిందపురం, ఆరికవలస, బోరుభద్ర ,చిన్న తుంగాం , దండుగోపాలపురం, కొల్లిపాడు, కోటపాడు, నౌపడ ,లక్కివలస, పాలతలగాం, సంతబొమ్మాళి, ఆర్ హెచ్ పురం, సర్వాపురం , మేఘవరం, ఆకాశలక్కవరం, లింగూడు పంచాయతీలకు చెందిన 87 మంది లబ్ధిదారుల ఎన్టీఆర్ స్వగృహ పెండింగ్ బిల్లులు ఒక లక్ష 99 వేల 232 రూపాయలు అంగ మాణిక్యం అకౌంట్ కు జమ చేశారు. అంతటితో ఆగకుండా అర్టికల్చర్ సంబంధించి ఏడు పంచాయితీలు ఆర్ హెచ్ పురం, లింగూడు , కొల్లిపాడు, చెట్లతాండ్ర , ఆరికవలస, కాపు గోదాయవలస, దండు గోపాలపురం పంచాయతీలకు చెందిన 52 మంది లబ్ధిదారుల బిల్లులు 57 వేల 014 రూపాయలు, అలాగే ఏన్నుప్లాంటేషన్ సంబంధించి ఏడు పంచాయతీలు ఆరికవలస, దండుగోపాలపురం, కాపు గోదాయవలస, కొల్లిపాడు, కోటపాడు, లింగూడు , ఆర్ హెచ్ పురం ,పంచాయతీలకు చెందిన 54 మంది లబ్ధిదారుల బిల్లులు 51వేల 494 రూపాయలు మొత్తం 3 లక్షల 7 వేల 379 రూపాయలు గత ఏడాది ఆగస్టు నెలలో కాపు గోదాయవలస ఫీల్డ్ అసిస్టెంట్ అంగ ధనుంజయ భార్య మాణిక్యం అకౌంట్ కు జమయ్యాయి. ఇంతవరకు ఏ లబ్ధిదారునికి బిల్లులు చెల్లించకుండా అవినీతికి పాల్పడ్డారని పలువురు అంటున్నారు. వివిధ పంచాయతీలకు చెందిన లక్షల రూపాయలు బిల్లులు ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ భార్య ఖాతాకు జమ చేయడంపై అవినీతికి చిరునామాగా మారిందని పలువురు అంటున్నారు. దీనిపై విచారణ చేపట్టి ఏపీఓ పంగ నరసింహమూర్తి పై చర్యలు తీసుకోవాలని ఆయా పంచాయతీలకు చెందిన పలువురు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. దీనిపై కాపుగోదాయవలస ఫీల్డ్ అసిస్టెంట్ అంగ ధనుంజయ ను అడుగగా నా భార్య మాణిక్యం అకౌంట్ కు లక్షల రూపాయలు జమ అయ్యాయని ఒప్పుకున్నారు.

## దౌర్జన్యంగా వరిచేను నూర్పిడి చేసిన కోడలు

**- కోడలు పై ఫిర్యాదు చేసిన మామ**



**కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలం కోటబొమ్మాళి పంచాయతీ మంచాలపేట గ్రామానికి చెందిన మంచాల క్రిష్ణమూర్తికి చెందిన సుమారు రెండు ఎకరాల వరిచేనును తన చిన్న కోడలు సునీత దౌర్జన్యంగా నాకు తెలియకుండా పంటను కోసి నూర్పిడి చేశారని బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని సీనియర్ సహాయకులు హరికి పిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే తనకు ముగ్గురు కుమారులని, మూడవ కూమారుడు రమణమూర్తి భార్య సునీత ఈ మధ్య కాలంలో భూములను ముగ్గురు కుమారులకు వాటాలు వేసి పంచమని చెప్పిందని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. బ్రతికున్నంతకాలం ఆస్తులు పంపకాలు జరపనని దీనిపై వచ్చే ఫలసాయం తిని జీవిస్తామని అమెకు మామ క్రిష్ణమూర్తి తెలిపారు. దీనిపై కోడలు సునీత కొంతమంది గ్రామస్తుల సహకారంతో వృద్ధులైన తమను దౌర్జన్యం చేసి పలు సార్లు దాడిచేసిందని, అలాగే మాకు తెలియకుండా నేను సాగుచేసిన పొలంలో వరి పంటను కోసి దానికి సంబందించిన ధాన్యం విక్రయించుకుందని ఆయన పిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఈ విషయం పై టెక్కలి ఆర్డీవో కు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్?లో పిర్యాదు ఇస్తానని అయన తెలిపారు.




## కార్గిల్ విక్టరీ పార్క్ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జనవరి 28, మేజర్‌న్యూస్:** కార్గిల్ విక్టరీ పార్క్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కార్గిల్ విక్టరీ పార్క్ లో జరుగుతున్న పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రవేశ ద్వారం బాగా తయారు చేయాలన్నారు. పార్క్ ను ప్రతీ ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఉండాలనే ఉద్దేశంతో పార్క్ లో నిర్మితమవుతున్న రెండు బ్యాట్మింటన్ కోర్టులు, పికెల్ బాల్ కోర్ట్, బాక్స్ క్రికెట్ కోర్టు, క్రీడలకు పూర్తి స్థాయిలో వినియోగం అవ్వాలన్నారు. యోగా ప్లాట్ ఫారం (ఓపెన్ ఎయిర్ థియేటర్) ఈ థియేటర్ ను యోగా కు లేదా స్క్రీన్ పెట్టి సినిమా చూసుకునే తయారు చేయాలన్నారు. గతంలో శిథిలావస్థలో ఉన్న లైబ్రరీని కూల్చివేసి కొత్త భవనాన్ని (రీడింగ్ రూం) నిర్మించినట్లు పేర్కొన్నారు. ఆ భవనానికి పక్కనే మెడిటేషన్ (ధ్యానం) చేసుకొనే విధంగా తీర్చిదిద్దాలన్నారు. టాయిలెట్ కంటైనర్ మోడల్ లో వస్తుందని సెవెన్ హిల్స్ అసోషియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ కలెక్టర్ కు వివరించారు. కాఫీ షాపు కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓపెన్ ఎయిర్ థియేటర్ కు వెనుక భాగంలో కార్గిల్ చరిత్ర ఏర్పాటుకు సైనిక సంక్షేమ అసోషియేషన్ నుండి ఒక కమిటీ ఏర్పాటు చేసి కార్గిల్ కు సంబంధించి ఒక చరిత్రను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి శైలజ ను ఆదేశించారు. సందర్శకులు ఎవరైనా పార్క్ కు వస్తే కార్గిల్ యుద్ధం ఎప్పుడు ఎప్పుడు ప్రారంభం అయింది.. ఎప్పుడు అంతం అయిందనే విషయాలను, తదితరమైన సమాచారం ఉండాలన్నారు. పార్క్ లో జరుగుతున్న ప్రతీ ఒక్క పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వాటర్ ట్యాంక్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో చూపించాలని డిఈని ఆదేశించారు. ఇప్పుడు చేసే పనులు శాశ్వతంగా దండాలని, ఎవరు వచ్చిన సునాయాసంగా పనులు చేసుకొనే విధంగా ఉండాలన్నారు. పార్క్ పనులు సత్వరమే పూర్తి చేసి అందించాలని చెప్పారు. ఈ పర్యటనలో సైనిక సంక్షేమ అధికారి శైలజ, సెవెన్ హిల్స్ అసోషియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి తాగునీరుకి సంబంధించి డిఈ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ లైట్లు అలంకారప్రాయమే...!



**నరసన్నపేట, జనవరి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని డివైడర్ సెంటర్ లైటింగ్ అలంకారప్రాయంగానే మిగిలింది. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పల్లిపేట జంక్షన్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వెలిగిన రోజుల కంటే వెలగని రోజులే అధికంగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు. గత ఐదు రోజులుగా పూర్తిగా వెలగకపోవడంతో పట్టణ ప్రజలకు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. దుకాణ సముదాయాలు మూసివేసిన వెంటనే ప్రధాన రహదారి అంతా చీకటమయంగా మారిపోతుందని ఎటు నుండి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




## గ్రామాలలో పశు వైద్య శిబిరాలు



**సీతానగరం జనవరి 28 మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి ఎస్ రామారావు తెలిపారు బుధవారం రామవరం పెద్ద అంకలం గ్రామాలలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పశువై శిబిరాలలో రైతులు వారి గ్రామాల్లో జరుగుతున్నాయి కాబట్టి ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు గ్రామాల్లో ఉండే లేక దూడలు గేదెలు గొర్రెలు మేకలకు ఉచితంగా నులిపురుగు నివారణ మందులు వేయడం జరుగుతుందన్నారు పశువులలో గర్భకోస వ్యాధులకు చికిత్స చేయబడతాయి అన్నారు పశువులకు ప్రమాద బీమా పథకాన్ని చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి రవణమ్మ సర్పంచులు బి శ్రీనివాసరావు పెంట సత్యం నాయుడుపశువైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పొలం బడిలో విత్తన శుద్ధి, మట్టి నమూనాలపై శిక్షణ

**– ఏవో కొల్లి తిరుపతిరావు**



**పాచిపెంట, జనవరి 28, మేజర్ న్యూస్ :** రైతులు తప్పనిసరిగా నారు శుద్ధి మరియు విత్తన శుద్ధి చేసిన తర్వాత మాత్రమే నాట్లు వేసుకోవాలని, అలాగే మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలు ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో కోస్టూ వలసలు నిర్వహించిన మూడవ వారం పొలంబడి కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడకూడదని దాని వలన పురుగులు, తెగులు ఆశిస్తాయని తెలిపారు. మట్టి నమూనాల విశ్లేషణ ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని, ఖచ్చితంగా దిగుబడి పెరగడమే కాకుండా ఖర్చు కూడా తగ్గుతుందని, భూమి స్వభావం దెబ్బ తినకుండా ఉంటుందని తెలిపారు. నారు తీసిన పిదప నారుమడి వద్ద చిన్న గుంత తీసి అడుగున ప్లాస్టిక్ పరదా వేసి సుడోమోనాస్ ఒక లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి నారు వేర్లు మునిగేటట్లుగా అరగంట పాటు ఉంచి నాట్లు వేసుకోవాలని అన్నారు. దీనివలన అగ్గి తెగులు, పొడ తెగులు వంటి తెగుళ్లు 40 రోజులు దాకా రాకుండా ఉంటాయని తెలిపారు. ఎకరానికి ఒక్కో దఫా 25 కిలోల యూరియా మాత్రమే వేయాలని అలా మూడుసార్లు మాత్రమే వేసుకోవాలని, డిఏపి ఎరువు మొత్తం దమ్ములో మాత్రమే వేసుకోవాలి. పటాస్ ఎరువులు 18 కేజీలు వాడుకోవాలని తెలిపారు. అనంతరం మట్టి నమూనాల సేకరణపై రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం పనుకు వలసలో రైతు పోలయ్య మూడు ఎకరాల జీడి మామిడి తోటకి పంచగవ్య పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లూరి సీతారాం క్రిష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల, క్లస్టర్ ఇంచార్జ్ విజయ్, సి ఆర్ పి తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యం కావాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి**



**గరుగుబిల్లి, జనవరి 28 (మేజర్ న్యూస్) :** ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడమే గ్రామ ముస్తాబు లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రామ ముస్తాబులో భాగంగా పిల్లల పార్కు ప్రారంభించిన అనంతరం అదే గ్రామంలోని గ్రామ ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా, పచ్చదనంతో కళకళలాడేలా తీర్చిదిద్దేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, చెత్త సేకరణను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామం 'పరిశుభ్ర గ్రామం'గా మారాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత మరుగు దొడ్లను వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ఇందులో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే ప్రతి గ్రామం ఒక నందనవనంలా మారుతుందని అన్నారు. క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కోలాటం చేసిన విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ, ప్రత్యేక కార్యక్రమాల్లో తీసుకోవాలని అన్నారు. అలాగే కలెక్టర్ చిత్రాన్ని గీసిన విద్యార్థినిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, తహసీల్దార్ పి బాల, ఎంపీడీఓ జి పైడితల్లి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ కె.ఇందుమతి, బి.వి.పురం సర్పంచ్ బొత్స లక్ష్మి, పంచాయతీ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గరుగుబిల్లిలో ప్రత్యేక పీజీఆర్ఎస్

**– సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం – జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి**

**– పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



**గరుగుబిల్లి, జనవరి 28, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను వీలైనంత వరకు వారి చెంతనే పరిష్కారం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు. కొన్ని ఫిర్యాదులపై కలెక్టర్ తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్కరికీ సకాలంలో అందాలని, అర్జీదారుల సమస్యలను గడువులోగా పరిష్కరించని పక్షంలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మరియు పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి, కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి, తహసీల్దార్ పి.బాల, ఎంపీడీఓ జి.పైడితల్లి, మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న, మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ టు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు



**మక్కువ, జనవరి 28 (మేజర్ న్యూస్) :** గ్రూప్ టులో అర్హత సాధించి, ఉద్యోగాలు పొందిన ఇద్దరు విద్యార్థులను శంబర గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ గ్రూపు సభ్యులు అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర గ్రామానికి చెందిన ఆర్నిపల్లి పోలిరాజు కుమారుడు ఆర్నిపల్లి సంతోష్ కుమార్, ఇదే గ్రామానికి చెందిన గంట బుచ్చియ్య కుమారుడు గంట భాను ప్రసాద్ గ్రూప్ టూ లో అర్హత సాధించిన ఉద్యోగాలు పొందారు. ఆర్నిపల్లి సంతోష్ కుమార్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ , గంట భాను ప్రసాద్ జిఏడి అమరావతిలో ఉద్యోగం సాధించారు. వీరిని, వీరి కుటుంబ సభ్యులను శంబర గ్రామానికి చెందిన విశ్రాంతి ఎంఈఓ పెంట సత్య నారాయణ ఆధ్వర్యంలో పూడి లక్ష్మణరావు, తీళ్ల మధుసూధన రావు, తమ్మిరెడ్డి తిరునాధ రావు, పొడిపిపి రెడ్డి సన్యాసి నాయుడు, తీళ్ల సతీష్ కుమార్, అల్లు మన్మధరావు, నైదాన సూర్యనారాయణ, సోమిరెడ్డి వెంకట నాయుడు తదితరులు ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులు అభినందించారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిన ఇరువురి విద్యార్థుల తల్లిదండ్రులను దుస్సాలువతో సన్మానించి, మిఠాయిలు తినిపించి అభినందించారు. పూర్వ విద్యార్థులైన ఆర్నిపల్లి సంతోష్ కుమార్, గంట భాను ప్రసాదలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు నిరంతర కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## పాల్తేరు, బొత్సవానివలసలో పశు వైద్య శిబిరాలు



**బాడంగి,జనవరి 28, మేజర్ న్యూస్ :** మండల పశు వైద్య అధికారి డాక్టర్ సతీష్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం పాల్తేరు, బొత్సవానివలస గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో 260 పశువులకు, 400 సన్నజీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే 80 పశువులకు గర్భకోశ చికిత్సలు మండలం పశు వైద్యాధికారి నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ అమలు చేస్తున్న వివిధ పాడి రైతు సంక్షేమ పథకాలపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ బాలికల వసతిగృహానికి ఇన్వర్టర్ విరాళం



**బాడంగి, జనవరి 28, మేజర్ న్యూస్ :** స్థానిక పీఎం శ్రీ జడ్పీ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న టైప్-4 కేజీబీవీ బాలికల వసతిగృహానికి 1997-98 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు రూ.45 వేల విలువైన 400 ఎహెచ్ సామర్థ్య గల ఇన్వర్టర్?ను బుధవారం హెడ్‌మాస్టర్ దత్తి సత్యన్నారాయణకు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన 98 బ్యాచ్ పూర్వ విద్యార్థులకు హెచ్ఎం, ఉపాధ్యాయులు, వసతిగృహ సిబ్బంది, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్-2లో సత్తాచాటిన కొండగుంపాం యువకుడు



**నెల్లిమర్ల, జనవరి 28, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలం కొండ గుంపాం గ్రామానికి చెందిన పతివాడ మనీష్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీషర్ ఉద్యోగం సాధించారు. ఏపీపీఎస్సీ మంగళవారం రాత్రి ఈ ఫలితాలను విడుదల చేసింది. ఈ ఫలితాలలో మనీష్ ఎగ్జిక్యూటివ్ పోస్టు అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టు సాధించారు. తండ్రి పతివాడ గోవిందరావు ఆర్ పిఎఫ్, తల్లి అన్నపూర్ణ గృహిణి. మనీష్ కొండగుంపాంలో మొట్టమొదటి సారిగా గ్రూపు-2 ఆఫీషర్ ఉద్యోగం సాధించడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే చదివిద్దాం



**చీపురుపల్లి జనవరి 28 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించే విధంగా కృషి చేయాలని యూటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ పాఠశాలలో యూటీఎఫ్ చీపురుపల్లి మండల కార్యవర్గ సమావేశం బుధ వారం జరిగింది. ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం ఊరి బడిన కాపాడు కుందాం యూటీఎఫ్ ప్రచార పత్రాలను మండల కార్యవర్గ సభ్యులందరితో కలిసి ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చెయ్యాలని కోరారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు చింత రామ కృష్ణ, గౌరవాధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దువ్వాడ కృష్ణమూర్తి, జిల్లా కౌన్సిలర్ నడిపేన బలరాం, కోశాధికారి బొర్రా తవిటిరాజు, సహాధ్యక్షులు మన్నెపురి అప్పలనాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.వి.రమణ, గౌరవ సలహాదారు మీసాల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు డి.భూపతి, యు వినోద్, ఎన్ శంకరరావు, ఎమ్ భాస్కరరావు పాల్గొన్నారు.

# నగరపంచాయతీలో సమస్యలు పరిష్కరించకుంటే కార్యాలయానికి తాళాలు వేయండి

### - వాడీవేడిగా బడ్జెట్ సమావేశం - అధికారుల తీరుపై కౌన్సిలర్లు ధ్వజం



**నెల్లిమర్ల (మేజర్ న్యూస్) :** నగరపంచాయతీలో సమస్యలు పరిస్కరించకుంటే కార్యాలయానికి తాళాలు వేసేయండని అధికారుల తీరుపై కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయంలో బుధవారం 2025-27 బడ్జెట్ సమావేశం చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో 2025-26 సంవత్సరపు సవరణ బడ్జెట్ మూలధన ఖాతాల ముగింపు నిల్వ రూ.3 కోట్లా 82 వేల 422తో ముగిసి అదే మొత్తం 2026-27 సంవత్సరం బడ్జెట్ ప్రారంభ నిల్వ చూపబడింది.మూలధనముల రాబడి రూ.8 కోట్ల 30 లక్షల 50 వేలు ఈ సంవత్సరం ఆదాయంతో కలిపి మొత్తం రూ.11 కోట్లా 31లక్షల 32 వేలు 422 గాను అందు నుంచి మొత్తం ఖర్చు రూ.10.25 కోట్లు గాను ముగింపు నిల్వ రూ.10 కోట్లా 6 లక్షల 32 వేల 462గా అంచనా వేశారు. సంక్రాంతి పండగలో నగరపంచాయతీలో వీధి లైట్లు వెలగలేదని, అలాగే పారిశుధ్య పనులూ చేపట్టలేదని, లక్ష్మీదేవిపేట, సముద్రపు వీధి తదితర ప్రాంతాలలో తాగునీటి సరఫరా అవ్వలేదని వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్ మొయిద శ్రీను అధికారుల తీరును నిరసించారు. సమస్యల నడుమేనే సంక్రాంతి పండగ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపంచాయతీ వాసులు సమస్యలు పరిష్కరించకుంటే కార్యాలయానికి తాళాలు వేసేయండని టిడిపి కౌన్సిలర్లు లెంక హైమావతి, అవనాపు సత్యనారాయణ అధికారులపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా అధికారుల తీరు ఉందని అసహనం వ్యక్తం చేశారు. పనులు చేయకుంటే ప్రజలు మీకెందుకు పన్నులు చెల్లించాలని ప్రశ్నించారు. సొంత నిధులతో పనులు చేస్తున్న ఎఇలకు బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని కమిషనర్ జనార్ధన రావుని ప్రశ్నించారు. నగరపంచాయతీలో ఫర్మినెంట్ ఎఇలు, ఉద్యోగులు లేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పారు. అధికారుల తీరు వల్ల పనులు జరగగపోవడం వల్ల అధికార పార్టీ అయినా తాము ప్రశ్నించాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. తాగునీటి బోర్ల మరమ్మతులకు పూర్తిగా మెటీరియల్ ఇవ్వవక పోవడం వల్ల సగం సామాన్లు వ్యయం కౌన్సిలర్లు భరించాల్సి ఉంటుందన్నారు. అధికారుల తీరు మారకుంటే సంబంధిత మంత్రులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఇట్ల మామిడిపల్లిలో పశు వైద్య శిబిరాలు విశేష స్పందన







**రామభద్రపురం.మేజర్.న్యూస్,జనవరి 28, మేజర్ న్యూస్ :** మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఏ అప్పలనాయుడుఆధ్వర్యంలో బుధవారం గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో రైతులు 69హాజరుఅయి నారు 37పశువులకుచికిత్స లు చేశారు సన్నజీవాలకు 300 గొర్రెలు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే 87 పశువులకు గర్భకోశ చికిత్సలు 24లేగదూడలు నట్టలు నివారణ చేశారు.13చూడు కట్టరు మండలం పశు వైద్యాధికారి ఏ అప్పలనాయడు నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ అమలు చేస్తున్న వివిధ పాడి రైతు సంక్షేమ పథకాలపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై తల్లి తండ్రులకు అవగాహన కలిగించేందుకు కృషి



**బొబ్బిలి, జనవరి 28: మేజర్ న్యూస్ :** బొబ్బిలి ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ కార్యకర్తలకు సమావేశంలో విజయనగరం ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయం నుండి విచ్చేసిన వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది టీ. అనిత. కేసు వర్కర్ బి. నాగమణి. పారామెడికల్ పర్సన్ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించు సేవల గురించి తెలియజేస్తూ మహిళలకు అవసరమైన టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి చెప్పటమైనది. తదుపరి బాల్య వివాహాల వలన కలుగు నష్టాలు గురించి గ్రామాలలో వారికి వివాహాలు జరగకుండా చూడమని అంగన్వాడీ కార్యకర్తలకు తెలియపరచారు. ఈ కార్యక్రమం సిడిపిఓ జె.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమనకు సెక్టార్ సూపర్వైజర్స్ వై.రాజు. రమాకుమారి, మున్సిపాలిటీ మున్సిపాలిటీ పరిధిలోనున్న అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివితేనే ఉత్తమ ఫలితాలు

**విజయనగరం కార్పొరేషన్, జనవరి 28, మేజర్ న్యూస్ :** ప్రణాళికాయుతంగా చదివినట్లయితే ఉత్తమ పలుతాలు సాధించవచ్చని జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ వి శేఖర్ కుమార్ అన్నారు. నేడు కనపాక చైతన్య యూవజన సేవా సంఘం ఆధ్వర్యంలో లొ 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి " ఆంగ్లం పై పట్టు సాధించటం ఎలా' అనే అంశం పై చర్చావేదిక నిర్వహించారు. సంఘం అధ్యక్షులు మజ్జి కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కుమార్ మాట్లాడుతూ ఇంగ్లీష్ అనే కాకుండా అన్ని సబ్జెక్ట్ లలో ఏరోజు



పాఠాలు ఆరోజే కంఠస్థ చేసే విధానాన్ని అనుసరించాలన్నారు. వారంతంలో పునరాధ్యయనం చేయడం ఎంతో అవసరం అన్నారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తెలియజేసిన సూత్రాలను కచ్చితంగా పాటించటం వలన అత్యధిక మార్కులు సాధించవచ్చు నని తెలిపారు. సంఘం అధ్యక్షుడు మజ్జి కాంతారావు మాట్లాడుతూ విద్యార్థులలో పఠనాసక్తి, మార్కులు సులువుగా సాధించే మార్గాల్ని తెలియజేప్పి తద్వారా వారిలో మనోధైర్యాన్ని పెంపొందించటానికి తమ సంఘం తరుపున గత 35 సంవత్సరాలుగా విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లొ సంఘ సభ్యులు వాసు, వినయ్ గణేష్, అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భోగాపురంలో రోడ్డెక్కిన అన్నదాతలు

– కన్నీటి కలవరంతో రైతన్నల ఆక్రందనలు – భూములు దక్కించుకోవడానికి చేతులు కలిపిన భూస్వాములు

– అతిక్రమించే వారిపై తిరుగుబాటుకు సై అంటున్న రైతన్నలు





**భోగాపురం, జనవరి 29, మేజర్ న్యూస్ :** భోగాపురం భూములపై అధికారుల పెత్తనం ఏంటి?.. రైతుల ప్రమేయం లేకుండా అసలు భూముల మీదకి అడుగుపెట్టే హక్కు ఎవరిచ్చారు?.. ఇప్పటికే భూములు పోయి కన్నీటి కలవరంలో ఉన్న రైతులను ఓదార్చకపోయి మిగిలి ఉన్న భూములను లాక్కెళ్లేందుకు చేస్తున్న ప్రభుత్వ కుట్రను తిప్పి కొట్టేందుకు రైతన్నలంతా చేయి చేయి కలిపి రోడ్డెక్కిన పరిస్థితిని కల్పించారు. గత 15 రోజుల క్రితం ఐటి పార్క్ కేటాయింపులో కొన్ని ప్రైవేటు సంస్థలతో ఆర్డీవో స్థాయి అధికారులు వచ్చి భూములను చూడడం జరిగింది. అప్పట్లోనే భోగాపురం పంచాయతీలో ఉన్న భూములను ఎలాంటి ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేది లేదంటూ తీర్మానం చేసి ఈ విషయాన్ని ప్రభుత్వానికి సైతం చేరవేసిన సంగతి తెలిసిందే.

అయితే బుధవారం జెసి సేతు మాధవ్ భోగాపురం పర్యటనలో ఆయనకు చుక్కెదురైంది. అప్పటికే కొన్ని ప్రైవేట్ సంస్థలు ప్రతినిధులు వచ్చి భోగాపురంలో భూములను చూడడం రైతుల ఆగ్రహ జ్వాలలు మిన్నంటాయి. ఆ నోట ఈ నోట వెళ్తూ అందరూ ఒక సైన్యములా చేరి అప్పటికే విచ్చేసిన జెసిని చుట్టుముట్టారు. తమ ప్రాంతంలో సెంటు భూమిని కూడా ఇచ్చేది లేదంటూ ఆయన ముందు విన్నవించారు. ఉన్న కొద్దిపాటి భూములపైనే ఆధారపడిన కుటుంబాలు రోడ్డును పడే పరిస్థితి వస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేది లేదంటూ నిరసనలు తెలిపారు. భోగాపురం హైవేపై కొద్దిసేపు రైతన్నలంతా కలిసి నినాదాలు చేశారు. హాజరైన రైతన్నలంతా పార్టీలకతీతంగా ముందుకొచ్చి చేయి చేయి కలిపి ఒక్కటే నినాదంతో ఇకపై ఒక్కటిగా ఉందామంటూ వారంతా తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరు సుభాషణరావు, పడాల శ్రీనివాసరావు, ఉదయ్ బాబు, అడపా ప్రసాద్, సుందర హరీష్, పల్లంట్ల జగదీష్, బొల్లు త్రినాథ్, మాతా నవీన్, అడ్డగర్ల వెంకటరావు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పాడి అభివృద్ధే ధ్యేయం

– పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ



**రామభద్రపురం, జనవరి 28(మేజర్ న్యూస్) :** జిల్లాలో పాడి అభివృద్ధిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కే. మురళీకృష్ణ తెలి పారు. మండల పరిధిలోని ఆరికతోట పశువైద్య కేంద్రంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఈ నెల 19 నుంచి 31 వరకు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరాల్లో పశువులకు, లేగదూడలకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణఆ మందు వ్యాక్సిన్లు వేశామని తెలిపారు. అలాగే సాయంత్రం వేళ కోళ్లకు కొక్కిరి తెగులు నివారణకు టీకాలు వేశామని తెలిపారు. అలాగే గొర్రెలకు జబ్బవ్యావు వ్యాధి నివారణకు సీఫాక్స్ వ్యాక్సిన్ వేశామని తెలిపారు. అలాగే ఎదకురాని పశువులకు చూడి నిలబడేందుకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు కూడా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 3 లక్షలు పైబడి పశువులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో రైతులందరికి పశు బీమా పథకంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని, బీమా చేయించుకున్న రైతులు 15 శాతం ప్రీమియం చెల్లిస్తే మిగతా 85 శాతం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

పాడి పశువులతోపాటు గొర్రెలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు కూడా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 3 లక్షలు పైబడి పశువులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో రైతులందరికి పశుబీమా పథకంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని, బీమా చేయించుకున్న రైతులు 15 శాతం ప్రీమియం చెల్లిస్తే మిగతా 85 శాతం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. పాడి పశువులతోపాటు గొర్రెలు, వే కలకు కూడా బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. హరిత గోపాలం ద్వారా బహువార్షిక పశుగ్రాసాలు సాగుచేయడానికి పాడి రైతులకు ఎకరాకు రూ.లక్షా 516లు అందిస్తున్నామని తెలిపారు. అయితే రైతులకు సొంత భూమి ఉండాలన్నారు. పశుదాణా, ఎండుగడ్డి సేకరణకు బ్యాంకుల ద్వారా రుణాలు కూడా మంజూరు చేయిస్తున్నామని తెలిపారు. పశువుల్లో దేశీయజాతికి చెందిన గిరి, ఒంగోలు, సాహివాలా ఆవులకు పిండిప్రధానం ద్వారా 7 రోజుల్లోనే చూడి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పిండంను ఆవు గర్భంలో పెట్టడం ద్వారా మేలు జాతి దేశీయ దూడలు జన్మనిస్తాయని తెలిపారు. దీనిని కూడా ఉచితంగా పాడి రైతులకు సరఫరా చేస్తున్నామన్నారు. అనంతరం ఆస ఎపత్రిలో దేశీయ ఆవులకు పిండ ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం బోధించి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలి : డీఈవో

**గుర్ల,జనవరి28 (మేజర్ న్యూస్) :** పక్క ప్రణాళిక ప్రకారశీ బోధనలు చేసి విద్య ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు సూచించారు. బుధవారం మండలంలో కెల్ల,వల్లపురం జిల్లా పరిషత్ పాఠశాలను మన్యపురిపేట, మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన ఆయన



విద్యార్థిలుతో విద్యా ప్రమాణాలపై ఆరా తీసినఆయన సరైన సమాధానాలు ఇవ్వకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సబ్జెక్టులపై పట్టు సాధించే విధంగా విద్యార్థుల్లో అవగాహన పెంచి మార్కులు సులువుగా సాధించే మార్గాల్ని బోధించాలన్నారు. రైజింగ్ స్టార్ విద్యార్థులను సైనింగ్ స్టార్ విద్యార్థులుగా తయారు చేసే బాధ్యత మీపై ఉందన్నారు.విద్యార్థుల్లో హాజరు శాతం పెంచి అవసరమైతే తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి అన్వేషించాలని ప్రభుత్వం సూచించిన విధంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలు సందర్శించి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు భాను ప్రకాష్, శ్రీనివాస్ లు ఉన్నారు.

## టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 28: మేజర్ న్యూస్ :** రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ 2026 సంవత్సరం డైరీ, క్యాలెండర్ ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ,డైరెక్టర్ బి.శ్రీనివాసులు,అడిషనల్ డైరెక్టర్ జీవిజి ఎస్ ప్రసాద్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, డైరీ కమిటి చైర్మన్ పి.నాయుడు, జోనల్ 1 అధ్యక్షుడు ఐవి రమణమూర్తి పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటిన ఏపీఎస్పీ కానిస్టేబుల్



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** గ్రూప్ 2 ఫలితాల్లో ఫిఫ్త్ బెటాలియన్ చింతలవలస లో ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సుంకర సురేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఏఎస్ఓగా ఎంపికయ్యారు. దత్తిరాజేరు మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన సుంకర సురేష్ పదిహేను సంవత్సరాలుగా ఏపీఎస్పీ కానిస్టేబుల్ గావిధులు నిర్వహిస్తూ పోటీ పరీక్షలకు ప్రయత్నించడంతో ప్రస్తుతం విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో ఏ ఎస్ ఓగా ఎంపీక కావడం పట్ల పలువురు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## గ్రూప్-2 ఫలితాల్లో పాతరేగ విద్యార్థి ప్రతిభ



**రామభద్రపురం, జనవరి 28 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని పాతరేగ గ్రామానికి చెందిన గొర్రె దిలీప్కు గ్రూప్-2 ఫలితాల్లో మంచి ప్రతిభ సాధించాడు. బుధవారం విడుదలపై ఫలితాల్లో అమరావతిలో ఏఎస్వో పోస్టు సాధించాడు. ఇతని తల్లిదండ్రులు రామకృష్ణ, లక్ష్మీ ఇద్దరు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇతని అన్నయ్య నేవీలో ఉద్యోగం చేసున్నాడు. గ్రూప్-2 మొదటి ప్రయత్నంలోనే ఏఎస్వో పోస్టు సాధించడం పట్ల గ్రామస్థులు అతనిని అభినందించారు.

## వైసిపితోనే సంక్షేమ పాలన : మాజీ ఎమ్మెల్యే బస్సు కొండ



**నెల్లిమర్ల, జనవరి 28, మేజర్ న్యూస్ :** వైసిపితోనే సంక్షేమ పాలన సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నెల్లిమర్ల సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని అలుగోలు, గుషిణి, జోగిరాజుపేట, సతివాడ, ఒమ్మి గ్రామాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామస్థాయి కమిటీలతోనే వైసీపీ మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలోనే ప్రజలు విసుగు చెందారని వెల్లడించారు. చంద్రబాబు ఇబ్బడిముబ్బడిగా అప్పులు పాలు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపితోనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, వైసిపి మండల అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, నాయకులు దంతులూరి గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి ప్రయత్నంలోనే డిప్యూటీ తాసిల్దారుగా ఎంపిక

## – తల్లిదండ్రులు ప్రోత్సాహమే నా విజయానికి కారణం



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** గ్రూప్ 2 ఫలితాల్లో మండలంలోని చింతలవలస గ్రామానికి చెందిన ఆల్తి వాసు సత్తా చాటాడు. తల్లి దండ్రుల ప్రోత్సాహమే గ్రూప్ 2 ఫలితాల్లో విజయం సాధించడం జరిగిందని డిప్యూటీ తహసిల్దారిగా ఎంపికైన వాసు మనోభావాన్ని వ్యక్తం చేశాడు. 2019లో కానిస్టేబుల్గా, 2022లో గ్రూప్ డి రైల్వేలో ఉద్యోగం సాధించినప్పటికీ సంతృప్తి చెందక ఉద్యోగంలో జాయిన్ కాలేదని, మరో ప్రయత్నంలో గ్రూప్ 2లో విజయం సాధించి డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపిక కావడం ఎంత సంతృప్తినిచ్చిందని, ఇంతటి విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని సంతృప్తిని వ్యక్తం చేశాడు. చిన్నప్పటినుండి అమ్మమ్మ తాతయ్యల వద్ద పెరిగి ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు దత్తి ప్రభుత్వ పాఠశాలలో , ఇంటర్మీడియట్, డిగ్రీ, బొబ్బిలి ప్రైవేట్ కాలేజీలో విద్యను అభ్యసించాడు. తల్లిదండ్రులు ఆల్తి బంగారు నాయుడు, రాములమ్మ, వ్యవసాయ కుటుంబ నేపథ్యం , కుటుంబ సభ్యులు గ్రామస్తులు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ ఫలితాలు సాధనకు సాక్షి మెటీరియల్ ఎంతో ఉపయుక్తం

## – ఎంఈవో–1.2లు తిరుమలప్రసాద్, పెంటయ్య



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సాక్షి సంస్థ పంపిణీ చేస్తున్న స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎంఈవో–1.2లు తిరుమలప్రసాద్. పెంటయ్య అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలతో పాటు ఆరికతోట ఉన్నత పాఠశాలల్లో పది పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం సాక్షి దినపత్రిక ముద్రించిన గణితం. ఫిజిక్స్ స్టడీ మెటీరియల్ను సాక్షి సిబ్బంది బుధవారం ఎంఈవో–1.2ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శంబంగి



**తెర్లాం జనవరి 28 (మేజర్ న్యూస్) :** ఆమిటి గ్రామానికి చెందిన తెర్లి సత్తమ్మ ఇటీవల మృతి చెందింది. తెర్లి శివుడు నాయుడు డిఎస్పీ తల్లి సత్తెమ్మ మరణ వార్త తెలుసుకున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శం బ శీ గి వెంకట చిన అప్పల నాయుడు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.. అదేవిధంగా గుల్లిపల్లి కామేష్ బుధవారం అకాల మరణం చెందడం వలన ఆకుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మరణించిన వారి ఆత్మలు శాశీతించాలని వారి ఆశీస్సులు మీ కుటుంబానికి ఎల్లవేళల ఉండాలని ఆంకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ తెంటు సత్యం నాయుడు ఆగ్రా మ పెద్దలు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# "తెదేపా" పాలన ప్రణమిల్లెద

## – పార్లమెంటరీ పార్టీ కమిటీ ముఖ్య నేతల సమావేశంలో అప్పలరామిరెడ్డి

## – ముఖ్యమంత్రి చంద్రబాబుని కలసిన నీలాపు



**భోగాపురం, జనవరి 29, మేజర్ న్యూస్ :** పార్టీ ప్రతిష్టతను మరింత పెంచి.. పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేసేందుకు సాయశక్తుల పనిచేస్తానని విజయనగరం పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి తెలిపారు. బుధవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 25 జిల్లాల పార్లమెంటరీ పార్టీ కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, నాయకత్వం, పార్టీ బలోపేతంపై నేతలకు చంద్రబాబు సూచనలు చేశారు. అనంతరం భోగాపురం మండలానికి చెందిన నీలాపు అప్పలరామిరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా కలసి కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా నీలాపును అభినందించి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# కొరటాం లోచేర్ల గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు



**తెర్లాం జనవరి 28 (మేజర్ న్యూస్) :** జాతీయ పశు వైద్య ఆరోగ్య శిబిరాలలో భాగంగా బుధవారం కోరటం లోచెర్ల గ్రామాల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పశు వైద్య అధికారి డాక్టర్ జె. నరేంద్ర కుమార్ డాక్టర్ ఈ.అరుణ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి సాధారణ చికిత్సలు కింద 172 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు 17 పశువులకు కృతిమ గర్భధారణ 29 పశువులకు చూడి తనిఖీలు నిర్వహించారు. పెద్ద పశువులకు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. కోళ్లకు టీకాలు వేయగా మొత్తం 144 మంది పాడి రైతులకు లబ్ధి చే కూర్చారు. కార్య క్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ లు చీకటి శ్రీకాంత్ గర్భాపు దాలమ్మ పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం

## రావాడ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనికీ చేసిన ఎంపీడీవో



**భోగాపురం, జనవరి 29, మేజర్ న్యూస్ :** పాఠశాలలో ప్రభుత్వం అమలుచేస్తున్న ముస్తాబు కార్యక్రమ తీరు అసంతృప్తిగా ఉండడంతో ఎంపిడిఓ డి.డి.స్వరూపారాణి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని రావాడ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ ఉప్పాడ అనూషా రెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ముస్తాబు కార్యక్రమం అమలు తీరును పరిశీలించగా, అవసరమైన ఏర్పాట్లు లేవని గుర్తించి ఉపాధ్యాయుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ముస్తాబు కిట్లు ఏర్పాటు చేయాలని ఎంఈఓ చంద్రమౌళికి ఆదేశించారు. హాజరు, మూమెంట్ రిజిస్టర్ల తనిఖీలో లోపాలు బయటపడటంతో ఉపాధ్యాయుల పనితీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పరబుక్త పైడినాయుడు పాల్గొన్నారు.

# గ్రూప్–2లో నాలుగురుకు ఉద్యోగాలు

## – రైతు కుటుంబాల నుంచి ముగ్గురు – ఉపాధ్యాయుడు కుమార్తె ఒకరు






**మెంటాడ,జనవరి 28 (మేజర్ న్యూస్) :** నిన్న వెలువడిన గ్రూప్ 2 నాలుగురు ఉద్యోగాలు సాధించారు. మండలంలో గుర్ల తమ్మరాజుపేట గ్రామానికి చెందిన కెల్ల సత్యవతి ఎక్సైజ్ శాఖ ఎస్సైగా ఉద్యోగం సాధించారు. ఈమె తల్లిదండ్రులు రామారావు కన్నమ్మ వ్యవసాయ పని చేసుకుంటూ సత్యవతిని చదివించారు. గతంలో ఈమె వాలంటీర్ ఉద్యోగం చేసేది. అలాగే మీసాల పేట గ్రామానికి చెందిన లెంక అరుణ కూమారి (ఎస్త్రజూ) కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ విజయం సాదించారు. తల్లిదండ్రులు లెంక గౌరినాయుడు,సరస్వతి రైతుకూలి పనులు చేసుకుంటూ ఆమెని చదివించారు మధ్యలో చదువు ఆపేశారు. మరలా అన్నయ్య లెంక బంగారునాయుడు ప్రోత్సాహం తో చదివిఈ ఉద్యోగం సాధించారని అమె తెలిపారు.అలాగె చింతలవలస గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీపతి సివిల్ సప్లై కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విజయం సాధించాడు. ఇతని తల్లిదండ్రులు శ్రీను కాశి వ్యవసాయం చేసుకుంటూ శ్రీపతిని చదివించారు. గ్రూప్2లో మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించడం విశేషం. అదేవిధంగా పిట్టాడ గ్రామానికి చెందిన సిరిపురపు రేణుక డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపిక కాపాడింది. ఈమెతల్లిదండ్రులు కృష్ణ ఉపాధ్యాయుడు కాగా రవణమ్మ గృహిణి. రేణుక గతంలో సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేసారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈ ముగ్గురు గ్రూప్ 2 ఫలితాల్లో ఎంపిక కావడం పట్ల ఆయా గ్రామాలప్రజలు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎఎస్ఒగా ఉద్యోగం సంపాదించిన సౌమ్య



**విజయ నగరం కార్పొరేషన్ జనవరి 28: మేజర్ న్యూస్ :** కృషి, పట్టుదల, ధైర్యం సాహసం, కార్య దీక్షతో అను కున్న లక్ష్యాన్ని సాధిం చవచ్చని నిరూపించింది పి.సౌమ్య. మంగళవారం విడుదల అయిన ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా ఉద్యోగం సంపాదించిన సౌమ్య గత ఆరు సంవత్సరాలుగా అనేక కష్టాలు, నిరాశలు ఎదురైనా తన లక్ష్యాన్ని వదలలేదు. ప్రతి అపజయం ఆమెను మరింత బలంగా తీర్చిదిద్దింది. చివరకు మంగళవారం విడుదలైన ఫలితాలలో సౌమ్య అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఎస్ఒ)గా ఉద్యోగం సాధించారు. ఈమె విజయనగరం ఆర్టీసీ కాలనీలో నివసిస్తు న్నారు. ఈమె తండ్రి శ్రీనివాసరావు చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గా పని చేస్తున్నారు. తల్లి నిర్మల గృహిణి. ఈ సందర్భంగా సౌమ్యను పలువురు అభినందించారు.

## కోట సీతారాంపురంలో పొలం పిలుస్తుంది



**సీతానగరం జనవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని కె సీతారాంపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ మాట్లాడుతూ రబి పంటల సాగుపై రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకం తగ్గిస్తే రైతులకు ప్రయోజనం అన్నారు సేంద్రియ ఎరువులు అయినా వేప నూనెతో పలు రకాల లాభాలు ఉన్నాయని రైతులకు అవగాహన కల్పించారు ముఖ్యముగా పంట లో రసం పీల్చే పురుగు కాండం తొలిచే పురుగు నివారణకు వేప నూనె ఎంతో ప్రయోజనం అన్నారు సేంద్రియ ఎరువులతో ప్రయోజనాలను రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో



**సీతానగరం జనవరి 28 మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తవలస గ్రామపంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణ డిప్యూటీ ఎంపీడీవో కేకే కుమార్ వర్మ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లే బుట్ట బుట్ట ద్వారా సప్త సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి ఎరువులు తయారుచేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నరు మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రాస్ మిత్రులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామికి శేష వస్త్రములు సమర్పణ

### ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరునాయుడు తదితరులు



**గరుగుబిల్లి, జనవరి 28, మేజర్ న్యూస్ :** తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవంలు సందర్భ ముగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణంకు అంకురారోహణం జరిగింది. ఈ సంద ర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి, మరియు కోదండరామ స్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, దేవస్థానం కార్యనిర్వహణా ధికారి బండ్లమూడి శ్రీనివాస్ లు శ్రీస్వామివారికి శేష వస్త్రములు, మరియు పూజా సామాగ్రి సమర్పించారు.అనం తరం ఆలయ ప్రధాన అర్చ కులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్ట మన్ను తీసుకుని రావడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, టి టి డి ఎస్ టి వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రం...ఫలప్రదం భీష్మ ఏకాదశి.. నేడు భీష్మ ఏకాదశి పర్వదినం

### - జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ వెల్లడి - ఉత్తరాయణ పుణ్యకాలం భీష్మ ఏకాదశి





**గరుగుబిల్లి, జనవరి 28, మేజర్ న్యూస్ :** కురుక్షేత్ర యుద్ధ సమయంలో నిలువెల్లా గాయపడిన భీష్ముడు అంపశయ్య మీద ఉన్న సమయంలో ధర్మరాజుకి విష్ణు సహస్రనామాన్ని బోధించిన అనంతరం స్వచ్ఛంద మరణమే వరంతో విష్ణుసాయు జ్యాన్ని పొందుతాడు భీష్ముడు. భీష్ముడు భక్తికి మెచ్చిన కృష్ణ పరమాత్మ అష్టమి మొదలుకుని ద్వాదశి వరకు గల ఐదు రోజులు భీష్మ పంచకంగా ప్రసిద్ధికెక్కుతా యని ముఖ్యంగా భీష్ముని మరణా నంతరం వచ్చిన ఏకాదశి భీష్మ ఏకాదశిగా పరమ పవిత్రమైన రోజుగా ప్రసిద్ధి కెక్కుతుందని వరం ఇచ్చాడు.మాఘ శుద్ధ ఏకాదశినే భీష్మ ఏకాదశిగా పిలవడం జరుగు తుందని ఈమేరకు గురువారం భీష్మ ఏకాదశి అని వేమకోటి జ్యోతి ష్యాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య,సంఖ్యాశాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత మరియు ఆరామ ద్రావిడ సంఘశీ అధ్యక్షులు వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ భక్తులకు తెలియజేశారు.భీష్ముని గురించి మహాభారతంలో ఒక శ్లోకం ఉందని గంగాపుత్రం మహావీరం సర్వశాస్త్ర విశారధం శాంతినేయం మహాత్మానం భస్మం ధ్యాయామి నిత్యం అని తెలి పారు.భీష్ముడు భీష్మ ఏకాదశి రోజున తన పార్థీవదేహాన్ని వదిలి తన పంచ ప్రాణాలను శ్రీకృష్ణ పరమాత్మలో కలిపి మోక్షాన్ని పొందిన పర్వదిన ముగా భీష్మ ఏకాదశిని నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు.భీష్మ ఏకాదశి రోజున విధిగా ఉపవాసం ఉండి విష్ణు సహస్రనామ పారాయణ ము మరియు భగవద్గీత పారాయ ణం చేస్తే ఉత్తమ ఫలితాలు కలుగు తాయని అదే విధముగా సంతానం లేని వారికి సంతానము కలగడంతో పాటు ఐశ్వర్యము సంపద ఆయువు ఆరోగ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయని వేమకోటి జ్యోతి షాలయం జ్యోతిష్య ప్రవీణ వాస్తు ఆచార్య సంఖ్యాశాస్త్ర విశారద సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత మరియు ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ పేర్కొన్నారు.

# 30% మధ్యంతర భృతిని ప్రకటించాలి

### పిఆర్‌టియు మన్యం జిల్లా అధ్యక్షులు వాలేటి తవిటి నాయుడు



**సీతానగరం జనవరి 28 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరమని పీ ఆర్ టి యు మన్యం జిల్లా అధ్యక్షులు.వాలేటి తవిటి నాయుడు తెలిపారు ఈ మేరకు స్థానికంగా ఆయన. మాట్లాడుతూ గత పిఆర్సి గడువు ముగిసి ఇప్పటికే రెండు సంవత్సరాల ఆరు నెలల కాలం పూర్తి అయ్యి నందున, జూలై 2023 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్సి అమలు చేయవలసి ఉన్నందున, ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, సంక్రాంతి కానుకగా వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల హామీతో పాటు ఇటీవల ఉద్యోగ సంఘాలకు గౌరవ ముఖ్యమంత్రి పిఆర్సి మరియు మధ్యంతర భృతిపై స్పష్టమైన హామీ ఇచ్చినందున, హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా ప్రస్తుతం సంక్రాంతి కానుకగా ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు విడుదల చేసిన 2018 వ సంవత్సర కరువు బత్యం బకాయిలు చాలామంది ఉద్యోగులకు తమ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలలోను , జూూ ఉద్యోగులకు నగదు రూపంలో జమ కాలేదని అలాంటివారికి తిరిగి బిల్లు పెట్టుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని, ఈ విద్యా సంవత్సరంలో మిగిలిన నాలుగు ఐచ్చిక సెలవులు వ్యక్తిగతంగా కాకుండా గతంలో లాగా పాఠశాల మొత్తానికి ఇచ్చే విధంగా అధికారులు పునరాలోచించాలని, సిఆర్ఎంటి లు వారి సమస్యలపై ఉద్యమ కార్యాచరణ దిశగా వెళుతున్నందున ప్రభుత్వం వెంటనే వారి ప్రధాన డిమాండ్ లైన మినిమం టైం స్కేల్ అమలుచేసి మిగిలిన వారి న్యాయబద్ధమైన కోర్కెలను పరిష్కరించాలని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయు లకు టిఈటి అర్హతను రద్దు చేయాలని, బదిలీల చట్టం అనుసరించి పదోన్నతులకు , బదిలీలకు షెడ్యూల్ విడుదల చేయాలని, పంచాయితీరాజ్ శాఖ లాగా విద్యా శాఖలో కూడా ప్రత్యేక క్యాడర్ లను సృష్టించడం లేదా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారానైనా కామన్ సర్వీస్ రూల్స్ ద్వారా విద్యాశాఖలో ఉన్న అన్ని క్యాడర్లకు పదోన్నతులు ఈ విద్యా సంవత్సరంలో జరిగేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో లిపి ఆర్ టి యు నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవంకు ఏర్పాట్లు పూర్తి

### - కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి







**గరుగుబిల్లి , జనవరి 28, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం నిర్వహించనున్న శ్రీవేంక టేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవముకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు అవసరమైన స్థలమును చదును చేయించడంతోపాటు కల్యాణంలో భక్తులు కూర్చునేందుకు వీలుగా ప్రాంగణం మొత్తం సిద్ధం చేశారు. కళ్యాణ మహోత్సవంకు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా ఎటు వంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బండ్లమూడి శ్రీనివాస్, దేవస్తానం ట్రస్టు బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడులు తెలిపారు.

గురువారం ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, ధ్వజారోహ ణము, వాస్తు యోగేశ్వర విశేష హోమములు,తదితర పూజా కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. అదే విధంగా ఉద యం 9 గంటలకు ఎదురు సన్నాహోత్సవము శ్రీ స్వామి వారి తిరువీధి మహోత్సవము నిర్వహించనున్నామని పేర్కొన్నా రు.మధ్యాహ్నం ఆలయ ప్రాంగణం లో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.ఈకళ్యాణ మహోత్సవము ను పాంచరాత్రగమ ప్రతిష్టానాపా చార్య శ్రీమాన్ జొన్నాడ భట్టరు హరికృష్ణమాచార్యులు,శ్రీమాన్ రేజేటి పార్ధసారథాచార్యులు,ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచా ర్యులు,వి వి శశి ధర్ ల ఆధ్వర్యంలో పాణిగ్రహణ మహోత్సవం అత్యంత వైభవముగా జరిపించనున్నామన్నా రు.కళ్యాణమును జరిపించు కొనద లుచుకున్న భక్తులు 500/ రూపాయ లు రుసుము చెల్లించి తమ గోత్ర నామాలతో పేర్లు నమోదు చేయించు కోవాలని కోరారు.అదే విధంగా భక్తులకు పంపిణీ చేసేందుకు అవస రమైన లడ్డు ప్రసాదమును సిద్ధం చేయడం జరిగిందని ఈవో బండ్లమూడి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# ఘనంగా పోలమాంబ అంపకోత్సవం

- ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని చూసి తరించిన భక్తజనం - కూచిపూడి నృత్యం తో వనం గుడికి తరలివెళ్లిన అమ్మవారు

- గోముఖి నది నుండి వనం గుడికి పరుగులు తీసిన అమ్మవారు - ఫిబ్రవరి మూడవ తేదీన మారు జాతర









**మక్కువ, జనవరి 28, (మేజర్ న్యూస్) :** వరాలను కురిపించే వరప్రదాయిని... భక్తకోటి కొంగుబంగారం... గిరిజనుల ఆరాధ్య దైవం శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి సంబరం లో భాగంగా బుధవారం నాడు అంప కోత్సవం శంబర గ్రామంలో భక్త కోటిని పరవశింప చేసింది. శ్రీ పోలమాంబ కోత్సవాన్ని పురస్కరించుకొని వనం గుడికి చేరారు. బుధవారం ఉదయం పది గంటల ప్రాంతంలో అమ్మవారు యాత్రాస్థలం లో గల గద్దె వద్దకు చేరుకున్నారు. సాంప్రదాయం ప్రకారం... అమ్మవారి సేవకులు, రివ్వునాయిల్లు, గ్రామ పెద్దలు తోపాటు గ్రామములో చిన్నలు, మహిళలు వేల సంఖ్యలో అమ్మవారి ఉండే గద్దె వద్దకు చేరుకున్నారు. అప్పటికే అమ్మవారి ఉయ్యాల కంబాల ఉత్సవానికి ఊయలను సిద్ధం చేశారు. గద్దె నుండి అమ్మవారిని వేలాది మంది భక్తజనుల మధ్య ఉయ్యాల కంబాల ఉత్సవానికి తీసుకువెళ్లారు.

అక్కడ అమ్మవారు పట్టపు మేక ముందు నడవగా మేళతాళాల, డప్పు వాయిద్యాల దరువు పడుతుండగా... మరోపక్క కూచిపూడి నృత్య భాగవత ప్రదర్శన జరుగుతుండగా శ్రీ పోలమాంబ అమ్మవారు ఊయల, కంబాల ఊగారు. ఈ ఉత్సవాన్ని తిలకించిన వేలాది భక్తజనం పరవశించిపోయారు. అమ్మవారి ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని కనులారా తిలకించిన భక్తజనానికి జన్మ తరించిపోయింది. అమ్మవారు ఉయ్యాల కంబాల ప్రదేశం నుండి నూతన వస్త్రాలు పై నడుచుకుంటూ వనం గుడికి అంపకోత్స వానికి బయలుదేరారు. ఈ సమయంలో అమ్మవారి నడిచే దారిలో చిన్నారులను తమ తల్లిదండ్రులు పరుండపెట్టి, అమ్మవారి పాదాలు తాకించారు. చిన్నారులకు ఇలా అమ్మవారి పాదాలు తాగితే వారికి ఆయురా ఆరోగ్యంతో పాటు, సిరి సంపదలు, సుఖసంతోషాలు లభిస్తాయనీ ఈ ప్రాంతీయులు నమ్మకం. అమ్మవారు అంపకానికి వనం గుడికి అడుగులు వేయగా అమ్మ వెంట వేలాది భక్తజనం అడుగులు వేశారు.

**గోముఖి నది దాటిన తర్వాత వనం గుడి వైపు పరుగులు :**

అంపకోత్సవం లో భాగంగా బుధవారం నాడు శ్రీ పోలమాంబ అమ్మవారు ఉయ్యాల కంబాల ప్రదేశం నుండి వనం గుడికి వెళ్లే దశలో గోముఖీ నది వంతెన దాటి వెళతారు. ఇలా అమ్మవారు మేళతాళాల మధ్య బాణా సంచా వెలుగులతో, వేలాది మంది భక్తజనం అమ్మ వెంట భక్తిశ్రద్ధలతో పోలమాంబ శరణు.. శరణు అంటూ నడవగా... గోముఖీనది వంతెన వరకు వనం గుడికి వెళ్లేందుకు అమ్మవారు నిరాశ, నిరుత్సాహంతో గ్రామం విడిచి వెళ్లేందుకు ఇష్టపడక, దిగులు చెందుతూ అడుగులు వేయడం కనిపించారు.

ఈ సమయంలో అమ్మవారిని గ్రామస్తులు వనం గుడి వైపు బలవంతంగా నడిపించడం కనిపించింది. తదుపరి గోముఖినది వంతెన దాటి దాటగానే అమ్మవారు వనం గుడి వైపు పరుగులు అంక్కించారు. అమ్మవారు వనం గుడి వైపు పరుగులు తీయగా... అమ్మ వెంట వేలాది మంది భక్తజనం పరుగులు తీయడం విశేషం.

**గ్రామం వైపు తేర చూసి దీవించిన వనదేవత :**

అంప కోత్సవంలో భాగంగా శ్రీ పోలమాంబ అమ్మవారు వనం గుడికి వెళుతూ గోముకి నది దాటగానే కొంత దూరం పరుగుల అంకించారు. ఆ మధ్యలో ఆగి , గ్రామం వైపు తేర చూసి, అక్షింతలు జల్లి, గ్రామం, గ్రామ ప్రజలు పాడి పంటలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. తదుపరి శ్రీ పోలమాంబ అమ్మవారు వనం గుడి బడి బడిగా అడుగులు వేసుకుంటూ వనం గుడికి చేరుకున్నారు. వనము గుడి వద్ద కు చేరిన అమ్మవారు వనం గుడి చుట్టూ మూడుమార్లు ప్రదక్షిణలు నిర్వహించారు. ఆ తదుపరి ఘటాలతో పాటు పాలధాగరను వనం గుడిలో గల అమ్మవారి ముందు ఉంచి పూజలు నిర్వహించారు. ఈ సమయంలో తండోపతండాలుగా భక్తులు అమ్మవారిని పూజించారు. పూర్వాచరం ప్రకారం పూజారి కుటుంబం తొలిత పూజలు నిర్వహించగా, తదుపరి రివ్వునాయిళ్లు, గ్రామ పెద్దలు పిన్నలు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. వాజీబు ప్రకారం పట్టపు మేకతో మొక్కులు తీర్చి వనదేవత శ్రీ పోలమాంబ అమ్మవారిని వనం గుడిలో అంపకం చేశారు. ఈ రోజుతో శ్రీ పోలమాంబ అమ్మవారి ప్రధాన జాతర ముగుస్తుంది.

**ఫిబ్రవరి మూడవ తేదీన మారు జాతర :**

శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా మారు జాతర ఫిబ్రవరి నాల్గవ తేదీన జరగనుంది. అమ్మవారి ప్రధాన జాతర జరిగిన పిదప ఆ తదుపరి వచ్చే మంగళవారం మారు జాతర చేయడం ఆచారం.ఆ ప్రకారమే శ్రీ పోలమాంబ అమ్మవారి మారు జాతర ఫిబ్రవరి మూడవ తేదీ మంగళవారం జరపబడుతుంది. మారు జాతరకు సిరిమాను, అమ్మవారి ఘట్టాలు ఉండవు. గతంలో ప్రధాన జాతర , మారు జాతరలు మాత్రమే ఉండేది. కాలక్రమేనా పది వారాలు పొడిగించారు.

## మరుపెంటలో ముగిసిన చిన శంబర పోలమాంబ జాతర

- అమ్మవారి గుడి వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు

- ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల





**గరుగుబిల్లి, జనవరి 28, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో చిన శంబర పోలమాంబ జాతర బుధవారంతో ముగిసింది.చిన శంబర పోలమాంబ జాతర బుధవారం ముగింపు సందర్భంగా అమ్మవారి ఘటాలతో ఊరేగింపుగా గ్రామ శివారులోని పోల మాంబ అమ్మవారి గుడికి మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద ఎత్తున గ్రామస్తులు, భక్తులు తరలి వెళ్లారు.ఈమేరకు మేల తాళాలతో ఊరేగింపుగా అమ్మవారి గుడికి తరలి వెళ్లారు.అనంతరం గ్రామస్తు లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమం లోఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల, అక్కేన నారాయణరావు, అక్కేన రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు

- ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి - చిలకాం, పెద్దూరు, తదితర రహదారి పనులకు శంకుస్థాపన

- ఎంపీపీ రామారావు, ద్వారపురెడ్డి సత్తిబాబు,మధు, - పురుషోత్తంనాయుడు,తవిటి నాయుడు,రాంబాబు, నారాయణస్వామి





**గరుగుబిల్లి, జనవరి 28, మేజర్ న్యూస్ :** రహదారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈమేరకు గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధి నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందని కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.మండల పరిధిలోని చిలకాం, పెద్దూరు గ్రామం నుంచి బురదవెంకటాపురం,సన్యాసి రాజుపేట,తదితర గ్రామాల రహదారులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్ట నున్న తారు రోడ్డు రహదారి నిర్మా ణం పనులకు బుధవారం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు.

చిలకాశీ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాజరైన కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి అరుకు పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపి టిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు),మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరీ ఘనంగా స్వాగతం పలికారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ గత వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రహ దారులను నిర్లక్ష్యం చేయడంతో ప్రధాన రహ దారులతో పాటు గ్రామీణ ప్రాంత రహదారులు పూర్తిస్థాయిలో మర మ్మతులకు గురయ్యాయన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

ప్రస్తుతం గరుగుబిల్లి మండ లంలోని ఆయా గ్రామాల రహదారులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పల వేలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూ దనరావు, తెలుగుదేశం పార్టీ నాయ కులు మ్రాపు పురుషోత్తము నాయుడు,మరడాన తవిటి నాయుడు,జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీను వాసరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు), మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి, ముదిలిబాబు విజయవాంకుసం,మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు,ఎడ్ల శ్రీనివాసరావు, నల్ల తిరుపతి నాయుడు, యామల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘన జీవామృత తయారీ శిక్షణ...



**నరసన్నపేట, జనవరి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకివలస గ్రామం లో ప్రకృతి వ్యవసాయ బయో రిసోర్స్ సెంటర్ లో ఘనజీవామృతం, తయారీ చేయించడం జరిగింది మరియు నీమాస్త్రం బ్రహ్మాస్త్రం, అగ్నిస్రం, దశపర్ణి కషాయాలు తయారీపై ఓల్డ్ ఐసిఆర్పిలు, ట్రైనీ ఐసిఆర్పిలకు ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ తోట. రమణ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ అన్ని రకాల పంటలకు పోషకాలు లభించాలంటే ఘన, ద్రవజీవామృతాలు వాడాలని అలాగే పురుగులు, తెగుళ్లు, నివారణ కొరకు ఈ కషాయాలు ఉపయోగపడుతుందని, అందుకనే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి మండలానికి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని. ఇక్కడ అన్ని రకాల కషాయాలు, ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్స్ లభిస్తాయిని తద్వారా రైతులకు ఖర్చు తగ్గుతుందని, పంట ఆరోగ్యకరంగా ఉంటుందని. ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండవ రోజు శిక్షణ భాగంగా రమణ ఐసిఆర్పిఎస్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. రాజేశ్వరమ్మ, పాల్గొన్నారు.

## కొత్తూరు జూనియర్ సివిల్ సబ్ జడ్జి కోర్టు ఏజిపిగా శ్రీమదూతం



**కొత్తూరు, జనవరి 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు జూనియర్ సివిల్ సబ్ జడ్జి కోర్టు ఏ జి పి గా లోతుగెడ్డ శ్రీరామ దూతం ను నియమిస్తూ లీగల్ లేజిస్లెటివ్ అఫైర్స్ మరియు న్యాయవిభాగం సెక్రటరీ గొట్టపు ప్రతిభా దేవి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు జారీ చేసిన నాటినుండి మూడు సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఉత్తర్వులు అందుకొన్న శ్రీరామదూతం తన అనుచరులతో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ను తన క్యాంపు కార్యాలయం లో కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే గోవిందరావు ను శాలువ తో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర యిపోషిస్తుందని, బాధ్యతా యుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు న్యాయ సేవలు సమర్ధవంతంగా అందించాలని ఆయన కోరారు.

## పశువైద్యశిభిరాల్లో ఉచితంగా మందులు పంపిణీ



**కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఈ నెల ఆఖరి వరకు ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్యశిభిరాల్లో పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించటంతో పాటు మందులు పంపిణీ చేయటం జరుగుతుందని స్థానిక పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మందా లోకనాథం అన్నారు. బుధవారం మండలంలో గల నారాయణవలస, రామేశ్వరం, పెద్ద బమ్మిడి గ్రామాల్లో పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేనికిరణ్ కుమార్, ఎం. ప్రజ్ఞచైతన్యలు నిర్వహించిన పశు వైద్యశిభిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ఆవులకు, గొర్రెలకు, మేకలకు ఉచితంగా మందులు వేసి పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయంకులు శ్రీనివాసరావు, భాస్యరరావు, రామక్రిష్ణ, దేశం నేతలు శిమ్మ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి

### - మంచు తెరల్లో చలి ఉత్సవం - ఘుమఘుమలాడే కాఫీ..

### అదిరే సాహస క్రీడలు.. నేటి నుంచే సంబరాలు



**అరకులోయ, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రా ఊటీ అంద చందాల అరకులోయలో చలి పలకరింపులు ఆరంభమయ్యాయి. మంచు దుప్పటి కప్పుకున్న కొండ కోనల మధ్య గిరిజన సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార,వ్యవహారాలు బాహ్య ప్రపంచానికి చాటిచెప్పే “‘అరకు చలి ఉత్సవం”‘గురువారం నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది.జనవరి 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక పండుగగా నిర్వహిస్తోంది.ఇందుకోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించి మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది.గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకలను అధికారికంగా ప్రారంభిస్తారు.గిరిజన ప్రాంతాల్లోని 1/70 చట్టం పరిధిలో పర్యాటకాన్ని బలోపేతం చేసేందుకు ప్రవేశపెట్టిన సరికొత్త ‘హోమ్ స్టే’ పాలసీని ఆయన పరిశీలిస్తారు. అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలఏర్పాటుటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ఉత్సవాల సందడిని ప్రారంభిస్తారు.

**ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణలు ఇవే:** గాలిలో తేలిపోదాం (సాహస క్రీడలు): సాహస ప్రియుల కోసం పర్యాటక శాఖ వినూత్న కార్యక్రమాలను రూపొందించింది.హెలికాప్టర్ రైడ్ చాపరాయి నుంచి అరకు అందాలను ఆకాశం నుంచి వీక్షించవచ్చు. హాట్ ఎయిర్ బెలూన్ పద్మాపురం గార్డెన్స్ వద్ద గాలిలో విహరించే అవకాశం. పారా గ్లైడింగ్ మాడగడ సన్?రైజ్ పాయింట్ వద్ద పారా మోటరింగ్ సందడి. అరకు కాఫీ అండ్ గిరిజన రుచులు చలికాలంలో అరకు వెళ్తే అరకు కాఫీ తాగకుండా తిరిగి రాలేం. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తాజా ఆర్గానిక్ కాఫీ ఘుమఘుమలతో పాటు, గిరిజన వంటకాలు, చిరుధాన్యాల (మిల్లెట్స్) ఆహార ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గాలికొండ వ్యూ పాయింట్ వద్ద ఈనెల 30వ తేదీన పర్యాటకులు,స్థానికులతో కలిసి భారీ ట్రెక్కింగ్.జనవరి 31 వ తేదీన అరకు మారథాన్ మరియు సైక్లింగ్ పోటీలు. ఫ్లవర్ షో పద్మాపురం ఉద్యానవనంలో కనువిందు చేసే పుష్ప ప్రదర్శన. సంగీత, సాంస్కృతిక జాతర వివిధ రాష్ట్రాల గిరిజన కళాకారుల సంప్రదాయ నృత్యాల కార్నివాల్. ప్రముఖ మెలోడీ క్వీన్ సునీత లైవ్ మ్యూజిక్ షో. వచ్చే నెల ఒకటవ తేదీన గిరిజన ఫ్యాషన్ షో, అద్భుతమైన డ్రోన్ షో, సంగీత దర్శకుడు థమన్ బృందంతో ముగింపు వేడుకలు ఉంటాయని అధికార పూర్వకంగా తెలిసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ నిరంతరం పర్యవేక్షిస్తూ, పర్యాటకుల భద్రత కోసం ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నారు. మంచు కురిసే కొండలు, ఘుమఘుమలాడే కాఫీ, అదిరే సాహస క్రీడలు వెరసి అరకు ఉత్సవం ఒక మధుర జ్ఞాపకం. ఇంకెందుకు ఆలస్యం ఈ వారాంతంలో అరకులోయ ఇచ్చే ఈ మరుపురాని అనుభూతిని సొంతం చేసుకోండి!

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**ఆమదాలవలస, జనవరి 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరం పి ఎన్ కాలనీకి చెందిన కూర్మాపు రవిశంకర్ ఇటీవల అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై అత్యవసర వైద్య సేవల కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. ఖరీదైన వైద్యంతో పాటు ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం సఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ కు కుటుంబ సభ్యులు విన్నవించుకున్నారు. వారి వినతిపై స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కోసం కృషి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం సీఎం సహాయనిది 2,45,000 రూపాయలు చెక్కును ఎమ్మెల్యే రవికుమార్ సతీమణి కూన ప్రమీల చేతులు మీదుగా శ్రీకాకుళంలో రవిశంకర్ కుటుంబానికి చెక్కును ఆమె బుధవారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు, మధ్యతరగతికి, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో ఉన్నవారికి ఆదుకున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే తరపున ప్రమీల కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో సీఎం సహాయనిధి అందజేసి ఆదుకున్నందుకు ఎమ్మెల్యే రవికుమార్ ను బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు.

## డిప్యూటీ తాహసిల్దార్ ఉద్యోగం సాధించిన మణికంఠ..

### - ఉపాధ్యాయుల బోధనలే నేటి విజయం..



నరసన్నపేట, జనవరి 28 , మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణం మారుతీనగర్ 1 కు చెందిన దుంప మణికంఠ, డిప్యూటీ తాహసిల్దార్ ఉద్యోగాన్ని సాధించారు. బుధవారం ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో ఈ విజయాన్ని నమోదు చేశాడు. యుపిపిఎస్సి పరీక్షల కోసం స్వతహాగా చదువును కొనసాగిస్తున్నారు. నిరంతర శ్రమతో ఈ ఫలితాన్ని సాధించినట్లు, చిన్నప్పటి ఉపాధ్యాయుల బోధనలు తనను ఉన్నత స్థితికి తీసుకొచ్చాయని మణికంఠ అన్నారు. నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యను పూర్తి చేసినట్లు తెలియజేశారు. విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు తనకు అందించిన బోధన, సలహాలు సూచనలు నేడు సాధించిన విజయంలో కీలక పాత్ర పోషించాలని మణికంఠ అన్నారు. ఇంటర్ విజ్ఞను విశాఖపట్నం శ్రీ చైతన్య లోను, డిగ్రీ విద్యను మునసబుపేట గాయత్రి కళాశాలలో పూర్తి చేశాడు. తల్లిదండ్రులు సీతారామరాజు, లక్ష్మీ ఆనందం వ్యక్తం చేశారు. నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన్ విద్యానికేతన్, యాజమాన్య ప్రతినిధులు ఉపాధ్యాయులు మణికంఠ సాధించిన విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## పంచాయితీ కార్యదర్శి లకు షోకాజ్ నోటీసులు

### - ఒకరోజు వేతనం నిలిపివేత

**కొత్తూరు, జనవరి 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో పని చేస్తున్న 11మంది పంచాయితీ కార్యదర్శి లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి వి ఆర్ ప్రసాదరావు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 20 న నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు 11మంది పంచాయితీ కార్యదర్శి లు గైర్హాజర్ కావడం తో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఎంపిడిఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అనుమతి లేకుండా గైర్హాజరైన కార్యదర్సులు మెట్టూరు బిట్ 2, పారాపురం, నీలకంఠ పురం, నేరడి ,మాకవరం, మదనాపురం, కర్లెమ్మ ,కడుము గూనభద్ర, ఆకుల తంపర, కౌసల్యపురం కార్యదర్సుల కు ఉన్నారు వీరికి ఒక రోజు వేతనం నిలిపి వేస్తున్నట్లు ఎంపిడిఓ జారీ చేసిన ఉత్తర్వుల లో పేర్కొన్నారు.

## హైటెక్ కంపెనీ వద్ద మహిళ కార్మికులు ధర్నా



**అచ్చుతాపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ రాంబిల్లి మండలం పూడి పరిధిలో ఉన్న హైటెక్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు కంపెనీ గేట్ ముందు ధర్నా చేపట్టారు.స్థానికులకు నెలలో పని పూర్తిగా కల్పించకుండా 15రోజుల మాత్రమే కంపెనీ వారు పని కల్పిస్తున్నారని, రోజుకి 12గంటలు పనిచేస్తున్నప్పటికీ కూడా ఉదయం 7గంటలు లోపు వచ్చిన వారిని మాత్రమే కంపెనీలో విధులకు పంపించి మిగతా వారిని ఇంటికి పంపించేస్తున్నారని, పనికి తగ్గ వేతనం కల్పించి కంపెనీలో పూర్తిస్థాయిలో పనులు కల్పించాలని కార్మికులు కోరుతున్నారు.

## మాఘ పౌర్ణమి పుణ్యస్నానాలకు ఏర్పాట్లు



**అచ్యుతాపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** పూడిమడక తీరంలో శనివారం సాయంత్రం జాతర, ఆదివారం జరిగే మాఘ పౌర్ణమి పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకి కల్పించవలసిన ఏర్పాటుపై సీఐ చంద్రశేఖర రావు సమీక్షించారు. ఎస్సై సుధాకర్, జాతర కమిటీ పెద్దలతో కలిసి తీరంలో పర్యటించారు. సీసీ కెమెరాలు,గజ ఈతగాళ్లు, విద్యుద్దీపాలు, తాగునీరు, బయో మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి గదులు, వైద్య శిబిరాలు, పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు, వాహనాల పార్కింగ్ పై చర్చించారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గణేష్...



**నరసన్నపేట, జనవరి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఎస్సైగా బి. గణేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని, గతం కంటే మెరుగుగా పని చేస్తామన్నారు. నరసన్నపేట పట్టణంలోని ప్రధానమైన ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారిస్తామన్నారు. ఉదయం సాయంత్రం సమయాలలో ముఖ్య కూడలి ప్రాంతంలో సిబ్బందితో ట్రాఫిక్ కంట్రోల్ పై చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని మైనర్లు ద్విచక్ర వాహనాలు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలోకి ఉదయం 8 గంటల తర్వాత భారీ వాహన రాకపోకలను నిరోధిస్తామని ప్రకటించారు. కళాశాలలు బస్టాండ్ ప్రాంగణాలలో మహిళలు విద్యార్థులపై వేధింపులు చేపట్టే వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. గంజాయి మత్తు పదార్థాలు వినియోగము, రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా పెంచుతామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బెల్ట్ షాపుల పై సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని, నిషేధిత డొక్కుఆటలు, పేకాట, అసాంఘిక కార్యకలాపాలు ఎవరు నిర్వహించినా చర్యలు తప్పవు అన్నారు. దేవాలయాలు, వాణిజ్య సముదాయాల వద్ద, వీధుల ప్రాంగణాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజా భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తామని, క్రమశిక్షణతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రజలు కలిసిమెలిసి జీవించాలని అందుకు సహకరించాలని, నిరంతరము సేవలందించేందుకు సిద్ధంగా ఉంటానని, వారం రోజుల్లో పట్టణంలోని ట్రాఫిక్, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని, గతం కంటే మెరుగుగా పని చేస్తామని ఎస్సై గణేష్ అన్నారు.

## జిల్లాస్థాయి కోలాటం పోటీలలో కెపి అగ్రహారం ప్రథమ బహుమతి



**మునగపాక జనవరి 29 మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ వీరాంజనేయ తీర్థ మహోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఆహ్వానపు కోలాటం పోటీలు నిర్వహించగా, కె పి అగ్రహారం గ్రామానికి చెందిన వారు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు, వాడ్రాపల్లి గ్రామ శాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ల కనుమ నాయుడు విరాళం అందజేయగా, గ్రామ పెద్దలైన సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, పథకం శెట్టి రామచయోగి నాయుడు, కొయిలాడ దశావతారం, మల్ల వరాహ నర్సింగరావు, మల్ల రాజేష్, సూరిశెట్టి శివాజీ, ( జనసేన), చేతుల మీదగా బహుమతి ప్రధానం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంతరించిపోతున్న కళా రంగాలను, సాంప్రదాయ పద్ధతిలో కోలాటం నిర్వహిస్తున్న గురువులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు ఆడారి బాలాజీ, పథకం శెట్టి లీలా భాస్కర్, ఎల్లపు చిన్నారి, ఆడారి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఎస్ఈ జెడ్ పరిశ్రమల కార్మికులకు కరపత్రాలు పంపిణీ



**అచ్చుతాపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చింది వీటిని రద్దు చేయాలని ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిచ్చాయి కాబట్టి ఎస్ ఈ జెడ్ లో ఉన్న పరిశ్రమల కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పరిశ్రమల వద్ద కార్మికులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్‌కే సోము నాయుడు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికులు, ఉద్యోగులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్ర శ్రమదోపిడికి గురయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్ లు తీసుకొచ్చాయి ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎటువంటి హక్కులు ఉండవు కాబట్టి లేబర్ కోడ్ ల రద్దుకై జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఎస్ఈ జడ్ లో ఉన్న కార్మికులందరూ సమ్మెలో పాల్గొని, పరిశ్రమల్లో ఎనిమిది గంటల పని దినం అమలు కోసం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రాజన సత్తిబాబు, చేపల తాతయ్య కార్మికులు శ్రీను తదితరులు పాల్గొన్నరు.

# అనకాపల్లి ఉత్సవాలను విజయవంతం చేయండి

**: ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన మండల అధ్యక్షులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పార్టీని పటిష్టం చేసి ముందుకు తీసుకువెళ్లాలని, ప్రతి పంచాయతీలోనూ మరియు వార్డులలో ఎన్నికలకు సంసిద్ధం కావాలని, ఇప్పటినుండి గ్రామాలలో ప్రజలతో మమేకమై సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విశాఖ ఉత్సవాలలో భాగంగా అనకాపల్లి జిల్లాలో జరుగు అనకాపల్లి ఉత్సవ్ విజయవంతం చేయాలని, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ను పర్యాటక రంగంలో మరింత ముందుకు తీసుకువెళ్లాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా ఏ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ ఉత్సవము విజయవంతం చేయాలని , విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్ ను అంతర్జాతీయంగా చంద్రబాబు నాయుడు మరియు మన యువ నాయకులు నారా లోకేష్ తీసుకువెళ్తున్నారని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీల తులసీరామ్, లాలం భరత్,పెంటకోట విజయ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు,పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి,గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు

**– దేవరాపల్లిలో ఐదు రోజుల పాటు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి – గుర్రపు పందెం, ఎడ్ల పరుగు ప్రదర్శన, కబడ్డీ పోటీలు నిర్వహణ – ముగింపు రోజు గ్రామ పురవీధుల్లో పలు సాంస్కృతి కార్యక్రమాలు**



దేవరాపల్లి, జనవరి 28, మేజర్ న్యూస్ : మండల కేంద్రం దేవరాపల్లిలో ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఉమామహేశ్వరి దేవితల్లి కమిటీ తెలిపింది. స్థానిక విలేకరులతో బుధవారం వారు మాట్లాడారు. ఈ ఐదు రోజులు పాటు అమ్మవారికి కుంకుమ పూజలు, రుద్రాభిషేకాలు జరుగుతాయన్నారు. 29న రాత్రి 7:30 గంటలకు అమ్మవారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవి తల్లి ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హై స్కూల్ గ్రౌండ్ లో జిల్లాస్థాయి గుర్రపు పరుగు పోటీలు, సాయంత్రం నాలుగు గంటలకు టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు,. 2న మధ్యాహ్నం 12 గంటలకు జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన కిలపర్తి భాస్కరరావు సైట్ లో నేరళ్ళు (జీనబాడు వెళ్లే దారి) జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 1వ బహుమతి 20 వేలు, 2వ బహుమతి 18 వేలు, 3వ బహుమతి 16 వేలు, 4వ బహుమతి 14 వేలు, 5వ బహుమతి 12 వేలు, 6వ బహుమతి 10 వేలు, 7వ బహుమతి 8 వేలు, 8వ బహుమతి 6 వేలు, 9వ బహుమతి 4 వేలు, 10వ బహుమతి 2000 చొప్పున ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. తీర్థ మహోత్సవాలు ముగింపు రోజున గ్రామ పుర వీధుల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి తప్పేడు గుళ్ళు,చిటికెల భజనలు, సన్నాయి మేళాలు, నేలవేషములు, భారీ మందు గుండు సామాగ్రితో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగుతుందని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# గిరిజన సంఘము చొరవతో తగునీటి సమస్య పరిష్కారం

**డుంబ్రిగుడ, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని సాగర్ పంచాయతీ అడపాలస గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రావిటీ పథకంలో గేటు వల్ మరమ్మత్తు గురైంది దీంతో గత ఆరు నెలలుగా తాగునీటి సమస్యతో ఆ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయంపై పలుమార్లు



సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో స్థానిక గిరిజన సంఘం నాయకుల తర్వాత గ్రామస్తులంత చేయి చేయి కలిపి చందాలు ఎత్తుకొని గేట్ వాల్ మరమ్మత్తు చేయించుకుని తగునీటి సమస్యలను పరిష్కారం చేసుకున్నారు. తమిళ్ సమస్య పరిష్కారం చేయడంతో ఆ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ, నూకరాజు రామ్మూర్తి రమేష్ రామన్న గోపాలం చంద్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

– పుస్తకాలను అందజేస్తున్న రమేష్, కృష్ణ



**డుంబ్రిగుడ, జనవరి 28, మేజర్‌న్యూస్:** డుంబ్రిగుడ మండలంలోని అడపావలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విశాఖపట్నం వాస్తవ్యులు, అంతర్జాతీయ గాయకులు, ఆర్కెస్ట్రా అధినేత శేఖర్ సహకారంతో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా నాయకులు కృష్ణ సుమారు 20 విద్యార్థిని–విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యే భవిష్యత్తుకు పునాదని పేర్కొంటూ, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మార్గమని పేర్కొంటూ, అవసరమైన చోట సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని దాతలను అభినందించారు. అలాగే ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, విద్యార్థిని–విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రథసప్తమి ఉత్సవం వైభవం అధికారుల సేవలు బేస్

– పాత్రికేయుల అందించిన సేవలు అద్భుతం – సమిష్టి కృషితో ఉత్సవాలు విజయవంతం



**శ్రీకాకుళం, జనవరి 28, మేజర్‌న్యూస్:** రథసప్తమి రాష్ట్ర స్థాయి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించిన అధికారులను, పలువురు పాత్రికేయులను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అభినందించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతోకలిసి మంగళవారం సాయంత్రం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ రథసప్తమి ఉత్సవాలలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేసిన అధికారులను మేమెంటో బహుకరించి, శాలువాతో సత్కరించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ద్వితీయ రాష్ట్రస్థాయి ఉత్సవాలు అధికారులు సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేశారని, నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు సజావుగా దర్శనం కల్పించేందుకు విశేషంగా కృషి చేసిన అధికారులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిరంతరం అప్పగించిన బాధ్యతలను క్రీడలు, సాంస్కృతిక, పర్యాటకం, శోభాయాత్ర, హాట్ ఎయిర్ బెలూన్, హెలికాప్టర్ రైడ్, భక్తులకు ప్రశాంత దర్శనం, ట్రాఫిక్ మళ్లింపు, క్యూలైన్ల పర్యవేక్షణ, ప్రసాదాల పంపిణీ, మౌలిక సదుపాయాల కల్పన, వంటి ఎన్నో బాధ్యతలను త్రికరణ శుద్ధిగా నిర్వహించి భక్తులకు ప్రశాంత దర్శనానికి మార్గము చూపిన మార్గదర్శకులు, పటిష్ట రక్షణ వ్యవస్థ, సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ, వంటి సేవలు విజయవంతంగా నిర్వహించిన అధికారులు అందరికీ పేరుపేరునా అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఉత్సాహంతో ప్రజల మన్ననలు పొందే విధంగా ఎల్లప్పుడు సేవ బాధ్యతలు నిర్వహించేందుకు ముందుండాలని కోరారు. అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్, రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పలువురు జిల్లా అధికారులు, పోలీస్, మున్సిపల్, హెల్త్, ఇతర శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ దగ్ధమైన పూరిల్లు



**నక్కపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలం లోని దోసలపాడు అగ్రహారంలో నంబూరుఅప్పలనర్సకు చెందిన పూరిల్లు అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైంది. బాధితురాలు మాట్లాడుతూ..భర్త లేకపోవడంతో పిశీచన్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నానని తెలిపారు.బుధవారం ఉదయశీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇంటిలోని సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైందని, ఇంటి నిర్మాణానికి తెచ్చుకున్న5 లక్షలు నగదు, బంగారం కాలిపోయాయని అన్నారూ.తమ ఇద్దరు కుమారుల విద్యా సర్టిఫికెట్లు కాలిపోయాయని వాపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని నక్కపల్లి తహాసీల్దార్ కు వారు కోరారు.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధంకండి



**డుంబ్రిగుడ, జనవరి 28, మేజర్‌న్యూస్:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మండలం వైసిపి సాగర పంచాయతీ అధ్యక్షులు బురిడీ మోహన రావు పిలుపునిచ్చారు. బుధవారం సాగరలో ఆయన అధ్యర్యంలో వైస్సార్సీపీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కమిటీ ఏర్పాటు, రాబోయే స్థానిక ఎలక్షన్ కు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు సిద్ధం కావాలని, పార్టీ కోసం అందరు కష్ట పడి పనిచేసి పార్టీ మద్దత్తు ఇచ్చిన అభ్యర్థి గెలుపుంచుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ రాష్ట్ర స్వచంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, పంచాయతీ కన్వినర్లు పరశురామ్, సురేష్ వార్డు నుంబర్లు ప్రసాద్, కేశబో, కృష్ణ సీనియర్ నాయకులు బుద్ధు, దామోదర్, భీందొర్, అప్పలస్వామి, రాంచందర్ లు పాల్గొన్నారు.

# శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి



**జలుమూరు, జనవరి 28, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధిగాంచిన దక్షిణ కాశీగా శ్రీముఖలింగేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్, కార్య నిర్వాహ సభ్యులు ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమం ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఆలయ ఈవో ఏ ఏడుకొండలు,పురోహితులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని పూర్ణకుంభముతో మంగళ వాయిద్యాలు మధ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీముఖలింగేశ్వర స్వామి యాత్ర రాష్ట్ర ఫెస్టివల్ గా గుర్తించడానికి నా వంతు కృషి చేస్తానని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టిలో పెడతానని పేర్కొన్నారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు కు నూతనముగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ కు, సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ దేవాలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ప్రాచీన, చారిత్రక దేవాలయం అని, శివ భక్తులకు పవిత్ర క్షేత్రమని పేర్కొన్నారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ప్రతి నెలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన మేరకు కొన్ని విషయాలు నా దృష్టిలో పెట్టవలెను. ఆలయ అభివృద్ధికి భక్తులు, పెద్దల సహకారం, గ్రామస్తులు సహకారం తీసుకోవాలని అన్నారు. పురోహితుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవలెను. శ్రీముఖ లింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఆలయ ఈవో ఏ ఏడుకొండలు శ్రీముఖలింగేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా శివప్రసాద్ పండ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎన్ వర ప్రసాదరావు,ఎం సుహాసిని, గుణ,పి సతీష్, ఉమామహేశ్వరరావు, పి అప్పన్న రుక్మిణి, బి సీతామహాలక్ష్మి, డి కిరణ్చంద్ర పట్నాయక్,సిహెచ్ పావని వీరు ప్రమాణస్వీకారం చేశారు. మా సాయి శక్తుల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేంద్ర నాయుడు రాజా, పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు , వెలమల చంద్రభూషణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, నీటి సంఘం అధ్యక్షులు మొయ్యి శ్రీనివాసరావు,జుత్తు అప్పలనాయుడు, స్థానిక సర్పంచ్ తమన్న గారి సతీష్, నరసన్నపేట, సారవకోట మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖరరావు, కత్తిరి వెంకటరమణ, అర్చక సంఘం అధ్యక్షులు ఎస్వీ చలం, జిల్లా టిడిపి వైస్ ప్రెసిడెంట్ గురువిల్లి ఝాన్సీ, నరసన్నపేట టిడిపి నాయకులు కృష్ణ బాబు, చిట్టిబాబు గణపతి,తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక లో సీసీ రోడ్డుకి శంకుస్థాపన



**మునగపాక, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పంచాయతీ పరిధిలో 13వ వార్డులో యాత పేట లో ఎంపీటీసీ నిధులు పంచాయతి నిధులతో కలిపి రెండు లక్షల 30 వేల రూపాయలతో సిసి రోడ్డు కి గురు వారం భూమి పూజ సర్పంచ్ దిమ్మల అప్పారావు చేశారు, ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ ఎం గణేష్, ఆడారి అచ్చియ్య నాయుడు, పెంటకోట సత్యనారాయణ, పెంటకోట అజయ్, కారు వెంకటలక్ష్మి, ఉల్లూరి నాయుడు, మాలపల్లి ప్రసాద్, పిల్లి అప్పారావు, పోలవరం రమణ, దాడినాయుడు, పెంటకోట శివ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మలాడ ఇంచార్జ్ సర్పంచ్ గా మందా రాము



**మునగపాక, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామపంచాయతీ ఇన్చార్జ్ సర్పంచ్ గా మందా రాము బుధవారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు, సర్పంచ్ మృతి చెందడంతో ఉప సర్పంచ్ గా ఉన్న మంద రాముకి ఇంచార్జ్ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులు అందజేశారు, కూటమి నాయకులు, ప్రజలు, అభినందనలు తెలియజేశారు.

## పల్లపు సోమవారంలో కోడి పందేలుపై పోలీసులు ప్రత్యేక దాడులు

**- ముగ్గురు నిందితులు, రెండు కోళ్లు, రూ.1120/- నగదు స్వాధీనం**



కశింకోట(అనకాపల్లి), జనవరి 28, మేజర్ న్యూస్: స్థానిక కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లపు సోమవారం గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో కోడి పందేలుపై బుధవారం పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులు కశింకోట సీఐ ఏ. స్వామి నాయుడు మార్గదర్శకత్వంలో ఎస్సై మనోజ్ కుమార్, సిబ్బంది నిర్వహించారు. పల్లపు సోమవారం గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో ముగ్గురు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ.1120/- నగదు స్వాధీనం చేసుకొని, సంబంధిత కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు చేపట్టామని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని కశింకోట పోలీసులు ఊ సందర్భంగా హెచ్చరించారు.

## కొండకర్ల గ్రామంలో పశు వైద్య ఆరోగ్య కేంద్రం



**అచ్చుతాపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** కొండకర్ల గ్రామంలో పశు వైద్య ఆరోగ్య శిబిరం, అచ్యుతాపురం రాసిల్డ్ అనుసంధానంతో నిర్వహించబడింది ఈ కార్యక్రమములో 1200 గోర్లు/ మేకలు కు నట్టల నివారణ మందులు, 30 ఎదకు రాని పశువులకు, 4చూడి పరీక్షలు, 220 పశువులకు నట్టల నివారణ మందులు, 110సాధారణ చికిత్స చెయ్యడం జరిగినది ఈ కార్యక్రమంలో 56 మంది పాడిరైతులకు లబ్ధి పొందినట్లు పశువైద్యాధికారి డా! గణేష్ (అసిస్టెంట్ డైరెక్టర్ ) డా! జగదీశ్ ( వెటర్నరీ సిస్టెంట్ సర్జన్)తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే.శివ ,కూటమి నాయకులు రాసిల్డ్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.జై సెల్వం, ప్రాజెక్టు లీడ్ జి చిన్నయ సూరి, ప్రాజెక్టు కోఆర్డినేట్ నాగేశ్వరావు, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ స్నేహజయ ప్రారంబిచి రైతులకు మందులు సరఫరా చేశారు మరియు ఈ కార్యక్రమాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్ర్యమంలో పశు సంవార్ధక స్టాఫ్ మరియు పాడి రైతలు, పాలుగున్నారు.

## నేడు పాటిపల్లిలో భీష్మ ఏకాదశిన స్వామివారి కళ్యాణం



**మునగపాక, జనవరి 28, మేజర్ న్యూస్:** మండలంలో పాటి పల్లి గ్రామం పాటిపల్లి బీసీ కాలనీ మంగళవారపేట గొల్లపేట మూలపేట కాకరపల్లి గ్రామ భక్తులకు తేదీ 29 లక్ష్మివారం భీష్మ ఏకాదశి సందర్భంగా మన పా టి పల్లి గ్రామంలో కొండపై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద కళ్యాణ మండపంలో శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం రేపు ఉదయం 9 గంటలకు ప్రారంభించబడును ఈ కళ్యాణం లో కూర్చునే దంపతులు అనకాపల్లి జిల్లా గవరపాలెం గ్రామ కాపరస్తులు బుద్ధ సన్న అప్పారావు దంపతులు ఈ కళ్యాణ మహోత్సవం లో జరిపించుకుంటున్నారు కావున భక్తులందరూ విచ్చేసి ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందుతారని దేవాదాయ ధర్మా దాయ శాఖ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పాటిపల్లి వారు తెలిపారు

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



**అచ్చుతాపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పేదలకు వరమని భావించాలని శాసన సభ్యులు విజయకుమార్ సుందరపు అన్నారు. బుధవారం జడ్పీ గెస్ట్ హౌస్ లో గల ఎమ్మెల్యే ఛాంబర్లో ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో 9 మంది బాధితులకు రూ.2 లక్షల 20వేలు సీఎం రిలీప్ పండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు కష్టాలు జనవాణి కార్యక్రమంలో తెలిపిన వెంటనే సంబంధిత అధికారితో సమస్యలు తీరుస్తూ, నిరంతరం అందరి శ్రేయస్సు కోరేది కూటమి ప్రభుత్వం అని విజయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 29న వేణుగోపాలస్వామి కల్యాణం



**అచ్యుతాపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** భీష్మ ఏకాదశి సందర్భంగా 295 పూడిమడకలో శ్రీజగన్నాథ్ స్వామి దేవాలయంలో వేణుగోపాలస్వామి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ వర్గాలు వెల్లడించాయి. గురువారం ఉదయం స్వామివారి నిత్య అర్చన కార్యక్రమాలను భక్తుల గోత్రనామాలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం ప్రత్యేక పల్లకి సేవా కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం విశ్వక్సేను పూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణ వంటి వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించనున్నట్లు అర్చకులు వివరించారు. అనంతరం శ్రీవేణుగోపాలస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించనున్నట్లు తెలిపారు. భీష్మ ఏకాదశి విశిష్టతను గుర్తుచేస్తూ, ఈ పవిత్ర దినాన కళ్యాణోత్సవాన్ని దర్శించుకోవడం ద్వారా భక్తులకు విశేష ఫలితాలు కలుగుతాయని అర్చకులు పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్దబాబు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య కళ్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా చిక్కాల జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన గుడివాడ



**పాయకరావుపేట, జనవరి 28, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామం లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,వైసిపి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాద్,మాజీ ఎమ్మెల్యేలు కంబాల జోగులు కరణం ధర్మ శ్రీ,పెట్ల ఉమా శంకర్ గణేష్, చింతలపూడి వెంకట్రామయ్య, అనకపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ బొడ్డేటి ప్రసాద్, అనకాపల్లి ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు దంతులూరి దిలీప్ రాజు, గండి రవి కుమార్, ఎరువాక సత్యారావు, రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగల సభ్యులు, నాలుగు మండలల వైసీపీ అధ్యక్షులు ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు మరియు ముఖ్య నాయకులు పాల్గొని చిక్కాల రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రేబాకలో ఆయుర్వేద వైద్యంపై అవగాహన



**నక్కపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలం లోని రేబాక గ్రామంలో బుధవారం ఆయుర్వేదం ఆరోగ్యంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. విహెచ్ పీ జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టుముక్కల శ్రీహరిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో పలువురికి ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. విద్యా సంస్థల ప్రిన్సిపల్ మూర్తి, ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది గోపి ఇంగ్లీష్ మందులు వాడడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు.

# ఏపీపీఎస్సి ఫలితాల్లో మండలంలో ముగ్గురు ఎంపిక



కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్‌న్యూస్: ఇటీవల ఏపీపీఎస్సి విడుదల చేసిన జాబితాలో మండలంలో ముగ్గురు ఎంపిక అయ్యారు. చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన కూన అప్పన్న ఎక్సైజ్ ఎస్సై గా ఎంపిక అయ్యాడు. తండ్రి మురళి, తల్లి చిన్నమ్మిలు వ్యవసాయం చేస్తూ కుమారుడుని డిగ్రీ





వరకు ప్రభుత్వ కళాశాలలో చదివించారు. గతంలో ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఎంపికై అనంతపురంలో శిక్షణ పొందుతున్నాడు. తాజాగా విడుదలైన గ్రూప్ -2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సై గా అప్పన్న ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండలంలోని కురుడు, యలమంచిలి పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్న దొండపాటి జగదీష్, కెల్ల రాంబాబులు గ్రూప్-2లో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా ఎంపికయ్యారు. కెల్ల రాంబాబుది పొందూరు మండలం క్రిష్ణాపురం కాగా, దొండపాటి జగదీష్ లావేరు మండలంకు చెందిన వారు. వీరు ఎంపిక పట్ల ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, ఏవో నారాయణరావు, పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

# వై.ఎం. సి. ఏ ఆధ్వర్యంలో అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్...



నరసన్నపేట, జనవరి 28, మేజర్‌న్యూస్: నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ లీగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వై.యం.సి.ఏ సెక్రెటరీ గొద్దు చిట్టిబాబు తెలియజేశారు. ఎర్రం నాయుడు ప్రీమియర్ లీగ్ పోటీలను వైఎంసిఏ పర్యవేక్షణలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చిట్టిబాబు తెలియజేశారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రికెట్ టీం లకు ఫిబ్రవరి15వ తేదీన" డే అండ్ నైట్" నిర్ణీత 8 ఓవర్లకు ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామన్నారు. విన్నర్ గా నిలిచిన జట్టుకు 51000 / రూపాయలు, రన్నర్ టీంకు 25 వేల రూపాయలు, ప్రతిభ చాటిన క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులను కూడా అందిస్తామన్నారు.ఈ పోటీలలో పాల్గొనే జట్లు ఫిబ్రవరి 4వ తేదీలోగా 1500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు గొద్దు చిట్టిబాబు ( వై ఎం సి ఏ కార్యదర్శి) : 9440265689, జీ కిరణ్:7075772011, విజయ్: 9666833152, శివాజీ: 8523028187 నెంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆన్లైన్ సేవల పై అవగాహన



పలాస, జనవరి 28, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సేవలను ఆన్లైన్ ద్వారా చేయడం జరుగుతుందని, వాటి పై ప్రతీ అధికారి అవగాహన చేసుకోవాలని పలాస ఎంపిడిఓ వసంత కుమార్ అన్నారు.పలాస మండల పరిషత్ కార్యాలయంలో పలాస డివిజన్ పరిధిలో బుధవారం పంచాయితీ రాజ్ శాఖలో ఎలక్ట్రానిక్ గవర్నెన్స్, ఈ గవర్నెన్స్,పి జి ఆర్ ఎస్,ఈ గవర్నమెంట్ సిరాజ్ పై పంచాయితీ కార్యదర్శులు,జూనియర్ అసిస్టెంట్లుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా వచ్చే పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులను ఆన్లైన్ ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కార్యాలయాల్లో జరుగుతున్న ప్రతీ పని ఆన్లైన్ పద్ధతిలో జరుగుతుందని చెప్పారు. జరుగుతున్న ఆన్లైన్ విధానం పై పూర్తి అవగాహన చేసుకుంటూ సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం పలాస డి పి ఆర్ సి రిసోర్స్, ఎం ఓ టి పేరాడ ఆనందరావు, యమ్ ఓటీలు గోపీనాథ్, ఎస్వీ రమణారావు,రఘునాథ్ ఆచారి శిక్షణ ఇచ్చారు.

# గ్రూప్-2 ఫలితాలులో సత్తా చాటినా రేబాక యువకుడు



నక్కపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్: మండలం లోని రేబాక గ్రామానికి చెందిన గంట్యాడ రాజు ఇవాళ విడుదలైన ఏపిపియస్సి గ్రూప్-2 ఫలితాల్లో అర్హత సాధించాడు. అసిస్టెంట్ సెక్షన ఆఫీసర్ పోస్టుకు ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తు తనిని చదివించారని,వారి కష్టశీ వృద కాకుండా ఉద్యోగం సాధించటం సంతోషంగా ఉందన్నారు.సాధరణ కుటుంబానికి చెందిన ఈ యువకుడు పట్టుదలతో ఉద్యోగాన్ని పొందడంతో పలువురు అభినందించారు.

# అనకాపల్లిలో వైసీపీ ఉందా?

**- ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా కనుమరుగు**

**- పట్టనట్టు వ్యవహరిస్తున్న వైసీపీ శ్రేణులు**



అనకాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర లో పేరు ప్రఖ్యాతులు గల గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 31వ తేది శనివారం నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతో సరదా సంతోషాలతో అట్టహాసంగా హాజరై కులమత భేదాలు లేకుండా నిర్వహించే పండుగగా చరిత్రలో నిలిచింది. కాగా ప్రతి ఏడాది జాతర నిర్వాహకులు అన్ని పార్టీల ముఖ్య నాయకుల ఫోటోలు గౌరవంగానే ప్రచురించేవారు. కాని ఈసారి నిర్వాహకులకు వైసీపీ అసలు గుర్తు రాకపోవడం విశేషం. ఈ ఏడాది నిర్వాహకులు జాతర కరపత్రికలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ ముఖ్యనాయకుల ఫోటో కూడా వేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ అనకాపల్లి నియోజకవర్గం పరిశీలకుడుగా భరత్ ఉన్నప్పటికీ ఫోటో వేయకపోవడం, ఆ పార్టీ శ్రేణులు ఒకరిద్దరు మినహా ఎవరూ స్పందించకపోవడం చూస్తుంటే అసలు అనకాపల్లి నియోజకవర్గంలో వైసీపీ ఉందా ? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**- ఇన్చార్జి గా ఫెయిల్ అవడమే కారణమా ?**

జాతర నిర్వాహకులే కాదు పార్టీ శ్రేణులు కూడా భరత్ ను మరిచిపోయారనే చెప్పాలి. దీనికి ప్రధాన కారణం నియోజకవర్గ ఇన్చార్జి గా భరత్ ఫెయిల్ అవ్వడమే కారణంగా పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరుగుతుంటే చిన్నా చితకా పార్టీలు పోరాడుతున్నాయి తప్ప వైసీపీ తన బాధ్యతను విస్మరించిందనే చెప్పాలి. ఇతర రాష్ట్రాలలో వ్యాపారాలు చేసుకునే వ్యక్తి కి పార్టీ పగ్గాలు అప్పగిస్తే పరిణామాలు ఇలానే ఉంటాయని పార్టీ వర్గాల్లే అంటున్నాయి. పార్టీ అధిష్టానం ఏదైనా సమస్య పై పోరాడాలని ఆదేశిస్తే అపుడు రెక్కలు కట్టుకుని వాలిపోతారు. పార్టీ నాయకులు అమర్, బొడ్డేడ ప్రసాద్ లు పార్టీ కార్యాలయంనకు వచ్చినపుడే కార్యకర్తలలో సందడి కనిపిస్తోంది. పార్టీ లో ఏ సమస్య పైన అయిన అనర్గళంగా మాట్లాడే నాయకులు ఉన్నప్పటికీ వారు ఎందుకో మౌన వ్రతం పాటిస్తున్నారు. వామపక్షాలు సమస్యలపై పోరాడుతూ ఉనికి చాటుకుంటున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ సైతం సమస్యలపై గళం ఎత్తుతూ రోజుల తరబడి దీక్షలు చేస్తున్నారు.? మరి వైసీపీ ఎక్కడ ? ఏం చేస్తుంది? నియోజకవర్గ ఇన్చార్జి మార్పు జరగకుంటే వైసీపీ అనకాపల్లిలో మరింత ఉనికి కోల్పోవడం ఖాయం.

# పోతురాజు బాబు ఉత్సవాలు పై అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

**- ఈ ఏడాది ఆలయం వరకు వాహనాలకు అనుమతి - ఉత్సవాల లో ప్రత్యేక బస్సులకు మహిళలకు ఉచిత ప్రయాణం**

**- స్త్రీలకు ప్రత్యేకంగా దర్శనానికి క్యూ లైన్లు**



రావికమతం, జనవరి 28, మేజర్‌న్యూస్: మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ పోతురాజు బాబు ఉత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో, పోతురాజు బాబు ఆలయ పరిసరాలలోను బుధవారం మండల అధికారులు, రాజకీయ నాయకులు తో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు శివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న ఉత్సవాల ఏర్పాట్లు గత ఏడాదికి భిన్నంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయానికి నాలుగు కిలోమీటర్ల దూరంగా ట్రాఫిక్ ను నివారించడం వలన ఎక్కువమంది భక్తులు క్యూలైన్లో నిలబడలేక ఆలయం బయట నుంచే నమస్కారం చేసుకొని వీళ్లకు వెళు తున్నారని తెలిసిందన్నారు . ఈ ఏడాది గతానికి భిన్నంగా దేవాలయం వరకు బస్సులు కారులు ద్విచక్ర వాహనాలు అనుమతించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీనికోసం రాకపోకలకు రెండు ప్రత్యేక రహదారులను తయారు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అన్నదాన ఏర్పాటు కోసం, దర్శనం తర్వాత భక్తులు సేద తీరేందుకు ఒక ఎకరం ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. దొండపూడి నుంచి కళ్యాణపు లోవ వరకు ఉన్న రహదారి రోడ్డు మార్జిన్ తుప్పలు తొలగించాలని ఆదేశించారు. అన్నదానం, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ప్రాథమిక వైద్యం ల బాధ్యత ఆయా శాఖ అధికారులకు అప్పగించారు రిజర్వాయర్లో ఎటువంటి ప్రమాదాలు తల ఎత్తకుండా, ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ శాఖ అధికారులు, అగ్ని మాపాక కేంద్రం సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరకు ఆర్టీసి తిప్పనున్న ప్రత్యేక బస్సులు లో మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు, మాజీ ఎంపీటీసీ బంటు శ్రీను, గల్లా నాని బాబు కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 ఫలితాల్లో ఏఎస్ఓగా ఎంపికైన కన్నతల్లి

## – కాశీపురం గ్రామానికి గర్వకారణం – ఒకే ఇంటి నుంచి ముగ్గురు ప్రభుత్వ అధికారులు



**దేవరాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** సంకల్పం బలంగా ఉండాలే కానీ, పేదరికం గానీ, గ్రామీణ నేపథ్యం గానీ విజయానికి అడ్డుకావని మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి సోదరీమణులు నిరూపించారు. ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్–2 ఫలితాల్లో దేవరాపల్లి మండలం కాశీపురం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి కన్నతల్లి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (గాడ్)గా ఎంపికై తన ప్రతిభను చాటుకున్నారు. కన్నతల్లి ప్రస్తుతం మంగళగిరిలోని చేనేత, జౌళి శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. తన తాజా విజయంపై ఆమె మాట్లాడుతూ మా అక్కలు, బావలు అందించిన ప్రోత్సాహమే నన్ను ఈ స్థాయికి చేర్చిందని చెప్పారు. ముగ్గురు సోదరీమణులు.. మూడు ఉన్నత ఉద్యోగాలు ఆదిరెడ్డి నాయుడు, మహాలక్ష్మి దంపతుల ముగ్గురు కుమార్తెలు నేడు ప్రభుత్వ ఉన్నతాధికారులుగా రాణించడం విశేషం. పెద్ద కుమార్తె విజయరామలక్ష్మి 'డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్'గా, రెండో కుమార్తె సంధ్య 'డిప్యూటీ తహసీల్దార్'గా ఇప్పటికే సేవలందిస్తున్నారు. తాజాగా చిన్న కుమార్తె కన్నతల్లి ఏఎస్ఓగా ఎంపికవ్వడంతో ఆ కుటుంబ కీర్తి మరింత పెరిగింది. ఆడపిల్లలకు చదువుతో పాటు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు ఆకాశమే హద్దుగా రాణిస్తారని ఈ సోదరీమణులు నిరూపించారు. డిప్యూటీ కలెక్టరే అంతిమ లక్ష్యం : ప్రస్తుతం ఏఎస్ఓగా ఎంపికైనప్పటికీ, తన పయనం ఇక్కడితో ఆగదని కన్నతల్లి స్పష్టం చేశారు. భవిష్యత్తులో గ్రూప్–1 సాధించి డెప్యూటీ కలెక్టర్‌గా ప్రజాసేవ చేయడమే తన జీవిత లక్ష్యమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కాశీపురం గ్రామం నుంచి వరుసగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్న ఈ సోదరీమణులను చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## గౌరమ్మ వారిసారి ఉరేగింపులో పాల్గొన్న జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 28, మేజర్‌న్యూస్:** గత 140 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్లోని ఏకరాత్రి ఉత్సవంగా ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం గౌరీ పరమేశ్వర మహోత్సవం సందర్భంగా ఈనెల31 వ తేదీ శనివారం గౌరీ పరమేశ్వర కమిటీ ఆధ్వర్యంలో అతి వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గవరపాలెం గౌరమ్మ పండగ సందర్భంగా అమ్మవారికి సారే సమర్పించడానికి పురవీధుల గుండా పసుపు కుంకుమ, పిండి వంటలతో, మేల తాళాలతో, మంగళ వాయిద్యాలతో, తాడిపెద్ది సేవ, ఎడ్ల బండ్లుతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగించే అమ్మవారి సారే ఊరేగింపు కార్యక్రమం ను బుధవారం రాత్రి నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి. గౌరీ పరమేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు రాంకీ ని స్వాగతం పలికి స్వామివారి ని దర్శింపజేసి సత్కరించి చిత్రపటాన్ని అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రామ్కి సారి ఊరేగింపుని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ గౌరీ పరమేశ్వర కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతున్న ఉత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి . ప్రతినిధి, జనవరి 28, మేజర్‌న్యూస్ :** మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రతిష్టాత్మకంగా ఈనెల జనవరి 30,31 తేదీ న జరుగు అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా జరుగు కార్యక్రమాల్ని మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అనకాపల్లి ఉత్సవం ఏర్పాట్లు కోసం ఆర్డీవో ఆఫీస్ లో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఆఫీసర్, ఆర్డిఓ ఆయేషా, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, ట్రాఫిక్ అండ్ లా అండ్ ఆర్డర్ సిఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డు పొందిన గ్రంథాలయ అధికారి దమయంతికి ఘనసత్కారం



**నర్సీపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణ పట్ల నిబద్ధతతోను, అంకితభావంతోను పనిచేసిన స్థానిక శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ శ్రీమతి దమయంతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రిపబ్లిక్ డే అవార్డు స్వీకరించడం అభినందనీయమని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులురెడ్డి అన్నారు. ఈరోజు గ్రంథాలయంలో నర్సీపట్నం ఏరియా గ్రంథాలయ సిబ్బంది, చదువరులు, పోటీ పరీక్షార్థులు నిర్వహించిన దమయంతి అభినందన సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మాకవరపాలెం శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ దమయంతి గారి సేవలు ఆదర్శనీయమన్నారు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ లైబ్రేరియన్ దమయంతి ప్రజల సహకారం తోనే గ్రంథాలయాన్ని అభివృద్ధి చేశారన్నారు, అందుకు నా వంతుగా సహకరించానన్నారు, దమయంతి తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతూ విశ్రాంత లైబ్రేరియన్స్ జి. మురళీకృష్ణ, కన్నబాబు, డివిజన్లోని తోటి లైబ్రేరియన్స్, రాజబాబు(రోలుగుంట) వరలక్ష్మి(గొలుగొండ) మణి (కొత్తకోట) అప్పలనాయుడు (కోటవురట్ల) స్థానిక పెద్దలు, చదువరుల సహకారంతోనే నర్సీపట్నం గ్రంథాలయాన్ని అభివృద్ధి పథంలో పనిచేయి స్తున్నామని, అందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.డి.సి సిబ్బంది, చదువరులు పాల్గొన్నారు.

## కేఎన్అర్ పేటలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు నరసింగరావు పేట(కేఎన్అర్ పేట)లోని జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించామని అనకాపల్లి రూరల్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ప్రధానంగా రాంగ్ రూట్ డ్రైవింగ్, డివైడర్ క్రాసింగ్, స్పీడ్ అండ్ ర్యాష్ డ్రైవింగ్ వంటివి చేయకూడదని, తప్పనిసరిగా వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగించాలని అన్నారు. అనంతరం హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో మరోక ఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం యాత్రకు మూడేళ్లు పూర్తి



**మునగపాక, జనవరి 28, మేజర్‌న్యూస్:** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయ్యాయని, ఇది ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ చూపిన చారిత్రాత్మక ప్రయాణమని అనకాపల్లి ఆవకాలవ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు అన్నారు, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమై, కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజల హృదయాలను తాకిన సామాజిక ఉద్యమంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు, యువత నుండి రైతుల వరకు, మహిళల నుండి కార్మికుల వరకు ప్రతి వర్గం సమస్యలను నేరుగా విన్న పాదయాత్రగా ఇది రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర ప్రజల గుండెచప్పుడిగా మారిందని, అది ఒక నాయకుడి నడక మాత్రమే కాకుండా ప్రజల ఆశలు, ఆకాంక్షలు, బాధలు, భవిష్యత్తు కోసం చేసిన పోరాటమని, మూడేళ్లు గడిచినా ఆ స్వరం ఇంకా ప్రజల్లో ప్రతిధ్వనిస్తోందని అన్నారు. ఆంధ్ర కి పలు కంపెనీలను తీసుకొచ్చి ఐటి రంగం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే జేయంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అనకాపల్లి ఆవకాలవ సంగం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు అన్నారు

## పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి



**దేవరాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులందరూ వినియోగించుకోవాలని కె. కోటపాడు ఏడి డాక్టర్ దినేష్ కుమార్ కోరారు. మండలంలోని తిమిరాం, కె. ఎం పాలెం పంచాయితీ శివారు ఎండపల్లి పాలెం గ్రామాల్లో పశు వైద్యాధికారులు జి. ప్రియాంక, కె హెచ్ పీ మంజుషారాణి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. శిబిరాల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పశుబీమా తదితర పథకాల అమలుపై అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ శిబిరంలో పెద్ద పశువులు, దూడలకు నులిపురుగుల నివారణ చికిత్సలు నిర్వహించారు. పశువులకు కృత్రిమ గర్భధారణ, చూలీ తనిఖీ అవసరమైన చికిత్సలు చేశారు. అదేవిధంగా గొర్రెలు మేకలకు నులిపురుగుల నివారణ చర్యలు చేపట్టగా కోళ్లకు టీకాలు వేశారు. ఈ వైద్య శిబిరాలను సర్పంచ్లు రామకృష్ణ, సూర్యనారాయణ, ఉప సర్పంచ్ సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కే మహేష్, భాను రమేష్ బుచ్చిబాబు, ఏ హెచ్ ఏ లు సాయికుమార్, గేదెల త్రినాథ్, రవీంద్ర తదితరులు ఉన్నారు.

## చీమలవలస వాసి గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపిక



**ఆమదాలవలస, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామానికి చెందిన తమ్మినేని దుర్గాప్రసాద్ ఇటీవల ప్రకటించిన ఉద్యోగ ఫలితాల్లో ఆడిటర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. దుర్గాప్రసాద్ ప్రస్తుతం విశాఖపట్నం కమిషనరేట్ లో సైబర్ నేరాల అదుపు పోలీసుగా విధులు నిర్వహిస్తున్నారు. దుర్గాప్రసాద్ ఎంపికతో కుటుంబ సభ్యులు, గ్రామస్తుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ప్రాథమిక విద్య గ్రామంలోని సాగింది. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు కొర్లకోట ప్రభుత్వ హైస్కూల్లోనూ, ఇంటర్ ఆమదాలవలసలో పూర్తిచేసి ఇంజనీరింగ్ పలాస ప్రజ్ఞ కాలేజీలో పూర్తి చేశారు. పోలీసు ఉద్యోగం చేస్తూనే గత ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన గ్రూప్-2లో పాల్గొన్నారు. ఏప్రిల్ లో విడుదలైన ఫలితాలు దుర్గాప్రసాద్ ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపిక చేస్తూ బోర్డు అధికారులు బుధవారం వివరాలు వెల్లడించిన విషయం తెలిసిందే. దుర్గాప్రసాద్ తండ్రి సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చారు. సోదరుడుతో పాటు తల్లి లక్ష్మి, భార్య స్వరూప కుమార్తె మనస్వి ఉన్నారు. గ్రూప్ 2 ఉద్యోగం ఎంపిక పట్ల దుర్గాప్రసాద్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సీతామహాలక్ష్మి అభినందించిన టిడిపి నాయకులు



**నరసన్నపేట, జనవరి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణానికి చెందిన బోయిన సీతామహాలక్ష్మి శ్రీముఖలింగేశ్వర దేవస్థానం ట్రస్ట్ సభ్యురాలుగా నియమించబడి బుధవారం పదవి స్వీకార ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా నరసన్నపేట పట్టణానికి చెందిన టిడిపి నాయకులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తో కలిసి బోయిన సీతా మహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టిబాబు, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, రామారావు, రావాడ గణపతి రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ధనిక్ భారత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్




**అనకాపల్లి ప్రతినిధి ,జనవరి 28, మేజర్‌న్యూస్:** దశాబ్దాల తరబడి అభివృద్ధి చెందుతూ ఉన్న దేశంగానే మిగిలిపోతున్న భారతావని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనేదే ధనిక్ భారత్ విద్యా సంస్థల యొక్క ముఖ్య ఉద్దేశమని దనిక్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ బాలలత అన్నారు. శనివారం స్థానిక విజయ రెసిడెన్సి లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలకు కెరీర్ గైడెన్స్ లో భాగంగా పలు విషయాలను వివరించారు . ప్రతి విద్యార్థినికి భద్రత గౌరవం కల్పించేందుకు ధనిక్ భారతీయ సంస్థలు పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనిక్ భారత్ ప్రతినిధి ఆజయ్, తదితరులతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు చేస్తున్న టీవీ చానల్ పై చర్యలు తీసుకోవాలి

### - కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసిన తెదేపా నేతలు



**పలాస, జనవరి 28, మేజర్‌న్యూస్:** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పై ఒక టీవీ చానల్లో తప్పుడు ఆరోపణలతో ప్రచారాలు చేయడం పట్ల టిడిపి నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.ఈ మేరకు కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో బుధవారం కాశీబుగ్గ ఎస్సై నరసింహామూర్తికు టీవీ చానల్ పై ఫిర్యాదు చేశారు.తప్పుడు కథనాలతో ప్రచారం చేసిన టీవీ చానల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా, బడ్డ నాగరాజు, సవర రాంబాబు,గోళ్ళ చంద్రరావు, ఎం నరేంద్ర కుమార్ (చిన్ని) తదితరులు ఉన్నారు.

## నారా లోకేష్ ను కలిసిన ఆగతముడి




**కొత్తూరు, జనవరి 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర విద్య మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ని మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆగతముడి అరుణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ నియోజకవర్గం వర్క్ షాప్ సందర్భంగా అరుణ్ కుమార్ కలిశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**పరవాడ, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ పరిధిలో గురువారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాడ చీపురుపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు నిర్వహణ పనులు మరియు విద్యుత్ తీగల కు వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు తిక్కవానిపాలెం, దళాయిపాలెం,వాడ చీపురుపల్లి,నాయుడుపాలెం, దోసూరు,ముత్యాలమ్మపాలెం పంచాయతీలు సంబంధిత గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు.అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా శుక్ర, శనివారాల్లో ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో జరిగే బీచ్ ఫెస్టివల్ కు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పైన తెలిపిన ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈ ఈ మురళీకృష్ణ కోరారు.

## శాలిహోండం యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే..



**గార, జనవరి 28, మేజర్‌న్యూస్:** గార మండలం శాలిహుండం గ్రామంలో రేపు జరగబోయే శ్రీశ్రీ శ్రీ కాళేయ మర్ధన వేణుగోపాల స్వామి స్వామివారి జాతర మహోత్సవంగా భక్తులకు ఏర్పాటు చేసిన క్యూ లైన్స్ లను పరిశీలించి ఆలయం ఈఓ, ధర్మకర్త, పోలీసు సిబ్బందితో మాట్లాడి ఏర్పాట్లు గురించి తెలుసుకుని స్వామి వారి దర్శనం చేసుకున్న శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ .. మరియు సర్పంచ్ కొంకేన ఆదినారాయణ, వఇ ఎజుఇూ గుండ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనానికి పాల్పడిన నిందితుడికి జైలు శిక్ష

### - అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవికుమార్ ను అభినందించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, జనవరి 28, మేజర్‌న్యూస్:** బైక్ దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితుడికి కోర్టు శిక్ష ఖరారు చేసిన నేపథ్యంలో, ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవికుమార్, వారి సిబ్బందిని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. ?అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బైక్ దొంగతనం కేసు దర్యాప్తులో భాగంగా, ఎస్ఐ రవికుమార్ సేకరించిన పక్కా ఆధారాలను కోర్టుకు సమర్పించారు. వాదోపవాదాల అనంతరం, నేరం రుజువు కావడంతో అనకాపల్లిలోని 13వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నికిత సెంగర్, నిందితుడైన శౌంటిని గంగాధర్ కు ఒక సంవత్సరం 6 నెలలు (18 నెలలు) సాధారణ జైలు శిక్ష, జరిమానా రూ.1,000/-, జరిమానా చెల్లించని యెడల అదనంగా ఒక నెల జైలు శిక్ష విధించారు. ??నేరస్థులకు శిక్ష పడేలా చేయడంలో పోలీసుల పాత్ర కీలకమని, పక్కా ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం వల్లే ఈ శిక్ష సాధ్యమైందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ఇదే విధంగా ప్రోత్సాహం ఉంటుందని ఆయన తెలిపారు. దొంగతనాలకు పాల్పడే వారు చట్టం నుండి తప్పించుకోలేరని, ప్రజలు కూడా తమ వాహనాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**– నిరంతరం డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ కొనసాగుతుంది**

**– రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ**



**నర్సీపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మరియు నర్సీపట్నం డివిజన్ డిఎస్పీ పి. శ్రీనివాసరావు వారి ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సీఐ శ్రీమతి రేవతమ్మ ఆధ్వర్యంలో నాతవరం ఎస్?ఐ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి డి. యర్రవరం, జిల్లిడిపూడి, లక్ష్మీపురం మరియు చెన్నవరం గ్రామాల పరిధిలో డ్రోన్ ద్వారా నిఘా నిర్వహించడం జరిగింది. పోలీసులు తెలిపారు. ఈ డ్రోన్ నిఘా సమయంలో సాధుపాకల గ్రామ అవుట్‌స్కర్ట్స్ ప్రాంతంలో ఓపెన్ డ్రింకింగ్?కు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించి పట్టుకోవడం జరిగింది అని అని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. మద్యం సేవిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే, పోలీస్ శాఖ డ్రోన్ సహాయంతో నిఘా కొనసాగిస్తూ, అటువంటి వ్యక్తులను గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరడమైనది.

# పెట్టుబడులు.. ఉపాధి దిశగా వేగవంతమైన చర్యలు

**– డి.ఐ.ఈ.పి.సి. సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**




**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనా దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఐ×జూఇ) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగింది. జిల్లాలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు వేగవంతం చేసి, పెట్టుబడిదారులకు సహకారం అందించాలని చెప్పారు. ఎంఎస్ఎంఈ నానో పార్కుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని, పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రవాణా సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎం.ఓ.యు.ల అమలు స్థితి, పెట్టుబడుల ప్రగతిని తెలియజేసే ఇన్వెస్ట్?మెంట్ ట్రాకర్‌పై పర్యవేక్షణ మరింత పెరగాలని సూచించారు. అలాగే ఇటీవల ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఏపీఐఐసీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటిన రావికమతం మండలం విద్యార్థులు



**రావికమతం, జనవరి 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి విడుదల చేసిన గ్రూప్–2 ఉద్యోగుల కేటాయింపులో మండలంలోని విద్యార్థులు సత్తా చాటారు. రావికమతం గ్రామానికి చెందిన కాకర శ్రీను, గుమ్మలపాడు గ్రామానికి చెందిన సిద్దా రవి ప్రసాద్ లకు ఎక్సైజ్ ఎస్సైలుగా ఉద్యోగం ఖరారు అయింది. మర్రి వలస గ్రామానికి చెందిన ఎలిశెట్టి. రవి కి పంచాయతీ రాజ్ శాఖలో డిప్యూటీ ఎండిఓ గా నియమించారు. దొండపూడి గ్రామానికి చెందిన గర్రెడ్డి సంతోషి కి రాష్ట్ర సచివాలయంలో సాధారణ పరిపాలన శాఖలో ఏఎస్ఓ ఉద్యోగానికి ఎంపికయింది. సంతోషి ప్రస్తుతం మాకవరపాలెం మండలం జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు.

# గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన వారికి కఠిన కారాగార శిక్ష

**: కొత్తకోట సిఐ కోటేశ్వరరావు**



**రావికమతం, జనవరి 27, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన నలుగురు కు పదేళ్ల కఠిన కారాగారా శిక్ష ఖరారు చేస్తూ చోడవరం తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం హరి నారాయణ బుధవారం తీర్పు ఇచ్చారని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు చెప్పారు. 2017లో జనవరి 8న అప్పటి ఎస్సై శేఖరం దొండపూడి చెక్పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో రెండు బైకులపై తరలిస్తున్న 80 కేజీలు గంజాయి ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారని తెలిపారు. దీనికి సంబంధించి ఖచ్చితమైన చార్జిషీట్ ను ఆనాడు కోర్టులో దాఖలు చేశారని వివరించారు. దీనిపై తుది తీర్పు నేడు వెలువడిందని సిఐ కోటేశ్వరరావు చెప్పారు. అక్రమ రవాణాకు పాల్పడిన వి నూకరాజు సుర్ల రమణ, కర్రీ రామారావు పి శ్రీనివాసరావు ల నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారన్నారు. ఈ కేసులో పి పి సూర్యనారాయణ బలమైన వాదనలు వినిపించినందున శిక్ష ఖరారు అయిందని ఆయన తెలిపారు.

# ఏపీపీఏపీ సంఘం విశాఖ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు

**– జిల్లా అధ్యక్షులుగా అంబటిపూడి సుధీర్ కుమార్ శర్మ , జిల్లా కార్యదర్శిగా మావూదూరు సంపత్ కుమార్ శర్మ**



**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం విశాఖ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది రాష్ట్ర కార్యదర్శి అధికారుల కాళీదాస్ చేతులు మీదగా నూతనంగా ఎన్నిక అయ్యిన కార్యవర్గ సభ్యులకు నియామకం పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కార్యవర్గ సభ్యులుకు తమకు ఇచ్చిన పదవిని చక్కగా నిర్వర్తించమని చెప్పడం జరిగింది జిల్లా అధ్యక్షులు సుధీర్ కుమార్ శర్మ మాట్లాడుతూ మన సంఘం మరింత బలోపేతం చేస్తూ మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘంకు పేరు ప్రాఖ్యాతలు తీసుకురావా లని అన్నారు జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ శర్మ మాట్లాడుతూ మన సంఘం అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అధ్యక్షులు సుధీర్ కుమార్ శర్మ మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యుల వివరాలును సభా ముఖంగా తెలియజేసారు గౌరవ అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ రావూరి సుబ్రహ్మణ్యం,అధికార ప్రతినిధిగా భోగాపురపు కార్తికేయ శ్రీనివాస్,గౌరవ సలహాదారులుగా బ్రహ్మశ్రీ రాంబిల్లి బుచ్చి భాస్కర కుమార్ శర్మ,బ్రహ్మశ్రీ పట్నాల ప్రసాద్,విశాఖ జిల్లా అధ్య క్షులుగా బ్రహ్మశ్రీ అంబటి పూడి సుధీర్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఇప్పిలి రామకృష్ణ,లింగం కామేశ్వ రావు,మంగిపుడి సుబ్రహ్మణ్యం,జిల్లా కార్యదర్శి బ్రహ్మశ్రీ మావూదురు సంపత్, ఉప కార్యదర్శులుగా ఎర్ర గుంట్ల సంపత్ కుమార్,ఏడిద గురునాధ పెంట వేంకట రమణ,పవ్వు సాయి గణేష్ కోశాధికారిగా బ్రహ్మశ్రీ మురపాక అనిలకుమార్ ఉపకోశాధికారిగా మేడూరి శ్రీనివాస్,మీడియా ఇంచార్జ్గా గరిమెళ్ళ శ్రీకాంత్,మావూదూరు ఉదయ్,సోషల్ మీడియా ఇంచార్జ్ గాప్రవీణ్ నంబూద్రి, ఇంచార్జ హెడ్ ముడియా నర సింహమూర్తి,కమిటీ మీటింగ్ ఆర్గనైజేషన్ గా గంటి కిరణ్ కమిటీ సభ్యులు 11 మంది బూరెల.నరసింహ,రామాయణం మారుతీ ప్రసాద్,ఆంధ్ర శేషాద్రి,కొట్ర లక్ష్మి నారాయణ నియమితులయ్యారని అయిన వివరించారు వీరందరికి రాష్ట్ర కార్యదర్శి అధికారుల కాళిదాస్ నియామక పత్రాలు ఇచ్చి అందరికి శుభాభినందనలు తెలిపారు.

# ఘనంగా అనంతేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**– స్వామివారి సేవలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పద్మావతి దంపతులు**



**నర్సీపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** చెట్టుపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఐశ్వర్యాంబికా సమేత అనంతేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆయన సతీమణి, కౌన్సిలర్ శ్రీమతి చింతకాయల పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన స్పీకర్ దంపతులకు ఆలయ ధర్మకర్త సుంకర గోపాలకృష్ణ ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. వార్షికోత్సవం సందర్భంగా తెల్లవారుజామున గణపతి పూజ, అనంతరం అన్ని దేవతామూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. స్పీకర్ దంపతులు స్వామివారికి జరిగిన ప్రత్యేక అభిషేకాలు, రుద్రహోమం మరియు పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం వేద పండితులు స్పీకర్ దంపతులకు వేదాశీర్వచనం అందించి, శాలువాతో సత్కరించారు. స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ వారు స్పీకర్ దంపతులకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ , చెట్టుపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ సమగ్ర అభివృద్ధికి స్థానిక ప్రజాస్వామ్యం కీలకం

## గీతంలో డాక్టర్.జయప్రకాశ్ నారాయణ్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 28, మేజర్‌న్యూస్:** దేశ సమగ్ర అభివృద్ధికి స్థానిక ప్రజాస్వామ్యం కీలకం గీతంలో డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. దేశం అన్ని రంగాల్లో బలపడేందుకు స్థానిక స్వపరిపాలనా స్థాయిలో ప్రజాస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ సంస్కరణవాది, సామాజిక కార్యకర్త లోక్?సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో సంవాద్ ఉపన్యాస శ్రేణిలో భాగంగా బుధవారం "ప్రజాస్వామ్యం మరియు అభివృద్ధి" అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక స్థాయిలో ప్రజలకు తమ వ్యవహారాలను స్వయంగా నిర్వహించే అధికారం ఇవ్వడం వల్ల సమగ్ర అభివృద్ధి, మెరుగైన సేవల అందింపు, బాధ్యతాయుత పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కేంద్రీకృత పాలనతో పోలిస్తే ప్రాంతీయ అవసరాలను స్థానిక ప్రజాస్వామ్యం మరింత సమర్ధవంతంగా పరిష్కరిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ, ప్రజాస్వామ్య దేశం కాని చైనాతో పోల్చితే స్థానిక సంస్థలకు కార్యనిర్వాహక, ఆర్ధిక అధికారాల వికేంద్రీకరణ విషయంలో భారత్ కంటే ముందుందని డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ వ్యాఖ్యానించారు. భారతదేశం వేగవంతమైన ఆర్ధిక వృద్ధి సాధించినప్పటికి పాఠశాల విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాలకు సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల మానవ వనరులు అభివృద్ధిలో భారత్ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ప్రజాస్వామ్యం పౌరులకు రాజకీయంగా శక్తినిచ్చినప్పటికీ, నిర్మాణాత్మక లోపాలు, తక్కువ ప్రభుత్వ వ్యయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కొరత దేశ పురోగతిని అడ్డుకుంటున్నాయని ఆయన అన్నారు. నాణ్యమైన విద్య, గ్రామీణాభివృద్ధి, మానవ వనరులపై పెట్టుబడులతో కలిపినప్పుడే ఆర్ధిక వృద్ధి పేదరికాన్ని తగ్గించి ఉత్పాదకతను పెంచుతుందని స్పష్టం చేశారు. అంతర్గత, బాహ్య సవాళ్లు ఉన్నప్పటికీ విభిన్న భాషా సాంస్కృ?కతిక రాష్ట్రాల సమ్మేళనంగా ఉన్న భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని, సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ముందుగా గీతం విశ్వవిద్యాలయం ప్రో-వైస్ చాన్స్?లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్?రావు ముఖ్యఅతిధిని సన్మానించారు. కొత్త విద్యా విదానాన్ని విజయవంతంగా అమలు చేస్తూ సాంకేతిక విద్యను,హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్?తో సమన్వయం చేస్తున్నామని ఆయన తెలిపారు. గీతం హ్యూమానిటీస్ మరియు సోసల్ సైన్సెస్ విభాగం డైరక్టర్ డాక్టర్ ఎస్.సుస్మారాజ్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి.నళిని, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేర్వెల్ డే కార్యక్రమంలో సి ఐ వాసు నాయుడు




**ఆనందపురం, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలం లో వెల్లంకి లో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాడిశెట్టి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆనందపురం సిఐ వాసు నాయుడు విచ్చేసి విద్యార్థులకు చట్టం గురించి విద్యార్థులు చేసే తప్పులు గురించి ఎలా చదవాలో తప్పు చేస్తే జీవితం ఎలా నాశనం అవుతుందో తెలియజెప్పారు విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని క్రమశిక్షణతో మెలగాలని సిఐ వాసనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అతిథులుగా సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు జనసేన అధ్యక్షులు గోవింద్ బిజెపి నాయకులు ఎల్ఐసి ప్రసాద్ ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నా రాజు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి పై సమీక్ష



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి పై సమీక్ష ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పర్మేశ్వర్ ఫంక్వాల్, సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ పాల్గొని రైల్వే ప్రాజెక్ట్ ల గురించి వివరించారు. కొత్త లైన్లు, , రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనెక్టివిటీని పెంచడం వంటి కీలక రైల్ డెవలప్?మెంట్ కార్యకలాపాలను చర్చించడం ఈ సమావేశం లక్ష్యం. ఈ సమావేశంలో, కోటిపల్లి--నర్సాపూర్, నడికుడి--శ్రీకలహస్తి, ఎర్రుపాలెం--నంబూరు (అమరావతి న్యూ లైన్), భద్రాచలం రోడ్--కొవ్వూరు విజయవాడ బైపాస్ లైన్, తిరుపతి -- కత్పాడి రైల్వే లైన్ రెట్టింపు, రేణిగుంట -- గుడూరు మధ్య మూడవ లైన్ పనులు వంటి అనేక వ్యూహాత్మక ప్రాజెక్టులపై చర్చించారు. విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్, గుంటూరు, రాజమండ్రి రేణిగుంట వంటి ప్రధాన రైల్వే జంక్షన్లలో రద్దీని తగ్గించడం, రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడం, గిరిజన, మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, రైల్ ప్రాజెక్టులు, హై-స్పీడ్ రైల్ కారిడార్?లను చేపట్టేందుకు భూసేకరణకు మద్దతు ఇవి అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రాజెక్టులను సమయానుకూలంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భారతీయ రైల్వేల మధ్య సన్నిహిత సమన్వయం అవసరమని చెప్పారు, తద్వారా ఆర్థిక వృద్ధి ప్రజా సంక్షేమాన్ని పెంపొందించారు. రైల్వే అధికారులు మౌలిక సదుపాయాల ఆధునీకరణ ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడంలో జోన్ నిబద్ధతను తెలిపారు. ఈ సమావేశానికి ముందు, సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కాజీపేట్ -- విజయవాడ సెక్షన్ లో రైల్వే లైన్?ను పరిశీలించారు. ఈ పరిశీలన సమయంలో, ట్రాక్ పరిస్థితులు, సిగ్నలింగ్ సిస్టమ్ లు, వంటి భద్రతా అంశాలను సమీక్షించారు. అధికారులతో మరిన్ని మెరుగుదలలపై చర్చించారు.

# డాక్టర్ ఆదినారాయణకు నివాళులర్పించిన గంటా



**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ సమీపంలోని అంకోసా ఆడిటోరియంలో బుధవారం జరిగిన పద్మశ్రీ డాక్టర్ సుంకర ఆదినారాయణ సంస్మరణ సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా నిర్వాహించిన ఎనిమిదవ జాతీయ కారాగార పరిపాలక సదస్సు



**సాగర్ నగర్, జనవరి 28, మేజర్‌న్యూస్:** బీచ్ రోడ్ లో సాయి ప్రియ రిసార్ట్స్ లో బుధవారం 8వ జాతీయ కారాగారా పరిపాలకుల సదస్సు ఘనంగా ప్రారంభమైంది దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిట ప్రాంతాలు నుంచి సీనియర్ కారాగార పరిపాలకులు అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారుఈ సదస్సు రెండు రోజులు పాటు జరుగనున్నదని అన్నారుఈ సదస్సును ఆంధ్రప్రదేశ్ కారాగార శాఖ నిర్వహిస్తుండగా భారత ప్రభుత్వ హోం శాఖకు చెందిన పోలీస్ పరిశోధన మరియు అభివృద్ధి బ్యూరో(ద్రూ=ణ)ప్రయోజకత్వం వహిస్తుంది భారత ప్రభుత్వం హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయనకు సత్కారం చేయడం జరిగింది అనంతరం ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ శ్రీ అంజని కుమార్ ఐపీఎస్ స్వాగతం ప్రసంగించారుఅనంతరం బిపిఆర్ఎస్ డి డైరెక్టర్ జనరల్ శ్రీ అశోక్ రంజన్ ఐపీఎస్ సభను ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం ముఖ్య అతిథి ప్రారంభ ఉపన్యాసం చేశారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కారాగార శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ధన్యవాదాలు తీర్మానం జాతీయగీతం మరియు సమూహ దాయచిత్రంతో ముగిసింది ఈ సమావేశంలో అనంతరం కస్టడీలో ఉన్న బలహీన వర్గాల అవసరాలను తీర్చడం సమగ్రమైన సురక్షితమైన మరియు ప్రభావంతమైన సౌరక్షణ ఎలా అందించాలి అనే అంశంపై ఈ వేదిక నిర్వహించడం అయింది ఉత్తర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ శ్రీ పి.సి .మీనా(ఐపీఎస్)మోడరేటరీగా వ్యవహరించారు టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ ముంబైకి చెందిన ప్రొఫెసర్ విజయ రాఘవన్ పునరావాసంలో భాగస్వాముల కోసం ప్రసంగించారు ఉత్తర్ ప్రదేశ్ డిఐజి కారాగారాలు శ్రీ పి ఎస్ పాండే రాష్ట్రంలో అమలవుతున్న చర్యలు మరియు ఉత్తమ పద్ధతులను వివరించారు మోడల్ జైలు ప్రమాణాలు అనే అంశం వివరించారు ఈ కార్యక్రమంలో ఐపీఎస్లు అధికారులు పాల్గొన్నారు

# క్వార్టర్ ఫైనల్ దశకు చేరిన 19వ సీఎం ఆర్ ఐస్టా టోర్నమెంట్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 28, మేజర్‌న్యూస్:** 19వ సీఎం ఆర్ ఐస్టా టోర్నమెంట్లో మ్యాచులు క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నాయి ఈరోజు ఉదయం నుంచి సింగిల్స్ డబుల్స్ మ్యాచులు ఆఫీసర్స్ క్లబ్ వాల్తేర్ క్లబ్స్ లో హోరా హోరీగా జరిగాయి. బుధవారం 45 ప్లస్ క్యాటగిరిలో సింగిల్స్ మ్యాచ్ బెంగళూరు చెందిన జి రమేష్ మరియు విజయనగరం చెందిన టి రామారావు మధ్య పోరు చాలా ఉత్కంఠ భరితంగా జరిగింది మ్యాచ్ సూపర్ టై బ్రేక్ వరకు వచ్చి ఆఖరిలో బెంగళూరు చెందిన రమేష్ గెలుపొందడం జరిగింది వీరి స్కోరు 6-1, 7-6, రేపు ఉదయం నుంచి సెమీఫైనల్స్ మ్యాచులు జరుగుతాయి అని టోర్నమెంట్ ఆర్గనైజర్ తెలిపారు కార్యక్రమంలో టోర్నమెంట్ డైరెక్టర్ కె సతీష్ అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్, డి ఎస్ ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి నాయకత్వాన్ని అలవరచుకోవాలి



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 28, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశనుంచి నాయకత్వాన్ని అలరవచుకోవాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో బుధవారం ఉదయం నిర్వహించిన టెడ్ ఏయూసిఈ 2026 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నమ్మకం, సమిష్టితత్వంతో వ్యవస్థను నిర్మించాలన్నారు. సమిష్టిగా పనిచేస్తూ సానుకూల ఆలోచనలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులు నాయకులుగా ఎదగడానికి, సాంకేతిక కార్యక్రమాలను ముందుండి నడిపించడానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. విశ్వవిద్యాలయంలో 'కెరీర్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్' ను ప్రారంభించామని, ఇంటర్న్ షిప్లు- ప్లేస్మెంట్లకు మాత్రమే పరిమితం కాకుండా, ఇన్నోవాషన్ స్కిల్ డెవలప్మెంట్, ఇంక్యుబేషన్లను కూడా కలిపి వ్యవస్థగా ఇది నిలుస్తుందన్నారు. ప్రతి విభాగంలోనూ యూ జి, పి జి, పీహెచ్డీ స్థాయిల్లో సీపీడీసీ కోఆర్డినేటర్లు ఉంటారన్నారు. తాను పరిశోధక విద్యార్థిగా ఉన్న రోజుల అనుభవాలను పంచుకున్నారు. తాను విభాగంలోని ప్రతి అధ్యాపకుడితోనూ ఇంటరాక్ట్ అయ్యేవాడినని చెప్పారు. ఆ రోజుల్లో కంప్యూటర్ సైన్స్కు విపరీతమైన క్రేజ్ ఉండేది. డిమాండ్ ఉన్నప్పటికీ, సరైన ఎకోసిస్టమ్ ఉండేది కాదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పి. హెచ్.డి చేస్తున్నప్పుడు, లైబ్రరీలో అమెరికన్ మ్యాథమెటికల్ మంత్లీ వంటి జర్నల్స్ రిఫర్ చేస్తూ, అమెరికన్ యూనివర్సిటీల ప్రోగ్రామ్లను గమనించానన్నారు. ఆ స్ఫూర్తితో మన దగ్గర కూడా 'మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్' ప్రోగ్రామ్ ఎందుకు ప్రారంభించకూడదని ఒక సవాలుగా తీసుకున్నానని వివరించారు. తన సహచరులు, ఉపాధ్యాయులు ఈ ఆలోచనను ఎంతగానో అభినందించారని, తనను నిరుత్సాహపరచకుండా ప్రోత్సహించిన సందర్భాన్ని వివరించారు. 2014లో గేట్ పరీక్ష నిర్వహణ సమయంలో ఏర్పడిన సవాళ్లు వాటిని సమిష్టిగా అధిగమించి, విజయవంతగా పరీక్షను నిర్వహించిన విధానాన్ని వివరించారు. సవాళ్లను చూసి వెనకడుగు వేయకుండా సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఏ వ్యవస్థనైనా నిర్మించడానికి నమ్మకం కలిగి ఉంటూ ఐక్యత తో పనిచేయడం ఎంతో అవసరమన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో మనం మంచి, చెడు రెండింటినీ వింటామని, ప్రతికూలతలను తుడిచివేసి, విశ్వవిద్యాలయ వారసత్వాన్ని కొనసాగించడానికి మనమందరం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం విజువల్ స్టోరీ టెల్లర్ సమీర మరువాడ, పర్యావరణ నిపుణులు ఆచార్య ఎస్.రామకృష్ణరావు, లీడర్ షిప్ స్కిల్ ట్రైనర్ కె. సాకేత్ సుప్రజ్, జగదీప్ సింఘ్, ఆచార్య అమోద్ భట్, కమోడోర్ అతుత్ కుమార్ రస్తోగీ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. శశి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల నుంచి రాష్ట్రంలో కృత్రిమ మేధ

# విశ్వవిద్యాలయం కార్యకలాపాలు

## భారత్ ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో రాష్ట్ర ఐటి కార్యదర్శి వెల్లడి

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 28, మేజర్‌న్యూస్:** భారత్-ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ -2026కు ముందస్తు అధికారిక ప్రీసమ్మిట్ కార్యక్రమంగా "ఎఐ ఫర్ పబ్లిక్ గుడ్ డెమోడే" కార్యక్రమాన్ని బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టెక్ భారత్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రధాన నిర్వహక సంస్థగా నిర్వహించగా గీతం విశ్వవిద్యాలయం మరియు ప్యారడైమ్ ఐటి సహ నిర్వహకులుగా వ్యవహరించాయి. టెక్ భారత్ ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎఐసిఓఇ) ద్వారా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధాన ప్రజా రంగ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన రాష్ట్ర ప్రభుత్వ ఐటిఇ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్?లో ఎఐ విశ్వవిద్యాలయం ఫిబ్రవరి 19 నుంచి కార్యకలాపాలు ప్రారంభించనున్నదని వెల్లడించారు. ఎన్?విడియా భాగస్వామ్యంతో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు అవుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక ఎఐ ఏజెంట్?ను అందించే వినూత్న కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సోసైటీ ద్వారా ఏజెంట్ స్పేస్ పేరుతో రూపొందించిన ఈ ఎఐ ఆధారిత వర్క్?స్పేస్ పాలన, ఉత్పాదకత, సేవల అందింపును మరింత మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు. కృత్రిమ మేదస్సు ఇప్పుడు ప్రయోగాత్మక సాంకేతికత దశను దాటి వ్యూహాత్మక నిర్ణయాలు మరియు రోజువారీ పనితీరులో కీలక భాగంగా మారుతోందని ఆయన అన్నారు. 2026 నాటికి మరియు ఆ తర్వాత కాలంలో పాలనతో పాటు వృత్తి రంగాల్లో ఎఐ ప్రభావం మరింత వేగ్రుతంగా ఉండనుందని పేర్కొన్నారు. యువతకు ఎఐ సంబంధిత అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం అభివృద్ధికి కీలకంగా మారుతోందని తెలిపారు. ఎఐ అన్ని మానవ ఉద్యోగాలను భర్తీ చేయదని, అయితే మానవ సృజనాత్మకత, అనుకూలతకు మరింత విలువ పెరిగేలా ఒక గణనీయమైన మార్పును తీసుకొస్తోందని, సంప్రదాయ అర్హతలు లేదా కంఠస్థ విద్య కంటే ఈ నైపుణ్యాలే భవిష్యత్తులో ప్రాధాన్యం సంతరించుకుంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ డెమోడే కార్యక్రమంలో ప్రభుత్వ పాలన మరియు పౌర సేవల కోసం ఇప్పటికే అభివృద్ధి చేయబడి, పరీక్షించబడి అమలకు సిద్ధంగా ఉన్న 10 కుత్రిమ మేధ (ఎఐ) వ్యవస్థలను యువత ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించబడిన ఎఐ పరిష్కారాల్లో వృద్దులు మానసిక ఆరోగ్యం మెరుగు పరచడంలో కుత్రిమ మేధ ఎలా ఉపయోగించవచ్చో తెలిపే పరిజ్ఞానంతో పాటు విపత్తు నిర్వహణ ఇంటెలిజెన్స్ ప్లాట్?ఫాం, వాట్సప్ ఆధారిత మునిసిపల్ సమస్యల నివేదిక వ్యవస్థ, విద్యాపాలసీ కరప్టర్, ఎపి సేవ డాక్యుమెంట్ ధృవీకరణ, ఆటోమేటెడ్ ఫారం ఫిల్లింగ్, ప్రభుత్వ ఉత్తర్వుల తెలుగు అనువాద వ్యవస్థ, పౌరసేవా కేంద్రాల ఎఐ విశ్లేషణ, పౌరుల కోసం పోలీస్ పిర్యాదు నమోదు వ్యవస్థ, రూల్?బుక్స్ సవరణ బాట్ వంటి ప్రజాహిత పరిష్కారాలు ఉన్నాయి. విధాన నిర్ణేతలు, పరిపాలనా అధికారులు, పరిశ్రమ నాయకుల సమక్షంలో ప్రజాహిత ప్రయోజనాలకు ప్రభుత్వశాఖలలో కృత్రిమ మేధ ఎలా ఉపయోగపడుతుందో ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా కృత్రిమ మేధ ప్రయోగాల స్థాయిని దాటి ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా ప్రభావం చూపే వివిధ పరిష్కారాలను ఎలా అమలు చేస్తుందో యువ నిపుణులు తెలియజెప్పారు. కార్యక్రమంలో గీతం ప్రో-వైస్ ఛాన్స్?లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్?రావు, జిఎసఐబి డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు, గీతం వివిధ విభాగాల డీన్?లు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి 19వ ఆలయ వార్షికోత్సవం వేడుకలు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని లోడగలవాని పాలెం పంచాయతీ లో శ్రీశ్రీశ్రీ అభయాంజ నేయ స్వామి 19 వార్షికోత్సవ సందర్భంగా తప్పుడు గుళ్ళు కోలాటాలు భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ధర్మకర్త బమ్మిడి ఉమా సూర్యనారాయణ తెలిపారు. ఆలయం వద్ద సుమారు 5 వేలు మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని భక్తులందరూ విచ్చేసి స్వామి వారి తీర్ధ ప్రసా దాలు స్వీకరించాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, మరియుగ్రామ ప్రజలు తెలిపారు.

## 31న ఏయూలో స్వరాగం సంగీత సమ్మేళనం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఏయూ యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 31న భారీ సంగీత సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టరు ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. విద్యార్థులచే నిర్వహించబడే ఏయూ యునైటెడ్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఏయూ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో ఈ సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఏయూ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా ఏయూ విద్యార్థులే వివిధ సంగీత పరికాలపై స్వరాలను పలికిస్తారు. తొలుత అత్యంత ప్రజాదరణ పొందిన బిజిఎం, 1990-2000 మధ్య ప్రాచుర్యం పొందిన సినీగీతాలను ఆలపిస్తారు. సెలబ్రేటింగ్ స్టార్స్ పేరుతో ప్రతీ నటుడికి సంబంధించిన పాటలు ఆలపించడం జరుగుతుంది. జామ్ పేరుతో ప్రతీ నిమిషానికి పాటను మార్పుచేస్తూ, మెలోడీ ఫ్యూజన్ తదితర విభాగాలుగా విభజించి యువతకు మంచి వేదికగా దీనిని తీర్చిదిద్దుతున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్. హరనాథ్, అసోసియేట్ డీన్ ఆచార్య మేరీ సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.